Vol VIII
No. 3

(20 th July, 1977
Wednesday)
29 Ashadh, 1899 S.E

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS.

PAGES

PAGES

Oral Answers to Questions .. 257

Short Notice Questions and Answers .. 281

Presentation of Petitions:

(1) Eviction of poor people from temple lands in Guntur District .. 298

(2) Abolition of additional Wet assessment on lands of Anakapally Taluk, Visakhapatnam district .. 298

Matters under Rule 329:

(1) (Statement made by the Union Minister for Industries Mr. Fernandez about regarding the Tyres and Tubes Factory at Mangalagiri, Guntur . 298

(2) Adverse seasonal conditions and lack of fodder to cattle in Nalgonda district .. 302

(3) Sanction of additional funds for restoration of tanks and roads during 1976 cyclone, in Nellore district .. 306

(4) Supply of substandard chemicals to Z.P. High Schools .. 309

Statement by the Minister for Health and Medical:
re. the strike of interns and post graudate students of Medicine .. 312

Calling attention to matters of urgent public importance
Alleged sale of Government land by the village Headman of Swayambhuvaram, Anakapalli Taluk, Visakhapatnam .. 317

Papers placed on the Table:

15th Annual Report of the A.P.I.D C. Limited for 1975-76. .. 318

Annual Financial Statement (Budget) for 1977-78

Voting of Demands for Grants: Education (Contd.) .. 318

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1979

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Twenty Fifth day of the Tenth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 20th July, 1977

The House met at Half Past Eight of the Clock

(Mr. Speaker in The Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Death of Labourers At Vikarabad

331—

*9735—Q —Sri M Nagi Reddy (Gurajala) —Will the Chief Minister be pleased to state·

(a) whether it is a fact that some labourers were crushed to death and some were injured when the circular stone well being constructed as a well-lining collapsed in May, 1977 at Vikarabad,

(b) if so, the No. of persons died and injured,

(c) the reasons for collapse, and

(d) the rescue operations made and relief measures taken by the Government?

The Chief Minister (Sri J Vengala Rao) —

(a) Yes Sir,

(b) 4 persons died and 9 persons were injured

(c) The wall of the well collapsed suddenly trapping all the labourers and it was reported that the collapse was probably due to loose earth

(d) The Deputy Superintendent of Police, and Circle Inspector and Sub-Inspector, of Vikarabad rushed to the scene of incident immediately with constables and rescued 9 of the 13 labourers involved and admitted them in the Government Civil Hospital, Vikarabad Of the 4 dead bodies, of the labourers 3 bodies could be recovered. The remaining one dead body could not be recovered as it involved risking the

* An asterisk before the name indicates Confirmation by the Member.

lives of others The Fire Service, Roads and Buildings and Panchayat Raj Departments personnel also extended their help in rescuing operations. Government paid Rs 500/—to the family members of each of the deceased

శ్రీ ఎమ్. నాగిరెడ్డి — గోడ కూలిపోయింది. లూజ్ ఎర్త్ అని చెప్పారు. మ్యాసిన్‌తో కడితే ఎందుకు కూలిపోయింది ? డిపార్టుమెంటు వారు కట్టారా ? కన్‌స్ట్రక్షన్‌లో తప్పు వున్నదేమో డిటెక్టు చేశారా ?

శ్రీ జె. వెంగళరావు·— దీనిని డిపార్టుమెంటువారు కట్టలేదు ఇది ప్రైవేటు బావి పోలీసు వసేలు వున్న బావిని డీపెన్ చేయటానికి త్రవ్వుతుంటే కూలింది ఇది ప్రైవేటు బావి కాని డిపార్టుమెంటుది కాదు

శ్రీ యం నాగిరెడ్డి — చనిపోయిన వారికి చేసిన సహాయం ఏమిటి ?

శ్రీ జె వెంగళరావు — చనిపోయిన వారి కుటుంబాలకు గవర్నమెంటు వెంటనే 500 రూపాయలు ఎక్స్ గ్రేషియా పేమెంట్ ఇచ్చింది.

International Krishna Chaitanya Samajam In Hyderabad

332—

*9685 Q —Sarvasri M. Nagi Reddy & Vanka Satyanarayana·— Will the Chief Minister be pleased to state·

(a) whether it is fact that a Samajam by name "The International Krishna Chaitanya Samajam" is functioning in the Capital of our State;

(b) if so, what are its functions;

(c) whether it is a fact that it is a Spy Organisation to some Foreign Countries; and

(d) if so, the steps taken by the Government?

Sri J. Vengal Rao·—

(a) No Samajam by name "The International Krishna Chaitanya Samajam" is functioning in the Capital of the State;

(b) (c) &:(d) Do not arise

శ్రీ యం. నాగిరెడ్డి:— ఆ పేరు గలది లేకపోయినా అలాంటిదే వున్నట్లుగామా, దానికి ముఖ్యమంత్రిగారే అనుకుంటాను, వెళ్ళినట్లు పత్రికలలో వచ్చింది

శ్రీ జె. వెంగళరావు:—ఇంటర్నేషనల్ సొసైటి ఆఫ్ కృష్ణ కాన్షస్‌నెస్ అనే పేరుతో 1978 నుండి ఫంక్షన్ అవుతున్నది. స్వీట్స్ షాప్ వున్న పుల్లారెడ్డిగారు యాబిడ్స్‌లో 950 స్క్వేర్ యార్డ్స్ స్థలం ఇచ్చి 13 లక్షల రూపాయలతో మదన్ మోహను టెంపుల్ కట్టించారు. నేను వెళ్ళి ప్రారంభోత్సవం చేశాను

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) —హరికృష్ణ మఠాలు, హరేరామ కృష్ణమఠాలు' కృష్ణజయంతి మఠాలు వుంటున్నాయి డీసెంట్‌గా హిమాలయాల సమీప ములో ఎరోప్లేను నుండి దిగటం, చుట్టుప్రక్కల రైతులను భయపెట్టటం, పశు వులను కాల్చేయడం ఇటువంటివి జరిగాయి. వీరికి సి. ఐ ఎ. వారికి సంబంధం వుందని అంటున్నారు అటువంటిది ఇక్కడ కూడా వుందేమో పరిశీలన చేస్తారా?

శ్రీ జె వెంగళరావు — పరిశీలించాము ఇంతవరకూ యాడ్వర్స్‌గా ఏమీ రాలేదు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషను ఇస్తున్నాము

శ్రీ యం ఓంకార్ (నరసంపేట) — నోరు తిరగని పేరుగల ఈ సంస్థలో విదేశీయులు-అమెరికావారు వున్నారు కాషాయిగుడ్డలను ధరిస్తున్నారు. వీరు సి. ఐ ఎ వారి ఏజెంట్లు అవునో కాదో విచారణ జరిపించారా? లేకపోతే జరిపిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు — మా దగ్గరకు అటువంటి ఆరోపణ రాలేదు

శ్రీ ఇ.అయ్యపురెడ్డి (పాణ్యం) — స్పైస్ పైన స్పైస్ వున్నారు ఇంటర్నే షనల్ కల్ట్ ఆఫ్ కృష్ణా కాన్షస్‌నెస్ ఈ రోజుది కాదు, అమెరికాలో చాలా చోట్ల వుంది అందులో ఇండియన్సు, అమెరికన్సు వున్నారు. ప్రతివారిని స్పైస్ అనుకోవడం అనవసరమైన ఆచారము అవుతుంది రష్యానుండి వచ్చిన వారిని స్పైస్ అని అన్నవారు వున్నారు....

శ్రీ వి. శ్రీకృష్ణ — ఇది ప్రశ్నా ?

శ్రీ ఇ అయ్యపురెడ్డి — హిమాలయాల నుండి ఎవరో దిగారు, వేటినో చంపారు, దానిగురించి ముఖ్యమంత్రిగారు రిపోర్టు తెప్పించారా అనే రిలవెంట్ ప్రశ్నను శ్రీకృష్ణగారు అడిగినప్పుడు నేను అడిగేదీ కూడా రిలవెంట్ అవుతుంది. స్పైస్‌లో రష్యాకు సంబంధించినవారు అమెరికాకు సంబంధించిన వారూ వుండవచ్చు. మనదేశంలోనూ, ఎసంబ్లీలోనూ వున్నారు. ఈ శ్రీకృష్ణ చైతన్య అనేది రిలిజియన్స్‌కు సంబంధించింది. ఫ్రీడమ్ ఆఫ్ రిలిజియన్ అండ్ ప్రాపగేషన్ గురించి ఆక్షేపణ లేని పద్ధతిలో వారు నడుపుతున్నారు కాబట్టి వారికి తగిన వసతులు కలుగచేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు — మేము ఆటంక పెట్టడంలేదు చూసినవారినల్లా స్పైస్ అని అనుకోవడంలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ — పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ సర్, నేను చెప్పింది గాలి మాటకాదు విదేశాల నుండి వచ్చి మఠాలు పెట్టడం, దాని బ్రాంచి బెంగాల్‌లో పెట్టడం, హిమాలయాల దగ్గరగా దిగడం ఇవన్నీ పార్లమెంటులో చర్చకు వచ్చాయి. విదేశీయులు ఈ రూపంలో వస్తున్నారని రుజువు అయింది. రద్దు చేశాము, నేను వున్నది వున్నట్లు చెప్పాను.

శ్రీ ఇ అయ్యప్పరెడ్డి — పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ సర్ అమెరికా నుండి మిషనరీస్ వచ్చి హ్యూమనిస్ సర్వీసు చేసినవీ చేస్తున్నవీ వున్నాయి. విదేశాల నుండి డబ్బు తెచ్చుకుంటున్నారు సహాయ పడుతున్నారు రష్యా నుండి తెచ్చుకుంటున్నవారు వున్నారు. అందరినీ స్పైస్ అనడంలేదు

శ్రీ యం ఓంకార్ — పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ దేశ సేవకు రావడం వేరు, గూఢచారులుగా రావడం వేరు విదేశాల నుండి ఇక్కడకు వచ్చి సి.ఐ.డి.లుగా ఇక్కడ పనిచేయడం సమర్థనీయమా ?

మిస్టర్ స్పీకర్ — ఇజ్ నో పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (యల్లారెడ్డి) — 2 సంవత్సరాల క్రితం ముఖ్య మంత్రి దృష్టికి ఒక విషయం వచ్చి వుండవచ్చు ఇక్కడ వుండేవారంతా ఎన్‌క్వయిరీ బెంగాల్ నుండి వచ్చిన ఒక స్త్రీ చనిపోయినట్లు, దాని వెనుక పెద్ద కథ ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది ఆవిడను కాల్చి చంపారన్న విషయం మీకు తెలుసా ?

శ్రీ జె వెంగళరావు — ఇది ఉప ప్రశ్నా, అధ్యక్షా, దీనికి సమాధానం చెప్పాలా ?

మిస్టర్ స్పీకర్ — యు నీడ్ నాట్ ఆన్సర్.

శ్రీ వి శ్రీకృష్ణ — మిషనరీస్ ఇక్కడకు వచ్చి సేవ చేస్తున్నారు అందులో మాకు మిస్ అండర్ స్టాండింగు లేదు వారేమో ఏవో కార్యకలాపాలు చేస్తున్నారని మా పార్టీ ఎక్కడా అనలేదు.

Decentralisation of Power For Transaction of Govt Business

333—

*9105 Q.—Sri M Nagi Reddy:—Will the Chief Minister be pleased to state:

(a) whether committees have been constituted by the Government of Andhra Pradesh to make recommendations regarding decentralisation of power for transaction of Government business and for the quick execution of works,

(b) if so, the number of committees constitutted,

(c) whether the Government have received the recommendations of those committees;

(d) if so, whether the copies of the recommendations will be placed on the Table; and

(e) the recommendations therein which are accepted and are going to be implemented by the Government?

Sri J. Vengal Rao — (a) Yes Sir

(b) Three,

(c) Yes Sir,

(d) & (e) A summary of recommendations accepted and action taken on the recommendations of the three committees have been placed on the table of both the Houses on 4-4-1977 by the Finance Department.

Location of Castor complexoat Nagarjunasagar, Nalgonda District

334—

*9123 Q — Sri B. Rama Sarma (Devarakonda) :— Will the Chief Minister be pleased to state :

(a) whether there is any proposal with the Government to locate Castor Complex at Nagarjuna Sagar in Nalgonda District,

(b) the reason for the delay in setting up of industries even after the Government have recognised it as a backward area,

(c) whether the above mentioned Castor Complex is going to set-up in public sector or in private sector, and

(d) whether it can be expected that the Castor Complex will be started in 1977?

Sri J Vengal Rao .— (a) There is no proposal for the Government to set up a Castor Complex in Nalgonda District.

(b) Does not arise.

(c) M/s Sri Krishna Oil Complex Ltd, have secured a licence to set up a Castor Complex in Nalgonda District, at a cost or Rs 395 lakhs with an annual in-put of 50,000 tonnes of castor seed. M/s. Indian Oxygen Ltd, have applied for a Letter of Intent which is under consideration of the Government of India. M/s. Andhra Pradesh Industrial Development Corporation Ltd a State Government undertaking, have also made an application for a Letter of Intent, which is also under the consideration of the Government of India

(d) M/s. Sri Krishna Oil Complex Ltd., have programmed to take up the seed farm activity during the current agricultural season in 1977 The Castor Complex Project itself will take some more time to be commissioned as a number of formalities have yet to be completed.

8-40 a m, శ్రీ వి శ్రీకృష్ణ -అధ్యక్షా, బ్రిటిష్ కొలాబొరేషనుతో ఆయిల్ కాంప్లెక్స్ నాగార్జున సాగరులో పెట్టాలనే ప్రయత్నం జరుగుతోంది, అలాంటిది జరిగేటప్పుడు యిండస్ట్రియల్ డెవలప్ మెంటు కార్పొరేషను దానిలో షేరు హోల్డరుగా వుండడానికి దానికి లెటర్ ఆఫ్ యింటెంట్ తీసుకువస్తే బాగుంటుంది యిది కీ యిండస్ట్రీ అందుకని అలాంటి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె వెంగళరావు·—అలాంటిది వుంది, ఇండస్ట్రియల్ డెవలప్ మెంటు కార్పొరేషను కూడా అప్లయి చేసింది. కృష్ణా ఆయిల్ కాంప్లెక్స్ జాయింటు వెంచరులో యు. కె కొలాబొరేషనుతో వస్తుంది. ఇది మిర్యాలగూడ వద్ద వస్తుంది అది నాగార్జునసాగరు వద్ద వస్తుంది. మూడు వచ్చినా పర్వా లేదు. 75 per cent of the production of castor seed is from ou. State only యిండస్ట్రియల్ డెవలప్ మెంటు కార్పొరేషను పెట్టింది మిర్యాలగూడవద్ద వచ్చినా రా మెటీరియల్ వుంది

శ్రీ యం. నాగిరెడ్డి —ప్రైవేటు సెక్టరులో పెట్టడానికి మరి ఎ.పి ఐ డి.సి. పెట్టడానికి లెటరు ఆఫ్ యింటెంటు కొరకు అప్లయి చేశారన్నారు నల్లగొండ జిల్లాలో అన్నారు నాగార్జునసాగరు వద్ద టెక్నికల్ గా అన్ని ఫీజిబులిటీస్ వున్నవి. నాగార్జునసాగరు వద్ద ప్రిఫరెన్సు యిచ్చి పెట్టడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ జె వెంగళరావు —రాబోయే రెండు కూడా నాగార్జునసాగర్ దగ్గర పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది

శ్రీ ఎ శ్రీరాములు (ఏలూరు)·—అధ్యక్షా, మైక్ పని చేయడం లేదు ముఖ్యమంత్రిగారికి కూడ ఎక్స్పీరియన్స్ అయింది యింత ఖర్చు పెడుతున్నాం, మైక్ సిస్టమ్ను రీస్ట్రక్చర్ చేయమనండి

శ్రీ జె వెంగళరావు:—చేద్దాం.

శ్రీ ఎ. శ్రీరాములు:—మైక్ సరిగా పని చేయకపోవడం వల్ల చాలా సార్లు విన్పించడం లేదు.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ)·—మైక్ పొరపాటా? ముఖ్యమంత్రిగారి గొంతుక పొరపాటా?

శ్రీ డి. వెంకటేశం (కుప్పము) —అధ్యక్షా, ఎగ్రో బేస్డ్ యిండస్ట్రీస్ను డెవలప్ చేయాలనుకుంటున్నాం. కాస్టర్ కాంప్లెక్స్ కొరకు 75 పర్సెంటు రా మెటీరియల్ దొరుకుతుంది. దానివల్ల ఫారిన్ ఎక్స్ఛేంజ్ ఎంత వస్తుందని అంచనా వేశారు? ఎగ్రో బేస్డ్ యిండస్ట్రీస్ కొరకు ఏ ఏ రా మెటీరియల్ ఎంత ఉన్నది. ఎంత ఫారిన్ ఎక్స్ఛేంజి వస్తుందని అంచనా వేశారు?

శ్రీ జె. వెంగళరావు:—ఫారిన్ ఎక్స్ఛేంజ్ బాగా వస్తుంది మిర్యాలగూడలో పెట్టే కాస్టర్ కాంప్లెక్స్ 100 పర్సెంటు ఎక్స్పోర్టు అవుతుంది. ఎడిబుల్ కంటే నాన్ ఎడిబుల్ వాటికే ఎక్కువ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వస్తుంది. తవుడు నుండి, [illegible] గింజల నుండి ప్రత్తి గింజల నుండి తీసేదానికి బాగా ఫారిన్ ఎక్స్ఛేంజ్ వస్తుంది.

## Hyderabad Guest House in Saudi Arabia

335—

*9425 Q —Sri Nissankara Rao Venkataratnam (Guntur II)·— Will the Chief Minister be pleased to state ·

(a) whether the erstwhile Hyderabad State Government constructed guest houses in Saudi Arabia costing about Rs 4 Crores,

(b) whether they were taken away by the Government of Saudi Arabia ,

(c) whether compensation was claimed and accepted in this regard ,

(d) whether the amount was paid , and

(e) if not, the steps taken to recover the amount?

Sri J Vengala Rao — (a) No records are available to show whether the erstwhile Government of Hyderabad constructed any Guest Houses at Saudi-Arabia

(b) (c) (d) and (e) Does not arise

శ్రీ ఎన్. వెంకటరత్నం — అధ్యక్షా రికార్డ్సు ఎవేలబుల్ లేవన్నారు. క్వశ్చన్ వేసి చాలా టైము అయింది. కోట్ల రూపాయల ఖర్చుతో కట్టినటువంటిది ముస్లిం పిలిగ్రిమ్స్ అక్కడికి వెడితే వుండడానికి అని గెస్టు హావుజు కట్టారు. సౌదీ అరేబియావారు తీసుకున్నారు. నైజాం ప్రాపర్టీని తీసుకోవడం జరిగింది కాబట్టి అది కూడ ప్రభుత్వం క్రిందనే వస్తుంది రికార్డ్సు నాట్ ఎవేలబుల్ అనే దాని కంటే వెదికి తెప్పిస్తే బాగుంటుంది రికార్డ్సును తెప్పించి వెంటనే చర్య తీసుకుంటారా?

శ్రీ జె వెంగళరావు — నైజాం ప్రభుత్వములో నైజాం కట్టలేదు. కొంత మంది జాగీరుదారులు ఏవో కొన్ని చౌల్ట్రీస్ కట్టారు ఎవరో పెద్ద జాగీరుదారు పెద్ద బిల్డింగు కట్టాడు. ఎవరైనా అక్కడ కట్టడానికి పర్మిషను యిస్తుంది గాని అమ్ముకోడానికి పర్మిషను యివ్వదు సౌదీ అరేబియా — నైజాం కట్టలేదు

శ్రీ ఎన్ వెంకటరత్నం·— సౌదీ అరేబియావారు తీసుకున్నారు· నష్టపరిహారం రావాలి

శ్రీ జె. వెంగళరావు — తీసుకోలేదు. రికార్డ్సు లేవు. నైజాం కట్టలేదు. మీ వద్ద యిన్ఫర్మేషను ఏదైనా వుంటే తెప్పించండి.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—నేను ముఖ్యమంత్రిగా వుంటే తెప్పించి వుండే వాడిని సౌదీ అరేబియా వారికి వ్రాయవచ్చు యీ రకంగా జరిగిందా అని.

శ్రీ జె వెంగళరావు —మనము వ్రాయడానికి వీలు లేదు. గవర్నమెంటు ఆఫ్ యిండియా నుండి యిన్ఫర్మేషను వచ్చింది. వారు వెరిఫై చేస్తే కట్టలేదు. ఫారిన్ కంట్రీస్‌తో మనము కరస్పాండు చేయడానికి లేదు

## Selling of Temple Lands

336—

*10013 Q.— Sri C V K Rao :— Will the Minister for Agriculture be pleased to state :

(a) whether Government propose to sell all the lands owned by temples and other charitable institutions in the State , and

(b) if so, for what purpose ?

The Minister for Agriculture (Sri J. Chokka Rao):—

(a) There is no such proposal at present, Sir.

(b) Does not arise

ఎ. ప్రస్తుతం అలాంటి ఉద్దేశం లేదు

బి ఉత్పన్నంకాదు.

శ్రీ సి వి. కె రావు - అధ్యక్షా, దేవాదాయభూములను అమ్మాలనేపాలసీ ఏమైనావుందా? ఈహౌస్‌లో యింతకుముందు మంత్రిగారు వివరించారు. ఇప్పుడు లేదు అంటున్నారు ఏ భూములు అమ్మకుండా ఆస్థులు అలాగే వుంచి అభివృద్ధి అయ్యేటట్లు చూస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :- అన్ని భూములు అమ్మడానికి ప్రపోజలు లేదు. ఎకానమికల్‌గా దేవాలయానికి లాభము లేదనిపిస్తే సెక్షన్ 74 క్రింద నోటిఫై చేసిన తరువాత శాసన రూపకంగా అమ్మవలసి వుంటుంది

శ్రీ సి. వి. కె రావు — ఎకానమికల్ లాభము అంటే ఆ భూములు ఎండోమెంట్సు క్రింద వున్న మీదట లాభం లేదన్నమాట. అమ్మినట్లయితే లాభం వస్తుందా ? వస్తే విలువగల భూములు అవుతాయిగదా.

శ్రీ జె. చొక్కారావు :— దేవస్థానమునకు భూమి వుండి ఆభూమి ద్వారా వచ్చే ఆదాయం సంతృప్తికరముగా వుంటే అమ్మడం జరగదు. దేవాలయానికి భూమి వుండి యింకా ఎక్కువ ఆదాయం పెంచగలమనే నిర్ణయానికి వస్తే సెక్షన్ 74 ప్రకారము నోటిఫై చేసి ఎవరికైనా ఆక్షేపణలు వుంటే, విన్నతరువాత, [illegible] వుంటుంది. వేరుగా ఒక నిముషములోనే అమ్మాలనే నిర్ణయం తీసు[illegible]కారము మాకు లేదు.

శ్రీ వి శ్రీకృష్ణ -1972 లోనే యీ హౌవుస్ స్టేట్‌మెంటు చేయబడింది. దేవాలయ భూముల ఆదాయం చాలాతక్కువగా వస్తున్నది. అమ్మి డబ్బును బ్యాంకులో వేస్తే బాగుంటుందని - యీ ప్రభుత్వములో యీ ముఖ్యమంత్రిగారు ఒక అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. దానికి కేబినెట్ సబ్ కమిటి వేశారు. భూములకు తక్కువ ఆదాయాలు వస్తున్నాయి గాబట్టి పేదవారుయిండ్లువేసుకొని వున్నప్పుడు సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు తరపున దేవాలయాలకు డబ్బుకట్టి చేయవచ్చును. లేకపోతే రీజనబుల్‌గా వేసి ఆడబ్బును రాబట్టడానికి ప్రయత్నం చేస్తూ, అటుదేవాలయాలకు వుపయోగపడే విధంగా యిటు పేదవారు సాగుచేసుకోడానికి నిర్ణయం చేస్తారా ? రెండుసార్లు ప్రామిస్ చేశారు

శ్రీ జె చొక్కారావు - గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కేబినెట్ సబ్‌కమిటి 8-30 a m
పెట్టడం జరిగింది. కమిటీ కొత్తశాసనం చేయాలని ఒక బిల్లును కూడా డ్రాఫ్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అనుమతి కొరకు పంపించడం జరిగింది. ఇంకా అనుమతి రాలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా దేవాలయ భూములమీద రావలసిన ఆదాయం రాకుండా ఉంటే అటువంటి భూములను అమ్మాలనేది గాకుండా ప్రశ్న అన్ని భూములు అమ్ముతారా అంటే అమ్మేదిలేదు అని చెప్పాను

Smt T E S Anandabai :—Sir, the Hon'ble Minister said that he intention of the Government is not to sell the land Has it been sold in the past. It was sold If so to whom it was sold ? May we have that imformation ?

శ్రీ జె చొక్కారావు — ఇంతవరకు అమ్మిన విషయంఅంటే దేవాలయాలకు లాభంలేనప్పుడు సెక్షన్ 74 క్రింద నోటిఫై చేసి అమ్మి వుంటారు

శ్రీ యం నానాదాసు (సర్వేపల్లి) — దేవాలయ భూములు గాదావు 5 లక్షల ఎకరాలవరకు వున్నాయని చెప్పారు. వాటిని పెద్దవారికి లీజుకుయిచ్చి చేస్తున్నారు ఆ పద్ధతి మార్చి లాండులెస్‌పూర్‌కు దేవాలయ భూములు యావరేజ్ రెంటల్ వాల్యూకు యిచ్చే ఆలోచన ప్రభుత్వానికి వుందా ?

శ్రీ జె చొక్కారావు — సుమారు మూడున్నర లక్షల ఎకరాల భూమి వుంది ఎక్కువ భూములు వున్నటువంటి వారిచేతిలో నుండి తొలగించి చిన్న రైతులకు యివ్వాలని కొత్త శాసనములో పొందుపరిచాము. కేంద్రప్రభుత్వం ఆమోదము కొరకు పంపించడం జరిగింది

శ్రీ ఎన్ వెంకటయ్య — ప్రతిగ్రామములో దేవాలయాలకు సంబంధించిన భూములు వున్నవి గ్రామరికార్డుల్లో దేవాలయభూమి అని వుంటుంది. కాని వాటిని ఎవరో యెల్లయ్య, మల్లయ్య చేసుకుంటూ వుంటారు. ఊర్లో వున్న పెద్దవారు ఆక్రమించుకొని వున్నారు. అటువంటి భూములరికార్డులు అన్ని తీయించి హిందూమత వుద్దేశము నెరవేర్చుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

శ్రీ జె, చొక్కారావు — దేవాలయభూమి వుండి యితరులు అనుభవిస్తు వున్నారు. అటువంటిది ఏదైనా తెలిస్తే వెంటనేచర్యలు తీసుకుంటాము.

శ్రీ యం నాగిరెడ్డి - పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపించామన్నారు ముఖ్యమంత్రిగారు మొన్న మాట్లాడుతూ పాలసీ స్టేటుమెంటు యిస్తామన్నారు

మిస్టర్ స్పీకర్ — నో పాయింటు ఆఫ్ ఆర్డర్.

శ్రీ సి వి. కె రావు — సభ్యులు ప్రభుత్వం నుండి సరైనటువంటి ప్రజోపయోగకరమైన సమాచారము సేకరించడానికి రూల్సు వున్నవికదా ఆరూల్సును అమలుపరచడములో స్పీకరుగారు ఉదారముగా వ్యవహరించాలా లేకపోతే యింకొకలాగ వ్యవహరించాలా ? అది నా పాయింటు అఫ్ ఆర్డరు, కాకినాడలో ధర్మాదాయసంస్థలకు సంబంధించి చాలా భూమి వుంది అన్నదాన సమాజం

Mr Speaker — A responsible Member who had experience in this House know as to how to cooperate with me You all advised me that I must come to your rescue and try to dispose of questions

Sri C V K Rao ,— You have never said that I was not cooperating with you Sir

Ballavolu Drainage Scheme in Gudur Taluq

337—

*10111 Q —Sri Nallapareddi Sreenivasulreddi (Gudur)·— Will the Minister for Medium Irrigation be pleased to state:

(a) whether investigation has been completed for the Ballavolu drainage scheme in Gudur taluk of Nellore District.

(b) the estimated cost of the scheme;

(c) when will the work be started and completed; and

(d) what are the benefits of the scheme?

The Minister for Medium Irrigation (Sri V Krishnamurthy Naidu).—

(a) No, Sir Several alternatives are being investigated.

(b) Does not arise.

(c) Does not arise.

(d) The Scheme contemplates provision of relief to 1200 acres of ayacut of Ballavolu, Chintavaram and Vallipadu villages of Gudur Taluk.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, ఎప్పటికి యిన్వెస్టిగేషను పూర్తి అవుతుంది ?. పని ఎప్పుడు మొదలు పెట్టడానికి అవకాశం వుంటుంది ?

శ్రీ వి శ్రీకృష్ణమూర్తి నాయుడు — ఈ ప్రశ్న మెన్షన్ చేశాను రెండు సబ్ డివిజన్స్‌ను వేశాము అందులో ఒక సబ్ డివిజన్ చెకప్ చేసి తొందరగా పూర్తి చేయాలనే సభ్యులు అడగడం దానికి నేను అంగీకరించడం కూడ జరిగింది

Rayalaseema Area as a Becoming Desert in Course of Time

338—

*8712 Q. Sri D Venkata Reddy (Gooty).— Will the Minister for Revenue be pleased to state

(a) whether it is a fact that Geologists expressed opinion that there is a danger of Rayalaseema area becoming desert in course of time .

(b) if so, whether it is also a fact that the Hon Minister for Municipal Administration had confirmed it in a public meeting held at Yadiki in 1973, and

(c) if so, the steps being taken by the Government to prevent such a danger ?

The Minister for Revenue (Sri P Narasa Reddy).

(a) Information regarding the names and designation of the Geologists who expressed opinion are not available

(b) It is only an apprehension of some of the Geologists regarding the danger of Rayalaseema area becoming a desert that was conveyed by Minister for Municipal Administration during the public meeting at Yadiki in 1973

(c) Does not arise

శ్రీ డి. వెంకటేశం —అధ్యక్షా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషను మినిష్టరుగారు కూడా అదే అభిప్రాయానికి వచ్చారు డిజర్టు అయ్యే పరిస్థితులు వున్నాయని చెప్పారుగదా, జియోలాజికల్ సర్వేవారు దానిని అరికట్టడానికి ప్రభుత్వ ఆలోచన ఏమిటి ?

* శ్రీ పి. నర్సారెడ్డి —అధ్యక్షా, 1972 లో రాయలసీమ ఏరియాకు సంబంధించి రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు, వేమారెడ్డిగారి అధ్యక్షతన ఒక సమగ్రమైన రిపోర్టు తయారు చేయడం జరిగింది. కరువు ప్రాంతముగా వుండకుండా చేయడానికి నీటి కొరత లేకుండా చేయడానికి ఏమి చేయాలనేదాని గురించి. రాయలసీమ అన్ని జిల్లాలలో సగటున 15 శాతం అడవులు వున్నవి. 30 శాతము కంటే తక్కువ వుంటే వర్షపాతం వుండదని వారి అభిప్రాయం అందుకని డి. పి. ఎ. పి. క్రింద ఫారెస్ట్సు గురించి, కాంటూర్ బండింగ్ గురించి వర్షపు నీటిని నిలువ చేయడానికి అలాగే గ్రౌండు వాటరు పొటెన్షియల్ పెంచడానికి అనేక రకాల చర్యలు తీసుకోవడం జరిగింది వేరే ప్రశ్న వేస్తే వేరే విషయాలు చెబుతాను.

శ్రీ ఇ అయ్యపురెడ్డి.—ఫస్ట్ దానికి జియోలాజిస్టుస్ పేర్లు తెలియలేదు అన్నారు కాని ఆ అభిప్రాయం యించుమించు గవర్నమెంటు ఆఫ్ యిండియా కూడా ఎక్స్‌ప్రెస్ట్ చేసింది అనంతపురం జిల్లా కొన్ని సంవత్సరాలలో డిజెర్ట్ అవుతుందనే ఒపీనియన్‌ను వారు ఎక్స్‌ప్రెస్ చేశారు. దాని గురించి డి పి ఎ పి. క్రింద తీసుకున్నారు ప్రభుత్వం ఒక స్పెషల్ కంజర్వేటరును ఎపాయింటు చేసింది. డి పి ఎ పి, క్రింద యిన్వెస్టుగేటు చేయడానికి గవర్నమెంటు ఆఫ్ యిండియా ఆఫీసర్సు వున్నారు మన ఆఫీసర్సుకు వారికి కోఆర్డినేషను లేక పనులు సక్రమంగా జరగడం లేదు మన తరపున కోఆర్డినేషను యివ్వడానికి ఎవరినైనా ఆఫీసరును ఏర్పాటు చేస్తారా?

శ్రీ జె వెంగళరావు.—కోఆర్డినేషను వుంది. అనంతపురం డిస్ట్రిక్టుకు సంబంధించి ఎక్సుపెర్ట్సు ఒపీనియను రావడం వల్ల వరల్డు బ్యాంకు ఏడ్ యిచ్చింది రు 8 కోట్లు, యీ 5 సంవత్సరాలలో ఖర్చు పెట్టాలి. అందులో టాప్ ప్రయారిటి ఎఫారెస్టేషనుకు యివ్వబడుతుంది

శ్రీ వి శ్రీకృష్ణ —డి పి ఎ పి ప్రోగ్రాంతో పాటు అక్కడి యింజినీర్సు మంచి సూచనలు చేశారు మిడ్ పెన్నారుపైన మరొక రిజర్వాయరు కట్టి వాటరును ఆ ఏరియాకు పంపించాలని. శ్రీశైలం వాటరు కొంత ఏరియాకు పోతుంది తుంగభద్ర వాటరును డైవర్టు చేయడం వల్ల కూడా కొంత కలసి వస్తుంది వీటి అన్నింటివల్ల కొంత రెమిడి వుంది. ఉన్న చెరువులన్నింటిని కూడా రిటెన్షన్ ఆఫ్ వాటరు కొరకు వుపయోగించడానికి ఆలోచన వుందా?

9-00 a. m శ్రీ జె వెంగళరావు —అవి కూడా చేయడానికే, మొన్న శ్రీశైలం రెగ్యులేటర్‌కు ఫౌండేషన్ వేశాము కృష్ణానదీ జలాలు రాయలసీమలో కడప, కర్నూలు జిల్లాలకు సప్లయి చేసినట్లయితే, తుంగభద్ర నీరు అనంతపురము జిల్లాలో హై లెవల్ కెనాల్ త్రవ్వి గాని, లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టిగాని అనంతపురము జిల్లాకు ఇచ్చినట్లయితే ఇది పరిష్కారము అవుతుందనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వము కార్యక్రమం ప్రారంభం చేసింది ఇప్పుడు స్పెషల్‌గా ఒక సబ్ డివిజన్ కూడా వేశాము. మాస్టరు ప్లాను తయారుచేసి ఇప్పటినుంచే సర్వే చేయాలనే ఉద్దేశ్యంతో ఒక సబ్ డివిజన్ కూడా వేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ:—మిడ్ పెన్నార్ వాటర్

శ్రీ జె. వెంగళరావు:—మిడ్ పెన్నార్ కాదండి. ఇంకా రెండు, మూడు చిలన్నడు రిజర్వాయర్సు కట్టవలసి ఉంటుంది ఎందుకంటే సర్ ప్లస్‌గా ఉన్న వాటర్ స్టోర్ చేసుకోడానికి ఇంకా రెండు, మూడు రిజర్వాయర్స్ కట్టవలసి ఉంటుంది అన్నిటికి ఇన్‌వెస్టిగేషన్ సబ్ డివిజన్ ఒకటి వేశాము కూడా.

శ్రీ వి. శ్రీకృష్ణ:—చెక్ డామ్స్.

శ్రీ జె. వెంగళరావు:—చెక్ డామ్స్ కూడా ఇప్పుడు సర్వే అవుతున్నాయి.

Detection of Inter-state Rice Smuggling.

339—

* 9357 Q.—Sri Nissankara Rao Venkataratnam :— Will the Minister for Municipal Administration be pleased to state :

(a) the number of inter-State rice smuggling cases detected in 1976 ;

(b) the quantity of rice seized from them ;

(c) whether the Vigilance squad opened fire on the alleged smugglers, on 25—12—1976 near Manjira River in Bodhan taluk ;

(d) if so, number of persons died and injured ;

(e) whether any enquiry is conducted ; and

(f) if so, its findings ?

The Minister for Municipal Administration (Sri Challa Subba Rayudu) :

(a) 1,330 cases

(b) 4,246.54 quintals of rice

(c) Yes, Sir

(d) One died on the spot and one injured died in hospital.

(e) The Sub-Divisional Magistrate and Assistant Collector, Nizamabad conducted Magisterial enquiry into the matter.

(f) The enquiry revealed that the opening of fire by Police was justified as firing was made in self defence.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— మెజిస్ట్రీరియల్ ఎన్క్వయిరీలో పోలీసు వారిదే న్యాయమని ఎప్పుడూ ఉంటుంది. అందులో గొప్ప ఏమీ లేదు. ఇందులో జరిగింది ఏమంటే వాళ్లు గాడిదల మీద బియ్యం తీసుకు పోతున్నారు. అక్కడ ఉన్న ఆరేంజిమెంటు ఏమంటే అక్క విజిలెన్సు అధికారులుగా ఉన్నవాళ్లకు వీళ్లు మామూళ్లు ఇవ్వాలి. అలా మామూళ్లు ఇవ్వు వదిలిపెడుతుంటారు. ఇవ్వకపోతే పట్టుకుంటు ఉంటారు. అట్లా చాలా కాలాంగా జరుగుతున్నది. ఆరోజు మామూలు ఇవ్వడం విషయంలో ఘర్షణ జరిగింది. దాని మీద వాళ్లపైన కాల్పులు జరిపారు. అలా గాడిదల మీద తీసుకువెళ్లే వాళ్లపైన కాల్పులు జరపడం ఏమిటి? ప్రభుత్వం కనుక నిజంగా చర్య తీసుకోనదలచుకుంటే గోదాములలో వేలకు వేలు బస్తాలు దాచుకుంటున్న వాళ్లు ఉన్నారు. వాళ్ల మీద నిఘా పెట్టి. ఈ చిన్న వాళ్ల మీద ఇంత నిఘా పెట్టకుండా ఉంటే మంచిది. అసలు ఈ విషయం ప్రోబ్ చేస్తారా? వాళ్లకు వీళ్లకు ఈ మామూళ్లు విషయంలో లావాదేవీలు ఉన్న మాట నిజమా కాదా? ఉంటే ఆ విషయం అరికట్టడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు -అటువంటి సమాచారం ఏమీ లేదు. బహుశాః వెంకటరత్నంగారు చెప్పినట్లుగా కొన్ని చోట్ల అక్కడక్కడ జరుగుతుండ వచ్చు. కాని దీనికి సంబంధించినంతవరకు ఇందులో వందమంది ఇన్‌వాల్వు అయి వున్నారు. వాళ్లు రాళ్ళు కొట్టడం, వార్నింగ్ ఇచ్చిన తరువాత ఫైరింగ్ ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. ఇది మెజస్ట్రేటు ఎంక్వయిరీ చేశారు. ఇది సెల్ఫ్ డిఫెన్సు కోసం జరిగినట్లు చెప్పారు. గౌరవ సభ్యులు చెప్పిన సమాచారం కూడా నేను తీసుకుంటాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి —విజిలెన్సు సెల్ వాళ్లు రైడ్సు చేయడం, దార్లు కాయడం, పట్టుకోవడం జరుగుతున్నది. పట్టుకున్న తరువాత 6-ఎ ప్రొసీడింగ్సు ప్రారంభించడం కాన్‌ఫిస్‌కేట్ చేయడం జరుగుతుంది కాని ప్రొసిక్యూషన్ ఎక్కడా లాంచ్ చేయడం లేదు ప్రొసిక్యూట్ చేసి వాళ్లకు శిక్ష ఇప్పించడం లేదు ఏదో కాన్‌ఫిస్‌కేట్ చేసాము కదా, ఇంతే చాలు అనుకుంటున్నారు ఆ కాన్‌ఫిస్‌కేట్ ఆర్డర్సు మీద హైకోర్టు వరకు పోతున్నారు సగానికి పైన విడుదల చేసుకుంటున్నారు కొన్ని చోట్ల ముక్కలు భాగం కూడా విడుదు అవుతున్నది ఎందుకు ప్రొసిక్యూషన్ లాంచ్ చేసి క్రిమినల్ కోర్టులలో వారికి శిక్ష పడేటట్లు చేయడం లేదు?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —ప్రొసిక్యూషను కూడా చేస్తున్నారు. కొన్ని ట్ల నిలుస్తున్నాయి. కొన్ని చోట్ల నిలవడం లేదు

శ్రీ ఇ. అయ్యపురెడ్డి —ఒకసారి వివరాలు తెప్పించుకోండి ఎన్ని కేసులలో ప్రొసిక్యూషన్ లాంచి చేసినారో తెలుస్తుంది. నాకు తెలిసినంతవరకు 10 కేసులలో ఒకటో, రెండో కేసులలో కూడా ప్రొసిక్యూషన్ లాంచి చేయడం లేదు. వాళ్లు 6-ఎ ప్రొసీడింగ్సు చేసుకుంటే చాలు అనుకుంటున్నారు ఆ మనస్తత్వం డిపార్టుమెంటుకు పోవాలి. దయచేసి ఆ విషయం ఒకసారి పరిశీలించండి.

శ్రీ చల్లా సుబ్బారాయుడు .—తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ యస్. వెంకటరత్నం :— మంత్రిగారు చెప్పిందాట్లో ఒకరు చనిపోయారు అని చెప్పారు. కాని అది కరక్టుకాదు. మళ్ళీ ఒకసారి వెరిఫై చేయించండి. ఎందుకంటే బిళ్లా రాజన్న మన్నే వెంకటరావు అనే ఇద్దరు చచ్చిపోయారు.

Mr. Speaker :— He said one died on the spot ond one died in the hospital.

శ్రీ ఎస్. వెంకటరత్నం:—ఇప్పుడు మంత్రిగారి ముందు అసలు ఇది అక్కడ ఎట్లా జరిగింది అన్న సమాచారం చెబుతున్నాను. ఈ సమాచారం తీసుకొని దీనిమీద [illegible] విచారణ జరిపిస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—తప్పకుండా తీసుకుంటాము.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (యల్లారెడ్డి) ,— విజిలెన్సు స్క్వాడ్ వాళ్లు ఫైరింగు చేయడం ఒకరిద్దరు చనిపోడం జరిగింది ఇలా గాడిదలమీద తీసుకు వెళ్ళే వాళ్ళను చంపేసేందుకు విజిలెన్సువాళ్ళకు ఆర్డర్సు ఉన్నాయా?

శ్రీ జె. వెంగళరావు :— నిజామాబాదులో ఇది ఒక పెద్దవ్యాపారం ఒక్కొక్క గ్యాంగులో వందమంది ఉంటారు, మహారాష్ట్రనుంచి వచ్చి ఇక్కడి నుండి టన్నుల బియ్యం తీసుకుపోతూ ఉంటారు 5, 10 మంది ఉండే పనివాళ్ళను దెబ్బలు కొట్టిన కేసులు కూడా ఉన్నాయి ఇది నిజామాబాదులో రెగ్యులర్ బిజినెస్ వందమంది డెకాయిట్స్ ఉండి గాడిదల మీద, ఒంటెల మీద బియ్యం తీసుకుపోవడం అలవాటు ఉంది, దానిని ఆపుచేయడానికి వెళితే పోలీసు వాళ్ళు దెబ్బలు తిన్న సంఘటనలు కూడా చాలా ఉన్నాయి.

## Raids conducted by Vigilance Cell

340—

*9404 Sri Nissankara Rao Venkata Ratnam :—Will the Minister for Municipal Administration be pleased to state

(a) the number of raids conducted by the Vigilance Cell in the state in 1976 and the quantity of food-grains un-earthed ,

(b) whether it is a fact that about 1800 bages of Sugar was seized by the Cell in Twin Cities on 13th & 15th of December, 1976; and

(c) the persons involved in the hoarding and the action taken against them ?

Sri Challa Subba Rayudu :—The Answer is placed on the Table of of the House.

(a) Number of raids 3589
Value of food-grains seized Rs. 65.02 lakhs

(b) . Yes, Sir 1792 bags of Khandasari Sugar was seized

(c) M/s 1 Dhanraj Agarwal
2 Rajendra Prasad
3 Harikishan Gupta
4 Chandi Prasad
5 Bajranlal
6. Kamal Kishore
7. Ramnivas, and
8. Muralidhar

are involved in the seizure Section 6-A proceedings under Essential Commodities Act for confiscation of the sugar for selling it without licence, have been filed against the above persons before the District Revenue Officer, Hyderabad and are pending

శ్రీ ఎన్ వెంకటరత్నం — ఈ పట్టిన వాళ్ళు చాలా ఘనులు ఈ సీజ్ చేసిన దాని వేల్యూ చూస్తే తెలుస్తుంది 65 లక్షల రూపాయల చిల్లర సరుకు పట్టుకున్నారు దాదాపు 9 లక్షల రూపాయలు విలువ చేసే చక్కర పట్టుకున్నారు. ఇది ఇంతకాలంగా జరుగుతుంటే పట్టుకున్న వారు లేరు. ఈ దేశముఖ్ అనే ఆయన వచ్చిన తరువాత ఆయన ప్రాణాలకు కూడా తెగించి లెక్క చేయక రు 9 లక్షలు ఖరీదుచేసే చక్కరపట్టుకొని స్వాధీనంచేసుకున్నారు వాళ్ళమీద కేసులు పెట్టారు ఇది జరిగిన తరువాత ఇందులో కొంతమంది ఆఫీసర్లను బదిలీ చేశారా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — చేశారండి

శ్రీ ఎన్. వెంకటరత్నం — ఎవరూ ఇంతవరకు పట్టుకోలేకపోతే ప్రాణాలకు తెగించి 9 లక్షల రూపాయల సరుకు డిటెక్టు చేసి పట్టుకుంటే వాళ్ళను బదిలీ చేశారుఇక్కడ నుంచి ఎందుకంటే వాళ్ళు చాలా గొప్ప వాళ్ళు కాబట్టి మంచి పనిచేశారు కదా వీళ్ళఇన్ఫ్లుయన్సువల్ల వాళ్ళను బదిలీ చేశారు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు — కొన్ని కంప్లయింట్స్ రావడం చేత ఎ సి.బి కి రిఫరుచేయడం జరిగింది దానిపైన ఇద్దర్ని ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్ వెంకటరత్నం — కంప్లయింట్స్ సహజం ఇంతవరకు వాళ్ళు వ్యాపారం మొదలు పెట్టినప్పటి నుంచి వాళ్ళను పట్టుకున్న మొగాళ్ళు లేరు వీళ్ళు వచ్చిన తరువాత చాలా ప్రయత్నం చేసి పట్టుకున్నారు సి ఐ డి ల లాగా మారువేశాలు వేసుకొని సరుకుఎక్కడ దాచారో తెలుసుకొని, లెట్నింగ్ రైడ్స్ చేసి 9 లక్షల సరుకు పట్టుకున్నారు వాళ్ళమీద ఆరోపణలు వచ్చాయి ట్రాన్స్ఫరు చేశాము అంటే ఇంక అనెస్టుగా ఉండే ఆఫీసర్లకు రక్షణ ఎక్కడ ఉంది? అసలు ఈ కేసులో వాళ్ళకు ఇన్సెంటివ్స్ ఇవ్వవలసిన కేసు అటువంటి వాళ్ళను ట్రాన్స్ఫర్ చేయడం అంటే ఏమిటి ?

శ్రీ జె వెంగళరావు— ఈ కేసులో పట్టుకున్న నారాయణరావ్ దేశ్ముఖ్ను ట్రాన్స్ఫర్ చేయలేదు. ఆయన అక్కడే ఉన్నాడు.

శ్రీ ఎన్. వెంకటరత్నం—ఆయన చాలా సాహసం చేశారు.

శ్రీ జె. వెంగళరావు — ఆయన మంచి ఆనెస్టు ఆఫీసర్, ఆయన అక్కడే ఉన్నారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం:— వాళ్ళకు ఇన్సెంటివ్స్ ఇచ్చి ఎంకరేజు చేయడానికి బదులు ట్రాన్స్ఫరు చేస్తే వాళ్ళు [illegible] అయిపోతారు కదా. ఆయనతో పనిచేసిన కొంతమందిని [illegible] ట్రాన్స్ఫర్ [illegible] దేశ్ముఖ్ ఒక్కరికే సర్టిఫికేట్

ఇస్తున్నారు. వారితో సహకరించి పనిచేసిన వాళ్లు చాలామంది ఉన్నారు. వాళ్లు కూడా చాలా మంచి ఆఫీసర్సు. వాళ్లకు కూడా ఇలా చేసినట్లయితే బాగుంటుంది లేకపోతే ఇకముందు మంచి ఆఫీసర్సు ఎక్కడ దొరుకుతారు.

శ్రీ జె. వెంగళరావు —వేరే కేసు విషయంలో వారిమీద ఎ. సి. బి. ఎంక్వయిరీ వచ్చింది. దాని మీద ట్రాన్స్ఫర్ చేశాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి(కల్వకుర్తి) -వేరే ఆఫీసర్లను ఎవరినైతే ట్రాన్స్ఫర్ చేశారో వాళ్ల మీద ఆరోపణ చేసింది వాళ్లు ఎవరినైతే దొంగతనంలో పట్టుకున్నారో వాళ్లేనా? వేరే ఎవరైనా ఉన్నారా?

We are told that people responsible for lodging complaints against the officers transferred, are exactly those who found guilty of all these things.

Sri Ch Subbarayudu :— No.

Sri S. Jaipalreddy:— We learn stage that they managed these complaints.

శ్రీ జె. వెంగళరావు — అయివుండవచ్చు. మనకు తెలియదు ఎవరో కంప్లయింట్ వచ్చింది. ఎ సి బి.కి ఎంక్వయిరీకి పంపిస్తే వారు ఎంక్వయిరీ చేసి కొంత ప్రూఫ్ ఉంది ట్రాన్స్ఫర్ చేయమంటే చేశాము. దానిలో కొంత నిజంవుంది.

Sri A Sriramulu :— Is there any control order on khandasari Sugar ? If so what exactly is the essiance of the Control Order? To what extent have we regulated the trade of khandasari sugar ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —లైసెన్సు తీసుకోవాలి; 10 క్వింటాల్సు కంటే ఎక్కువ వ్యాపారం చేసినట్లయితే. లైసెన్సు తీసుకోకుండా స్టాకుపెట్టారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి—ఇప్పుడు 1800 బస్తాల షుగర్ పట్టుకొన్నాం 9-10 a. m.
అన్నారు. ఇది తీసుకొన్నవారు ఎవరు? ఎవరు సప్లయి చేశారు? దొంగతనంగా తీసికెళ్ళడము చూసి ఆఫీసరులు పట్టుకున్నారన్నారు. వీరికి సప్లయి చేసినవారి మీద ఏమి ఏక్షను తీసుకున్నారు?

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—ఇది ఖండసారి షుగర్.

శ్రీ యమ్. నాగిరెడ్డి —ఇప్పుడు వారిమీద కంప్లయింట్సు వచ్చాయి అన్నారు. ఈ ఖండసారి షుగర్ పట్టుకోక ముందు కంప్లయింట్సు వస్తే ట్రాన్సుఫరు చేశారా, పట్టుకొన్న తరువాత కంప్లయింట్సు వస్తే ట్రాన్సఫరు చేశారా? ఇది హైకోర్టులో కూడా కేసు కొట్టేశారు వారి షుగర్ వారికి ఇచ్చారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు.—ఎంక్వయిరీ ఫెసిలిటేట్ చేయడానికి ఆఫీసర్లను ట్రాన్సఫరు చేయడం జరిగింది. To facilitate the enquiry they were transferred, not that they were found guilty of misconduct. వారు ఉంటే సాక్ష్యము చెప్పడానికి భయపడతారు. అందువల్ల ట్రాన్సఫరు చేయడం జరిగింది. ఇది కోర్టులో ఉంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—వారిని పట్టుకొన్నతరువాత కంప్లయింట్సు వచ్చాయా, పట్టుకోక ముందే వస్తే ఎంక్వయిరీ చేశారా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు.—పట్టుకొన్న తరువాతనే కంప్లయింట్సు వచ్చాయి. కోర్టులో రిట్ కూడా ఉంది. అందువల్ల డి.ఆర్.వో. గారు ఏక్షను తీసుకోడానికి అవకాశం లేకుండా ఉంది.

శ్రీ యమ్. నాగిరెడ్డి:—మొదట చెప్పడం కంప్లయింట్సు వస్తే కొంత మందిని ట్రాన్స్‌ఫర్ చేశాము అన్నారు. ఇప్పుడు పట్టుకొన్న తరువాత కంప్లయింట్సు వస్తే కొంత మందిని ట్రాన్స్‌ఫర్ చేశాము అన్నారు. ఇది పరస్పర విరుద్ధముగా ఉంది.

శ్రీ చల్లా సుబ్బారాయుడు.—ఏంటీకరప్షన్ బ్యూరోకి రిఫర్ చేశాము. వారి సలహా ప్రకారం ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—మాకు టేబిల్ పైన పెట్టిన అన్సర్‌లో 3,589 రెయిడ్సు జరిగాయని చెప్పారు. 65.02 లక్షల విలువగల ఫుడ్ గ్రెయిన్స్ సీజ్ చేశామని చెప్పారు. రెయిడ్సు చేస్తే వాల్యూయేషను వేస్తారు. అది రేడియోలో కూడా చెపుతారు. ఎంత ఎమౌంటు ఫుడ్ గ్రెయిన్సు కానఫిస్‌కేటు చేసినది చెప్పలేదు. ఇన్ని రెయిడ్సు చేసిన తరువాత ఎన్ని కేసులు పెట్టారు? ఎంతమంది పైన పెట్టారు? క్రింద అన్సర్‌లో 6–ఎ ప్రొసీడింగ్సు మాత్రము లాంచ్ చేసినట్లు చెప్పారు. ఖండసారీ షుగర్ డీలర్స్ పైన ప్రాసిక్యూషన్ పెట్టినట్లు, క్రిమినల్ కేసు పెట్టినట్లు లేదు. ఎందుకు క్రిమినల్ కేసు పెట్టలేదు? 6–ఎ ప్రొసీడింగ్సుతో తృప్తి పడ్డారా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—6–ఎ అయిన తరువాత డి. ఆర్. వో. కాంపిటేటివ్ అథారిటీ కాబట్టి ఫర్‌దర్ ఏక్షను తరువాత తీసుకోబడుతుంది. సీజు చేసిన దాని విలువ 65 లక్షల చిల్లర. కాన్‌ఫిస్‌కేటెడ్ ప్రొపర్టీ 12,59,600, రిలీజ్డు చేసినటువంటిది, రు, 15 లక్షలు. రు. 6 లక్షల చిల్లర అమ్ముడు పోయింది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—రు 65 లక్షలు చిల్లర ప్రాపర్టీ సీజు చేస్తే 6 లక్షలు మాత్రమే స్టేటు గవర్నమెంటుకి వచ్చింది.

శ్రీ యస్. వెంకటరత్నం:—ముఖ్యమంత్రిగారు కంప్లయింట్ల మీద ట్రాన్స్‌ఫర్ చేశాము అన్నారు. మంత్రిగారు ఇన్ ఆర్డర్ టు ఫెసిలిటేట్ ది ఎంక్వయిరీ ట్రాన్స్‌ఫర్ చేశామన్నారు. వేరే కంప్లయింట్ల మీద ట్రాన్స్‌ఫర్ చేశారా లేక ఎంక్వయిరీ కోసం వీరిని ట్రాన్స్‌ఫర్ చేశారాఅన్నది చెప్పాలి.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—వారి కాండక్టుగురించి కూడా కంప్లయింట్స్ వచ్చాయి. అవి కూడా రిఫర్ చేశాము.

శ్రీ యస్. వెంకటరత్నం:—కంప్లయింట్సు ఈ రెయిడ్సు గురించి వచ్చాయా వేరే వాటికి వచ్చాయా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —ఎంక్వయిరీ చేస్తున్నామని ఎ. సి. బి. సలహా ప్రకారము ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

Tapping of Tuna Fish off Andaman and Lakkadivi Coasts

341—

*9848 Q.—Sarvasri Divi Sankaraiah (Kondapi) and M. Nagi Reddy :—Will the Minister for Fisheries be pleased to state :

(a) whether it is a fact that the Andhra Pradesh Fisheries Corporation proposed to collaborate with Sun Harbour Industries, California to tap Tuna Fish off Andaman and Lakkadivi Coasts ; and

(b) if so, the details of the collaboration ?

The Minister for Fisheries (Sri D. Munnuswamy) :— (a) Yes Sir

(b) A representative team of the company, which visited Andhra Pradesh Fisheries Corporation complex at Visakhapatnam during April 1977 to study the infrastructure facilities available at Visakhapatnam, has promised to send a detailed proposal for collaboration in Tuna Fishery

శ్రీ యమ్. నాగిరెడ్డి :— ఈ ట్యూనా ఫిష్ చాలా కాస్ట్‌లీ, వాల్యుబుల్ అని తెలుస్తోంది. వారు కాలిఫోర్నియా నుంచి వచ్చి చర్చలు జరిపారని అంటున్నారు. ఆ చర్చలలో ఎక్కడికి ఎగుమతి చేయడానికి కొలాబరేషన్‌లో వచ్చింది. ఎగ్రిమెంటులో కండిషన్సు ఏమిటి ? వారు ఏమి అడిగారు. మీరు ఏమి ఒప్పుకున్నారు. ఎక్స్‌పోర్టువల్ల సంవత్సరానికి ఎంత హార్డు కరెన్సీ సంపాదించ గలుగుతాము ?

శ్రీ డి. మునుస్వామి :— ఈ రిప్రెజెంటేటివ్ టీము ఏప్రిల్‌లో విశాఖ పట్టణము వచ్చారు ట్యూనా ఫిష్ పట్టేవిధానము గూర్చి వారు మనతో చర్చించారు ఆ ఫిష్‌ను పట్టే పద్ధతులు మనకి తెలియవు. ఈ విషయంలో కూడా కొంత చర్చ జరిగింది. సముద్రంలో రెండు మైళ్ల లోతున ఇండియన్ ఓషన్‌లో ఈ ట్యూనా ఫిష్ దొరుకుతుందన్న విషయము ఈ చర్చలలో వచ్చింది. ప్రత్యేకంగా అమెరికా, జపాన్‌లలో ఈ ట్యూనా ఫిష్‌కు మంచి గిరాకీ ఉందన్న విషయము కూడా తేలింది. విలువైన ఈ ఫిష్ మన ప్రాంతములో దొరుకుతుంది కాబట్టి దీనిని ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి ఈ చర్చలో ముఖ్యోద్దేశముగా వచ్చింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వము కూడా ఆసక్తి చూపుతూ మన స్టేట్ ఫిషరీస్ కార్పొరేషనుకు అన్ని రకాల సహాయము చేస్తామన్న విషయం కూడా చెప్పారు. ఈ విషయాన్ని ఇంకా ఫయినలైజు చేయలేదు ఫయినలైజు చేసిన తరువాత ఈ విషయము సభవారి దృష్టికి తీసుకువస్తాము

శ్రీ డి వెంకటేశం :— ఈ ట్యూనా ఫిష్ అండమాన్ నికోబారు దీవుల లో దొరుకుతుందని రిపోర్టు ఇచ్చారు అన్నారు. మన ప్రాంతములో ఏమయినా సర్వే చేశారా ? ఇది మన ప్రాంతములో ఎక్కడెక్కడ దొరుకుతుంది ? దీనిని పట్టడానికి కావలసిన పరికరాలు మన దగ్గర లేవా ? ఈ పట్టే స్కిల్‌లో ఎవరి కయినా ట్రయినింగ్ ఇచ్చారా ? దీనిని పట్టడానికి కావలసిన పరికరాలు ఎక్కడ దొరుకుతాయి ?

శ్రీ డి. మునుస్వామి :— ఈ ట్యూనా ఫిష్ అండమాన్ నికోబారు దీవులకు ఈస్టు కోస్టున, లక్కదీవికి వెస్టుకోస్టున విపరీతంగా దొరుకుతుంది. సముద్ర తీరములో సుమారుగా 600 అడుగులోతు ఉన్నటువంటి ప్రాంతములో సర్ ఫేస్ వాటరులో ఈ ట్యూనా ఫిష్ దొరుకుతుంది. ఇప్పుడు మనకు ఉన్న ట్రయిలర్స్, మెకనయిజుడు బోట్లు ఉపయోగించి దీనిని పట్టడానికి వీలులేదు. కాబట్టి లైమ్ లైనర్స్ తోటి ప్రత్యేకంగా వీటిని పట్టవలసి ఉంటుంది వీటి గురించి ఈ కొలాబరేషన్‌తో చర్చిస్తున్నాము.

శ్రీ డి. వెంకటేశం .— ట్రయినింగు ఇవ్వడానికి, ఆ పరికరాలు తేవడానికి ఏమి చేస్తున్నారు ?

శ్రీ డి. మునుస్వామి .— ఈ విషయాలన్నీ ఇంకా ఫయినలైజు చేయలేదు. అవి అన్నీ తరువాత ఫయినలైజు అవుతాయి. అవి అన్ని ఫయినల్ డిస్కషన్‌లో వస్తాయి.

శ్రీ డి. వెంకటేశం.—దీనిని పట్టడానికి కావలసిన స్కిల్ ఏమిటి ?ట్యూనా ఫిష్ గురించి మాకు తెలియదు. మామూలు చేపే అనుకుంటున్నాము. ఇవి ఏమయినా తిమింగళాలా ? ఎటువంటి పరికరాలు కావాలి ? అది కొంచెము చెపుతారా ?

Sri D Munuswamy —Tuna fish is costly fish, it is called the chicken of the sea. ప్రస్తుతము మన ఆంధ్రప్రదేశ్‌లో దీనిని ఎవరూ తినడం లేదు. దొరకడం కూడా లేదు. చాలా డీప్ వాటర్‌లో దొరకుతుంది. సర్ ఫేస్ వాటర్‌లో మాత్రమే ఉంటుంది. ఒక బ్రతికిన చేపను వేస్తే ఈ ట్యూనా ఫిష్ దొరకడానికి వీలు ఉంటుంది. చాలా కాస్టులీ ఫిష్. జపాన్, అమెరికాలలో విపరీతమైన కాస్ట్‌లీ. అక్కడికి ఎక్స్‌పోర్టు చేసే ఉద్దేశము ఉంది మన ప్రాంతములో ఎక్కువగా దొరుకుతుందన్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ట్యూనా ఫిష్ చాలా ఎక్కువగా దొరుకుతుంది అన్నారు. అది కోడిలాగ ఉంటుందన్నారు. మేము ఎప్పుడూ చూడలేదు, మాకు దానిని చూపిస్తారా ?

Sri D. Munuswamy — Three days back it so happened that while fishing in the mechanised boats there was a catch of this tuna fish of 1 tons. I 1/2 would have arranged for an exhibition of the same in the House but unfortunatly the Mananing Director has not at come

శ్రీ జి. కోటయ్య (చీరాల) .— అధ్యక్షా, మంత్రిగారు ట్యూనా ఫిష్‌కు మంచి గిరాకీ ఉందని చెప్పారు. మంత్రిగారు ఎప్పుడయినా దీని రుచి చూశారా ? ఈ చేపలను మన కోస్తా ప్రాంతములో పెంచడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ డి. మునుస్వామి :—నేనెప్పుడూ ఈ ట్యూనా ఫిష్ తినలేదు. ఆ రుచి [illegible] తెలియదు. కాని ట్యూనా ఫిష్ పట్టడానికి మాత్రము ప్రయత్నము చేస్తాము.

Mr Speaker .—Next two qestions (ie, 342 and 343) are postponed because the concerned Minister is at Delhi

Industries Started By The A.S S I.D C

344—

*8732 Q.– Sri Nallaparedi Sreenivasul reddi:—Will the Mintster for Small Industries be pleased to state .

(a) the Industries started by the Andhra Pradesh Small Scale industries Development Corporation since its inception individually or in collaboration with others,

(b) the Industries that are going to be started in the next five years ; and

(c) whether the Industries being run by the Andhra Pradesh Small Scale Industries Development Corporation are running on profits ?

The Minister for Small Industries (Sri Y Narayanaswamy) :—

(a) the Andhra Pradesh Small Scale Industrial Development Dorporation has started 4 workshops of its own and 55 units under joint venture.

(b) The Corporation has identifed so far 19 Electronic Industries, 36 Mechanical industries and 30 Chemical industries for starting in the next five years in joint venture Though the Corporation sanctioned 856 schemes under Self Employment Programme, the exact number of industries to be started under this scheme will depend upon the response from potential entrepreneurs.

(c) All the eighteen production units run by the Corporation, except three, are making profits.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, ఇప్పటికి యీ కార్పొరేషన్ పరిశ్రమలపై ఎంత ఇన్వెస్ట్ చేసింది ? ఎక్కడెక్కడ నుండి యీ డబ్బు సేకరింప బడింది ? ఇది లాభంలో నడుస్తున్నదా ? అయితే, ఎంత లాభంలో వుంది ? 9-20 a. m

శ్రీ వై. నారాయణస్వామి :— అధ్యక్షా, జాయింట్ వెంచర్‌లో యింతవరకు 55 యూనిట్స్ స్టార్ట్ చేయబడినవి, అందు 44 జాయింట్ వెంచర్స్ ప్రొడక్షన్‌లోకి వచ్చాయి. వాటిపై కార్పొరేషన్ ఇన్వెస్టిమెంట్ 85 లక్షల 53 వేల రు. లు. 11 జాయింట్ వెంచర్స్ కన్‌స్ట్రక్షన్ స్టేజ్‌లో వున్నాయి. వీటిపై కార్పొరేషన్ 2లక్షల 5 వేల రు. లు

పెట్టుబడి పెట్టింది ప్రాఫిట్ అండ్ లాస్ - యీ 14 జాయింట్ వెంచర్స్‌లో మూడు జాయింట్ వెంచర్స్ డివిడెండ్ కార్పొరేషన్‌కు యిస్తున్నవి, మిగిలావి యింకా బ్రేకాఫ్ పాయింట్‌కి రాలేదు

## Investment of A.P.S.S I D C In Units

345—

*9077 Q.—Sri Nissankara Rao Venkata Ratnam .—Will the Minister for Small Industries be pleased to state:

(a) the number of units in which the A.P S.I D C. invested so far;

(b) the number of units that became dormant and the amount invested in them : and

(c) the present stage of the above dormant units?

Sri Y. Narayanaswamy :—

(a) Fifty five units, Sir, as on 1-6-1977.

(b) Six units have become dormant The amount invested in these units is Rs. 15 69 lakhs

(c) Out of the six units that have become dormant, two units viz. Saslar Malleables and Seootacar have been declared as Relief Under takings under the Andhra Pradesh Relief Under takings (Special-Provisions) Act. The rehabilitation of all these units is under consideration of the Corporation.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— అధ్యక్షా, ఇప్పుడు దాదాపుగా పదహారు లక్షల రు. లు ఎ.పి.ఎస్.ఐ డి సి. వారు యిన్వెస్టు చేస్తే, అవి డార్మెంటుగా ఉన్నాయి. తిరిగి వాటి గురించి ఏమి చేయబోతున్నారు ? స్టెప్స్ అర్ బియింగ్ టేకేన్' అన్నారు. ఏమి స్టెప్స్ తీసుకోబోతున్నారు ? ఉదాహరణకు స్కూటాకార్ వున్నదనుకోండి— ఇప్పుడు పెద్దపెద్దవారు ఇన్‌ఫ్లుయెన్స్ చేసి, లక్షల రు.ల డబ్బు తీసుకుని అక్కడ బిల్డింగు కట్టడం, అందులో తుప్పు పట్టిన నాలుగయిదు సామానులు పెట్టడం, అయిదవరోజున మూసివేయడం జరుగుతున్నది. ఈ స్కూటాకార్ విషయం కూడా అయింది. కొంతవరకు జరిగింది. తరువాత ఆయన ఏమిటి చేస్తున్నారంటే— మీరిచ్చిన డబ్బు మాకు చాలలేదు. ఎస్.ఎఫ్.సి నుంచి లోన్ రాలేదు. మేము చేయడానికి వీల్లేదు, అని ఆయన ఆవిధంగా చేస్తున్నట్లు తెలుస్తున్నది. వీటన్నింటినీ ఏమి చెయ్యబోతున్నారు ? ఈ పదహారు లక్షలు రాబట్టుకోవడానికి ఏమి స్టెప్స్ తీసుకోబోతున్నారు ?

శ్రీ వై నారాయణస్వామి :— అధ్యక్షా, ఈ స్కూటాకార్‌లో కార్పొరేషన్ యొక్క ఇన్వెస్టుమెంటు షేర్ కాపిటల్ 2.5 లక్షలు, లోన్ వన్ లాక్. [illegible] టెక్నికల్ డిఫెక్ట్స్ వచ్చాయి. మొట్టమొదట కారు రివర్స్ [illegible] గేర్ కలిపెట్టిన తరువాత కారు అనుకున్న కన్‌స్ట్రక్షన్ [illegible] కూడా [illegible] అది నష్టపోయింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం — నేను స్కూటాకార్ విషయం ఒక ఎగ్జాంపుల్‌గా చెప్పాను. ఈ సిక్స్ యూనిట్సు ఏ పరిస్థితిలో ఉన్నాయి మనం ఏమిటి చేయబోతున్నాం ? వీటిని రివైవ్ చేయబోతున్నామా ? లేక ఆ పనివారికి సరుకు అమ్మేసి రాబట్టుకుంటున్నామా ? ప్రస్తుత పరిస్థితి ఏమిటి ?

శ్రీ వై. నారాయణస్వామి — ఈ సస్లార్, స్కూటాకార్—వీటిని ఆంధ్ర ప్రదేశ్ రిలీఫ్ అండర్ టేకింగ్సు క్రింద డిక్లెర్ చేయడం జరిగింది. సస్లారుసు కృషి ఇంజిన్స్‌కు అనుబంధంగా పెట్టి, దానిని రివైవ్ చేయాలని ప్లాన్ చేయడమైనది. స్కూటాకార్ గురించి కన్సల్టెన్సీ రిపోర్టు రావాలి. స్కూటర్స్ ఇండియా వారితో అది కన్సల్టేషన్ దశలో వున్నది ఆ కన్సల్టెన్సీ రిపోర్టు ఇచ్చిన తరువాత, దాని గురించి ప్లాన్ చేయడం జరుగుతుంది. తరువాత, మినికార్ ఇన్సులేటర్సు అని వుంది. అది ఇటీవలనే, 1-7-77న దానికి సంబంధించిన ఎంటర్ ప్రెన్యూర్ ముందుకు వచ్చి రివైవ్ చేస్తామన్నారు. ఎటొచ్చి, త్రిలింగ ఆయిల్ ఇండస్ట్రీ. మహబూబ్ నగర్‌లో వుంది. అది ఎగ్రో-బేస్డ్ ఇండస్ట్రీ అయితే అక్కడ గ్రౌన్‌లో తగినంత వాటర్ లేకపోవడంవలన, అది రివైవ్ చేయడాన్ని తగిన అవకాశం లేదని యిప్పుడు కార్పోరేషన్ వారి భావన. అట్లాగే భాగ్యనగర్ సాలిడ్ సీల్స్ విషయమున్నది అది ఇంకా కన్‌స్ట్రక్షన్ స్టేజిలోనే వుంది. మీడియం ఇండస్ట్రీ క్రింద దానిని తీసుకురావలసి వచ్చింది. ఎ.పి ఐ డి సి. వారితో సంప్రదించి, జాయింటు వెంచర్ క్రిందకు తీసుకురావడానికి నిర్ణయం జరిగింది తరువాత టి టి సి అప్లయన్సెస్, ప్రైవేట్ లిమిటెడ్, వరంగల్. దాని ఎంటర్ ప్రెన్యూర్ కేరళనుంచి వచ్చారు. అక్కడ కేరళలో కూడా యిటువంటి ఇండస్ట్రీ పెట్టడంవలన, అక్కడ వారు కొంత డబ్బు తీసుకోవడం, అది లిటిగేషన్‌లో వుండడం జరిగింది. దాని గురించి యింకా స్టెప్స్ తీసుకోలేదు.

Sri A. Sriramulu :— We had occasion to observe in the Public Accounts Committee that most of these industrial units started by the S.I.D C. were so started without adequate investigation into their techinical feasibility. In this particular case of Scootcar was there a techinical investigation in to the viability and feasibility; if so by whom and what were the results.

శ్రీ వై. నారాయణస్వామి .— స్కూటాకార్ గురించి డిటెయిల్డ్ ఇన్‌ఫర్‌మేషన్ నావద్ద లేదండి.

శ్రీ ఎ. శ్రీరాములు .— ఆన్. ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. క్వొశ్చన్‌లోనే వుంది. ఆ విషయం. అందులోనే దీనిగురించి అడగడం జరిగింది. ఎందుకు డార్మెంట్ అయింది ? దాని హిస్టరీ ఏమిటి ? ఆ వివరాలు మంత్రిగారు ఇవ్వాలి.

'What are the units that have become dormant and what is the amount involved, One of the units that have become is Scootacar. It is a very relevant supplementary. I wanted to know whether investgation into technical feasiblity was conducted. I request your ruling whether this supplementary is relevent or not.

Mr. Speaker :—The supplementary is relevent, otherwise I would not have allowed it.

Sri A. Sriramulu :— At least when such questions come, the Ministers should thoroughly prepare themselves with the material.

Mr Speaker .— True, but to-day the Minister is not in a position to give information.

శ్రీ సి. వి. కె. రావు — అధ్యక్షా, నిన్నటి రోజున తమ దృష్టికి ఒక విషయం తెచ్చినాను. విద్యా పద్దుపైరు 159 కోట్లు ఖర్చుపెట్టినప్పటికి ఇది ప్రజలందరికి వినియోగమయే పద్దుగా లేనే లేదు 25 శాతం ప్రజలకు మాత్రమే వినియోగం అయేట్లు ఉంది కనుక వర్గ దృక్పధంతో కూడిన వ్యవహారమని నేను నిన్న మనవి చేసాను లెక్క తీసుకుంటే సుమారు 25 శాతం మందిలో 82 లక్షలమంది ప్రైమరీ ఎడ్యుకేషనుతో అంకితం ఐపోయారు 23 లక్షల మంది సెకండరీ ఎడ్యుకేషనువరకు వస్తున్నారు. ఇందులో సుమారు 10 లక్షల మంది ఈనాడు ప్రైమరీ ఎడ్యుకేషనును దాటడం లేదు సెకండరీ ఎడ్యుకేషను నుండి ఇంటర్మీడియటుకు వచ్చే వారు 8 లక్షల మంది మాత్రమే హయ్యరు ఎడ్యుకేషను చదివే వారు రెండున్నర లక్షలు మాత్రమే ఈ విద్యా విధానం బహు కొద్ది మందికి ఉపయోగపడే విద్యా విధానంగా ఉంది. పాలించే వర్గం వర్గ దృక్పధంతో వ్యవహరిస్తున్నదని బహు జనాన్ని విద్యా విహీనులుగా చేస్తున్నదని ఛార్జి వారిపై పెడుతున్నాను. బహు జనాన్ని అజ్ఞానంలో దోపిడీకి గురి అయేట్లు బానిసత్వం క్రింద చేస్తున్నదని పాలించే వర్గం పైన చార్జి పెడుతున్నాను. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూసినప్పటికి ప్రాథమిక పాఠశాలలు ఏ పద్ధతిలో ఉన్నాయంటే పూర్వం డికెన్సు వర్ణించిన బ్రిటీషు స్కూల్సు కంటె అధ్వాన్నమైన దశలో ఉన్నాయని చెప్పాలి కూర్చోడానికి స్థలం ఉండదు టీచర్లు ఉండరు. ప్రాథమిక విద్య చాలా హీనావస్థగా ఉంది. విద్య అనేది ఎవరు లాభసాటిగా నడుపగలరో వారి చేతులలోనికి పోయింది ఒక వైపు ఇంత సంకుచితత్వంతో నిర్వహిస్తూ మరొక వైపు ఇది ధనవంతుల చేతులలోనికి పెట్టి ప్రజలను విద్యా విహీనులుగా చేస్తున్నదని విన్నవిస్తున్నాను మంత్రిగారు చెప్పిన లెక్కలను బట్టి 2500 సెంటర్లు స్కూల్సులేనివి ఉన్నాయి ఇది చెప్పడానికి మంత్రిగారికి సిగ్గులేదా అంటున్నాను,

శ్రీ ఎమ్. వి కృష్ణారావు — స్కూల్సు లేని సెంటర్లు 7 వేల వరకు ఉన్నాయి.

శ్రీ సి. వి. కె. రావు — ఐతే మంత్రిగారు ఇంకా ఎక్కువ సిగ్గుపడాలన్న మాట ఆశ్రమ పాఠశాలలు వెనుకబడిన వారికి పెట్టారు ప్రిన్సిపల్ మంచిదే కాని వాటిని సరిగా నిర్వహించాలని కోరుతున్నాను ఇక లైబ్రరీల గురించి చెప్పి ముగిస్తాను లైబ్రరీల వల్ల స్వయం కృషితో విద్య నేర్చుకునే అవకాశం ఉంటుంది దీనిని నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పడానికి విచారిస్తున్నాను. వాటికి తగిన స్థోమతు కలుగచేయడానికి డబ్బు అందచేయాలని కోరుతున్నాను. లైబ్రరీలకు సంబంధించి ఇటీవలనే ఒక కమిటీ సమగ్రమైన రిపోర్టును తయారు చేసింది. దానిని అమలు చేసినట్లయితే, ప్రభుత్వం ఎట్లాగు చదువు చెప్పించి విద్యా వంతులుగా చేసే దశలో లేదు కనుక తమంత తాము ఇన్‌ఫార్మల్ ఎడ్యుకేషను ద్వారా నేర్చుకోడానికి లైబ్రరీ ఉద్యమాన్ని బలపరిచినట్లుకాగలదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-30 a m శ్రీ ఎ. అప్పన్నదొర (విజయనగరం):—అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు విద్య క్రింద దాని అనుబంధ శాఖల క్రింద ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను నేను బలపరుస్తూ కొన్ని సూచనలు తమద్వారా చేయదలచాను ఇప్పుడు సభ్యులు అనేక మంది ప్రయిమరీ ఎడ్యుకేషను నిరక్షరాశ్యత నిర్మూలన గురించి తీసుకునే చర్యలు దాని ఖర్చులు ఈ విషయాలను గురించి డిస్కస్ చేశామేగాని నేను ఒక సూచన తమకు చేయదలచాను. మనం విద్యలో క్వాలిటీ ఎంతవరకు ఇంప్రూవ్ చేశాము? మనం క్వాంటిటీని దృష్టిలోకి తీసుకుంటున్నామే గాని క్వాలిటీని దృష్టిలోకి తీసుకోవడంలేదు అనేకమైన సమస్యలు వచ్చినపుడు మనం టీచర్స్ ప్యూపుల్ రేషియో గురించి సుదీర్ఘమైన చర్చలు చేస్తున్నాము. కాని టీచర్ ప్యూపుల్ రేషియో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ప్రతిపాదన వచ్చినప్పుడు 1 40 తప్ప తీసుకోనప్పుడు మనం ఎడ్యుకేషన్ ఏ విధంగానూ ఇంప్రూవ్ చేయలేము అని నేను మనవి చేస్తున్నాను. కనీసం ఈ 1 40 రేషియో ఇంప్లిమెంటు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేయాలి అని దానికి కావలసినటువంటి వనరులను సేకరించాలని చెప్పి తమ ద్వారా ప్రయిమరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించినంత వరకు సేకరించాలని చెప్పి మనవి చేస్తున్నాను. అదే విధంగా సెకండరీ ఎడ్యుకేషన్‌లో కూడా మొట్టమొదట ఎడ్యుకేషన్ ప్రారంభించినప్పుడు టీచరు ప్యూపుల్ రేషియో 1 30, 35 ఉన్నది ఈ వేళ 1 55, 60 కూడా మనం తీసుకుంటున్నాము 55 మందికి పైబడితేనే గాని ఈ రోజున మనం ఎడిషనల్ సెక్షన్ శాంక్షన్ చేయడం లేదు కొత్తగా సెకండరీ స్కూల్స్ ఓపెన్ చేయడానికి తగినటువంటి వనరులు లేకపోతున్నప్పుడు ఈ విద్యార్థుల సంఖ్య పెరిగినప్పుడు సెక్షన్స్ పెంచినప్పుడు 55, 60 ఉంటేనే గాని శాంక్షన్ ఇవ్వడం లేదు కాబట్టి దీంట్లో కూడా మనం ఒక పద్ధతిని అవలంబించి కనీసం 1·50 కి అయినా రెస్ట్రిక్టు చేసి ఎడిషనల్ సెక్షన్స్ ఇచ్చే దృష్టిలో దీనిని పెట్టుకోవాలని చెప్పి మీకు నేను మనవి చేస్తున్నాను. ఈ సెకండరీ ఎడ్యుకేషన్‌లో టీచర్స్ ప్రోబ్లెమ్‌లో మనం హాఫ్ మిలియన్ జాబ్‌లో అప్పాయింటు చేసిన ఆ రోజులలో గాని నోటిఫైడ్ టీచర్స్ హైస్కూలులోనే మన ఎలిమెంటరీ యూనిట్స్‌లో పనిచేస్తున్నటువంటి ఇంప్రూవుడ్ బి యి డీస్‌కి మాత్రం మనం ఏ విధమైనటువంటి సహాయం చేయలేకపోయాము ఆ ఇంప్రూవ్డ్ బి. యి డీస్‌ని అలానే ఉంచి ఈ హాఫ్ మిలియన్ జాబ్ వాళ్ళని మనము ఎబ్జార్బు చేశాము కాబట్టి వాళ్ళు ఒక విధమైనటువంటి నిస్పృహ చెంది ఉన్నారు, కనీసం రెండువేల మూడు వేల మంది ఇంప్రూవ్డ్ బి యి డీలు అయ్యి అదే ఇన్‌స్టిట్యూషన్స్‌లో సెకండరీగ్రేడ్ టీచర్స్‌గా ఉండడం చాల శోచనీయం ఇది లోగడ కన్సల్టేటివ్ కమిటీలో కూడా మేము ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను మరి ఆ విషయం కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వాళ్ళ దరికి వెంటనే బి. యిడీ కేడరులో ఉద్యోగాలు ఇప్పించాలి. ఇకపోతే, కాలేజి ఎడ్యుకేషను ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్‌లో కూడా ఒక విచిత్రమైన విషయం ఒకటి ఉంది, కాలేజీలో పనిచేస్తున్నటువంటి జూనియర్

లెక్చరర్స్‌కి ఒక జీతం జూనియర్ కాలేజీలో పనిచేస్తున్నటువంటి జూనియర్ లెక్చరర్‌కి ఇంకో జీతం ఇవ్వడం చాల శోచనీయం. ఒకే క్లాసుకి ఒకే పాఠము చెబుతున్న వాళ్ళకు రకరకాలైన జీతము ఇవ్వడం వల్ల వారు ఒక విధమయిన నిస్పృహ చెందుతూ ఉన్నారు. దీనికి కారణం ఏమిటంటే కాలేజీ లెక్చరర్స్‌కి యు జి సి స్కేల్స్ ఇస్తున్నాము ఇంటర్‌మీడియట్ యు జి సి స్కేల్స్ ఇవ్వడంలేదు ఒక విధమయిన వింత వాదము ఉన్నది. డిగ్రీకాలేజస్‌లో ఏ స్కేలు ఇంప్లిమెంటు చేశారో ఇంటర్‌మీడియట్ కాలేజస్‌లో కూడా అదే స్కేల్సు ఇంప్లిమెంటు చేయాలి దీనిలో ఖర్చు కూడా కొద్దిగానే ఉంటుంది కాబట్టి దీనిని ప్రభుత్వం ఆలోచించాలి ఆ డిస్పారిటీని తీసివేయాలని మనవి చేస్తున్నాను ఈ రోజున ఇంటర్‌మీడియట్‌లో 1 90, 1 100 టీచర్ ప్యూపుల్ రేషియో ఉన్నది. మరి ఏ విధంగా ఆ లెక్చరర్ పాఠాలు చెబుతాడు? మనం ఆశించిన ఫలితాలు ఏవిధంగా అందజేయ గలుగుతాడు అనే విషయం మనం సుదీర్ఘంగా ఆలోచించాలి. ఇది మనం ప్రతి ఏడాది ఎదుర్కొంటున్నటువంటి సమస్య లెక్చరర్ స్టూడెంటు రేషియో 1 60 కి మినిమయిజ్ చేయక పోతే ఇది ఒక సంత క్రింద ఉంటుందే కాని కాలేజి అనేటట్లు ఉండదు మ్యూజిక్, డాన్సు కాలేజస్‌ని టెక్నికల్ ఎడ్యుకేషన్ నుండి తీసుకువచ్చి ఆ కాలేజీలను హైస్కూల్సుగా రివర్టు చేసి డైరెక్టర్ ఆఫ్ హైస్కూల్స్ ఎడ్యుకేషన్ క్రిందికి తీసుకువచ్చారు ఇది చాల విచార కరమయిన విషయం అట్లా కాక వాటిని కాలేజస్‌గానే ఉంచాలని మనవి చేస్తున్నాను అట్లా చేయతపోతే మనకు రావలసినటువంటి ఫలితాలను కోల్పోతాము సంగీతంలో ఉండేటటువంటి టేలెంట్స్ కూడా చెడిపోతుంది.

Smt T E S Ananda Bai (Gannavaram):-Mr Speaker, Sir It is an open fact that the present system of education has failed to cater to the needs of the present society primary education remains poor qualitatively and quantitatively. Secondary education is in a state of suspended animation and higher education is well expanded more than what we need.

We have to standardise the present primary education and also extend it We have already pledged some 25 years back that we will have compulsory universal free education and also compulsory primary education but we are not able to redeem the pledge It is high time for strengthening the prim ry education. We should have a broad outlook and also we should have adequate funds so that all the untouched areas should be touched and also adequate furniture and building must be supplied in the Villages for the primary schools Then only we will expect some sort of results in the years to come

In expanding the education, we must concentrate on the curriculum Curriculum is very important for the means of education. It should fullfil the objects of education, i e secularism, socialism and democracy Without these objects we cannot have a proper education. In the primary level a broad based structure should be built up.

I have to bring to the notice of the hon Minister that we have failed in the past in providing moral education It is a very important thing Because we have failed to provide moral education in the education subjects we have failed to produce good citizens who are the only hope of progress and who will carry the country forward in a better and prospective way That is why this has to be given an important position in the syllabus In the secondary education there should be more elective subjects which should be taken up by the students and they should not be imposed by the curriculum that we give If the students themselves elect the electives, they will have an urge to study with interest, there by vocationalising their studies That is very important We should also have schools for sports These we have to set up, as we have schools in Kerala because we have failed to produce State players as are required by our State I lay emhasis on promthin good healthy conditions in schools for the handicapped. These schools are very few so much so we must take care of these schools and provide adequate funds and also train teachers for these schools With these remarks, I conclude

11-40 a.m. శ్రీ కె. వి కిషన్ రావు (లక్సెట్టిపేట)·—అధ్యక్షా, విద్యాశాఖ పద్దులను బలపరుస్తున్నాను. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చాలమంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనారని చెబుతున్నారు కాని ప్రైమరీ ఎడ్యుకేషన్, హైస్కూల్ ఎడ్యుకేషన్ విషయము ఆలోచించినపుడు అక్కడ ఎటువంటి స్టాండర్డ్ వుంది? ఏ స్కూలులో ఎంతమంది పాస్ అయినారు, మనము ఏ స్థితిలో వున్నామనేది తెలుస్తుంది. స్టాండర్డ్స్ ఇంప్రూవ్ చేయనంతవరకు చెప్పే బోధనవల్ల లాభము కల్గదు ప్రైమరీ ఎడ్యుకేషన్ చూడండి. గ్రామాలలో బడులు పెట్టడానికి భవనాలు లేవు సరికదా గుడిసెలు కూడ లేవు పంతుళ్ళకు నివాస గృహాలు లేవు ఈ రెండూ కలుగ చేయకుండా వారు ఎట్లా విద్యాభ్యాసము గరిప గలరనేది ఆలోచించాలి. ఇవేమీ ఆలోచన చేయకుండా రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాము చాలా బాగా వున్నాయి. మంచి ఫలితాలు వచ్చాయి అంటే లాభము లేదు. పరిషత్తు స్కూల్స్‌లో విద్యాభ్యాసము సరిగా యివ్వలేకుండా వున్నామని ఒప్పుకొంటున్నపుడు వాటిని ప్రైవేటు మేనేజిమెంట్‌కి ఎందుకుఅప్పగించకూడదు? మందమర్రిలోని జిల్లాపరిషత్తు హైస్కూలులో 1000 మంది పిల్లలు వున్నారు కూర్చొనడానికి పిల్లలకు స్థలము లేదు పంతుళ్లు లేరు సింగరేణి కాలరీస్ వారు ఈ స్కూలును తీసుకోవాలని ఇదివరకే చెప్పాము. కాని వారు ఎందుకు తీసుకోనడములేదో మాకు తెలియదు మనము స్కూలును సరిగా నడపలేము. సరియైన పంతుళ్ళను యివ్వలేము. సరియైన భవనాలను కట్టలేము. మైనింగ్ ఏరియాస్‌లోకి స్కూల్సుని కాలరీస్ మేనేజిమెంటుకి అప్పగించడము అవసరమని మనవిచేస్తున్నాను. మా లక్సెట్టి పేటలో ఒక స్కూల్ అప్‌గ్రేడ్ చేశారు. పోయిన సంవత్సరం చాల చోట్ల జరిగింది. చర్య తీసుకుంటునా

మన్నారు. పోయిన సంవత్సరం జరిగితే ఈ సంవత్సరం జి.ఓ. యిస్తే దానికి ఎట్లా వర్తిస్తుంది? 8 వ తరగతి ఓపెన్ చేసిన పిల్లకు చదువు చెప్పిన తరువాత ఇప్పుడు జి ఓ యిస్తే ఆ పిల్లల గతి ఏమి కావాలి? రెండు వేల రూపాయలు నిర్బంధము లేకుండా పోయిన సంవత్సరం కట్టినపుడు గత సంవత్సరం నుంచి ఎందుకు అమలుచేయకూడదు? మన రాష్ట్రములోని 16 తాలూకా కేంద్రాలలో జూనియర్ కాలేజీలు లేవు. అదిలాబాదులోని 6 తాలూకా కేంద్రాలలో జూనియర్ కాలేజీలు లేవు ఈ సంవత్సరం అయినా ప్రభుత్వము పరిశీలించి లక్సెట్టిపేటలో జూనియర్ కాలేజిని ఏర్పాటు చేయడానికి చేర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి — అధ్యక్షా, గవర్నమెంటును కంగ్రాచ్యులేట్ చేయాలి. ఎకమికల్లీ బేక్‌వర్డ్ క్లాసెస్ వారికి ఇంటర్మీడియట్ వరకు ఫీ కన్సెషన్ యివ్వాలని విమెన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ కౌన్సిల్ పంపిన తీర్మానమును ఒప్పుకొని కన్సెషన్ యిచ్చినందుకు ప్రభుత్వమును అభినందిస్తున్నాను. చాలా సంతోషము కృష్ణారావుగారు రూ 158,92,95 000 ల విద్యాశాఖ పద్దును మనముందు పెట్టారు But I feel that the performance of the Education Department is not at all satisfactory because of the top heavy expenditure and establishment and administration with a bureaucratic bent of mind కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము కాని విద్య విషయములో వెనుకపడి వున్నామ ది అందరికి తెలుసు. 1969 లో పి. వి. నరసింహారావుగారు విద్యామంత్రిగా వున్నపుడు డ్రాఫ్టు బిల్ ఆన్ ఎడ్యుకేషన్ తయారయినది అది ఏమైనదో ఈ మంత్రిగారు చెప్పాలి అని మనవి చేస్తున్నాను ప్రైమరీ ఎడ్యుకేషన్. We have failed to provide compulsory primary education to children both in urban and rural areas although it is a directive principle under the Constitution that we should provide compulsory primary education. దీనివిషయములో మంత్రిగారు గట్టి చర్యలు తీసుకోవాలి. ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయములో సిటిలోనే గాకుండా జిల్లాలలో కూడా ఏమీ ప్రోగ్రెస్ లేదు. వయోజన విద్య విషయములో కూడా ప్రోగ్రెస్ ప్రభుత్వం 30 సం. లుగా రాజ్యము చేస్తున్నది వయోజనులకు విద్యను అందించలేకపోయారు ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌ని కంపల్సరీ చేసి ఏదో 100రూపాయలు యిచ్చినట్లు వయోజన విద్య విషయములో కూడా ఏదో స్టయిపెండ్ యిస్తే వయోజనులు చదువుకోవడానికి ముందుకు వస్తారు. విద్యామంత్రిగారు, విద్యాశాఖ అధికారులు కాని జిల్లాల్లో స్కూల్స్‌ని విజిట్ చేసినపుడు అక్కడ పిల్లల తలిదండ్రులను సమావేశపరిచి అక్కడ ఇంకా స్కూల్స్ అవసరము వుంటే ఓపెన్ చేయాలి వారి కష్ట సుఖాలను విచారించాలి. జోనల్ సిస్టమ్ పెట్టారు. ఒక చోట పుట్టి అక్కడే చదువుకొన్న వారిని అదే స్థలములో వుంచకుండా వేరే చోట్లకు పంపుతున్నారు. అట్లా కాకుండా ఎక్కడవారిని అక్కడే వేయాలి. ఫామిలీ ప్లానింగ్, రెవెన్యూ కలెక్షన్స్, సెన్సస్

తయారుచేయడము వంటి పనులన్నీ వీరిచేత చేయిస్తారు. టీచర్లకు జోనలు సిస్టమ్ చాలా బాధాకరంగా వుంది.

Several teachers are being transferred from a particular zone to some other zone against rules and regulations

The Chief Minister has promised to provide junior colleges and degree colleges for women in the districts where they are not available This assurance he has given during the last year's budget discussion It was also the International year for Women The following districts do not have junior colleges for girls —

Srikakulam, Nizamabad. East Godavary, Adilabad, Anantapur, Medak

Ths following districts do not have degree colleges —

Mahabubnagar, Adilabad, Nalgonda, Guntur

In all the district headquarters there should be women's hostels, ఎగ్జామినేషను రిజల్ట్సు. ఇంటరుమీడియట్, 7వ క్లాస్, 7వ క్లాస్ ఫెయిలు అయిన పిల్లలకు కొన్ని మార్కులు కలపడానికి ఒప్పుకున్నారు ఇంటరుమీడియట్ ఫెయిల్డు స్టూడెంట్స్‌కి 5 మార్కులు కలిపారు 10 మార్కులు కలిపితే బాగుండేది

There are only four girls polytechnics in the State Two are Government at Kakinada and Guntur and two are private at Hyderabad and Tirupati. Government should have more polytechnics in the State

In the twin cities of Hyderabad and Secunderabad private schools mostly missionary convent schools are not maintaining the teacher-pupil ratio, particularly in St. Anns

(Bell)

11-50 a m శ్రీ జి. కోటయ్య .—అధ్యక్షా, విద్యాశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును నేను బలపరుస్తున్నాను, విద్యాశాఖ చాల ప్రధానమైనది. ప్రజల అజ్ఞానాన్ని పారద్రోలి విజ్ఞానాన్ని కల్గించటానికి ఏర్పడినది ఈ శాఖ ఈనాడు విద్యను పూర్తిచేసి, సర్టిఫికెట్స్ తీసుకుని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్‌లో రిజిష్టరు చేసుకున్న వారి సంఖ్య చూస్తే విద్యాశాఖకు విద్యావంతులను నిరుద్యోగులుగా మార్చే శాఖ అని నిర్వచించవలసివుంటుందని భావిస్తున్నాను, మన రాష్ట్రంలో ఈ సంవత్సరం లెక్కలు చూస్తే హైస్కూలు చదువు పూర్తి చేసుకుని సర్టిఫికెట్స్ పొందినవారు 82 వేల మంది వున్నారు; ఇంటర్‌మీడియట్ పాస్ అయినవారు 37 వేల మంది విద్యార్థులు వున్నారు, అలాగే డిగ్రి కాలేజీల నుండి వచ్చినవారు ఎంతమందిని చూస్తే మన రాష్ట్రంలో 237 డిగ్రీ కాలేజీలు వున్నాయి, ఒక్కొక్క కాలేజి నుండి వందమందిని లెక్కవేసినా వారు 23,700 మంది వున్నారు. మొత్తం ఒక లక్షా 43 వేల మంది చదువులు పూర్తిచేసి ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆఫీసులో రిజిష్టరు చేసుకుంటున్నారు, అలా రిజిష్టరు చేసుకున్నవారు ఇప్పటికి 9 లక్షల మంది వున్నారు, పదవ తరగతి చదివిన వెంటనే డిగ్రి చదువులు కాకుండా టెక్నికల్ సైడ్ వెళ్లేట్లుగా ప్రోత్సహించేటట్లుగా చేస్తే వెల్డర్స్‌గా, ఫిట్టర్స్‌గా, కార్పెంటర్సుగా

తయారుచేస్తే వృత్తులు చేసుకుని బ్రతుకుతారు, వారు ఉద్యోగం అడగరు, వారి కాళ్ళమీద వారు నిలబడటానికి అవకాశం వుంటుంది కనుక డిగ్రి కాలేజీలను ప్రోత్సహించే బదులు టెక్నికల్ సైడ్ పాలిటెక్నిక్స్‌ను, ఐ టి ఐ లను ఎక్కువగా ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను ఇదివరకు వున్న హైయ్యర్ గ్రేడ్ ట్రయినింగ్‌ను తీసివేశారు. సెకండరి గ్రేడ్ పాస్ అయిన వారిని పోస్టులలో వేస్తున్నారు ముందుగా హైయ్యర్ గ్రేడ్ పాస్ అయి వుద్యోగాలు దొరకని వారిని ఎబ్‌జార్బ్ చేసి తరువాత సెకండరి గ్రేడ్ వారిని ఎప్పాయింట్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎస్. వెంకటరత్నం నాయుడు (రాపూర్) —అధ్యక్షా, విద్యాశాఖమంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండును పూర్తిగా బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను ఈ పద్దు క్రింద కేటాయింపులను సంవత్సర సంవత్సరానికి పెంచుకుంటున్నాము కాని విద్యాభివృద్ధి ఎంత జరుగుతున్నదో పరిశీలించవలసి వుంది ఇప్పటికి 7 వేల గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు లేవు ఇవి చాలా శోచనీయము, గ్రామాలలో వుండే పిల్లలకు విద్యావకాశములు లేవు సాధారణంగా గుడిసెలు వున్న చోట స్కూల్స్ పెట్టే అవకాశం లేకపోయినా స్థిరనివాసం వున్న చోట్ల జనాభా ప్రాతిపదిక మీద కాకుండా ప్రతిచోట ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను, ప్రాథమిక పాఠశాలల ప్రారంభోత్సవాలు 1959-1964 సంవత్సరాల మధ్య వున్నట్లుగా ఇప్పుడు వుండటం లేదు ఇటీవల ఏ మంత్రి ప్రారంభోత్సవాలు చేయడం లేదు ఆ అయిదు సంవత్సరాలలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు వున్న స్కూల్స్ సక్రమంగా పనిచేయాలి. ప్రాథమిక పాఠశాలలో స్ట్రెంగ్త్ తగ్గిపోతున్నది, దానికి కారణం నాకు తెలిసినంతవరకూ మధ్యాహ్న భోజనం ఆపివేయటమే. గత సంవత్సరం హరిజన పాఠశాలలు ప్రారంభించారు కాని అక్కడా ప్రోత్సాహం లేదు, కనుక వెనుక వున్నట్లుగా మధ్యాహ్న భోజన వసతి కల్గించాలని కోరుతున్నాను. వారికి ఉచితంగా పుస్తకాలు, యూనిఫారమ్ ఇవ్వాలి విద్యకు ప్రాథమిక విద్యయే పునాది, కనుక ఇది గట్టిగా లేకపోతే ఎంత ఎత్తు భవనంపైన కట్టినా కూలిపోతుంది ఈనాడు మనలో ఐ.ఎ ఎస్., ఐ.పి ఎస్. వారు తక్కువగా వస్తున్నారంటే కారణం ప్రాథమిక విద్యలోవున్న లోపమే అని మనవి చేస్తున్నాను. రెసిడెన్షియల్ స్కూలులో నూటికి నూటిమంది పాస్ అయినారన్నారు. అక్కడవున్న పద్ధతులే అన్ని స్కూల్స్‌లో ప్రవేశపెట్టాలి ప్రాథమిక విద్యకు సంబంధించి స్కూలు భవనాలు లేవు ఒక వేళ భవనాలువున్నా ఉపకరణలు, పలకలు, బ్లాక్ బోర్డు కూడా లేని స్కూల్స్ వున్నాయి. అప్పర్ ప్రయిమరీ స్కూల్సు ఎక్కువ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. గ్రంథాలయాలు 1959 నుండి 1964 వరకూ బాగా పని చేశాయి. పంచాయితి బోర్డులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చేవారు పంచాయితీలు పాడిపంటలు, ఆంధ్రప్రదేశ్, వార్తా పత్రికలు తెప్పించేవి పంచాయితీలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ట్రెజరీస్‌నుండి త్వరగా ముట్టేట్లు చూసి కనీసం పై పత్రికలన్నా తెప్పించుకొనే అవకాశం కలుగ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) —అధ్యక్షా, ప్రధానంగా మన రాష్ట్రంలో గేమ్స్ అండ్ స్పోర్ట్సుకు మంచి రెస్పాన్సు వస్తున్నది. ఈ మధ్య జరిగిన ఆల్ ఇండియా స్పోర్ట్సులో మన రాష్ట్రంనుండి వెళ్ళినవారు ఎన్నిటిలోనో గెలుపొందారు బాయిస్‌లో నలుగురు విన్నర్సుగానూ, ఇద్దరు రన్నర్సుగానూ ఆడపిల్లలలో ఇద్దరు రన్నర్సుగానూ వచ్చారు ఇది గొప్ప పికప్ అని భావిస్తున్నాను జిల్లాలలో కాని, గ్రామాలలో కానీ కోచింగ్ ఇచ్చేవారు వుండాలి. మనకు వున్న 84 మంది కోచర్సు సరిపోయే పరిస్థితి లేదు. నేను పది రోజుల క్రితం నా జిల్లాకు వేళ్ళాను. ఆ జిల్లాలోని వివిధ స్పోర్ట్సు ఎసోసియేషన్సుతో
12-00 Noon మాట్లాడినప్పుడు వారినుండి ట్రెమన్డస్ రెస్పాన్స్ వచ్చింది. ఇంకా సుమారు 120 మంది టీచర్సు కావాలని కోరుతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు స్పోర్ట్సు కౌన్సిలుకు మనము యిచ్చేటటువంటి ఫైనాన్షియల్ ఎడ్ 19 లక్షల 99 వేలు మాత్రం వుంది. ప్రతి బ్లాకుకు వేయి రూపాయలు యిస్తున్నాం డిస్ట్రిక్టు స్పోర్ట్సు కౌన్సిలకు 25 వేలు యిస్తున్నాం. పంచాయతికి 50 రూపాయలు, సమితికి 250 రూపాయలు జిల్లా పరిషత్తుకు 500 రూపాయలు యివ్వమని చెప్పాము ఒక సంవత్సరం యిచ్చారు యిప్పుడు అది యివ్వడంలేదు. కనీసం పంచాయతికి ఏంద, సమితికి వేయి. జిల్లా పరిషత్తుకు 5 వేలు యిస్తే ఆ జిల్లాలో స్పోర్ట్సు కొరకు ఖర్చు పెట్టడానికి వీలుంటుంది మన బడ్జెటు చాలా తక్కువ. మహారాష్ట్రలో రు. 40 లక్షలు ఖర్చు పెడుతున్నారు. పంజాబులో రు. 60 లక్షలు ఖర్చు పెడుతున్నారు, మన రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్సు కౌన్సిల్‌కు రు 50 లక్షలు అయినా పెట్టకుంటే ఒక్కొక్క డిస్ట్రిక్టులో లక్ష రూపాయలు అయినా ఖర్చు పెట్టకుంటే కష్టం. అందుకని రు 50 లక్షలు ఎలాట్ చేయాలని కోరుతున్నాను రాష్ట్రములోని 6 స్టేడియమ్స్‌లో సికింద్రాబాదులో రెండు వున్నవి, నాల్గింటికి బిల్డింగ్సు కట్టవలసి వున్నది. కేవలం 25 వేలు యిస్తున్నాం. పోతే మనకు యింటర్నేషనల్ స్టాండర్డులో స్విమ్మింగ్ పూల్ లేదు, హైదరాబాద్‌లో పది లక్షల రూపాయలు పెట్టి కట్టాలి, కోస్టల్ డిస్ట్రిక్ట్సులో శ్రీకాకుళం, కాకినాడల్లో రెండు మంచి ప్లాట్సు తీసుకొని స్టేడియమ్స్ కట్టాలని చెబుతున్నాను. సికింద్రాబాదులో ఒక మల్టిపర్పస్ ప్రాజక్టు కట్టాలనుకున్నాం, ఫౌండేషన్సు వేశాము, స్టేటు గవర్నమెంటు స్పెషల్ చేయాలని కోరుతున్నాను, స్పోర్ట్సుమెన్‌కు జాబ్స్‌లో 5 పర్సంటు రిజర్వేషను అన్నారు కాని అది స్ట్రిక్టుగా అమలు చేయడం లేదు. అది అమలు చేయాలి, ఎడ్యుకేషను మంత్రిగారు ప్రైమరీ ఎడ్యుకేషను విషయములో నిరాశ నిస్పృహలను తెలియజేశారు. కారణం, ఆర్థిక యిబ్బందులు అన్నారు,

Where we have not been able to reach our goal-because of the economic conditions of the people, they are not able to get their children admitted in the schools even though there are number of facilities provided by the Government విజమే బాగా వెనుకబడినటువంటి వారు, హరిజనులు గాని గిరిజనులు గాని పది సంవత్సరాలు వచ్చిన మగపిల్లలను, ఎక్కడైనా పెడితే పది రూపాయలు వస్తాయనే భావముతో, పాలేర్లుగా పెడుతున్నారు. ప్రభుత్వం ప్రైమరీ ఎడ్యుకేషనును

కంపల్సరీ మేండేటరీ చేస్తే తప్ప లాభము లేదు. మెంటల్ యాటిట్యూడ్ మారాలంటే కోస్టల్ పీపుల్‌కు మాండేటరీ చేస్తే తప్ప లాభం లేదు, రెసిడెన్షియల్ స్కూల్స్ చాలా బాగున్నవి ప్రతి జిల్లాలో ఒక రెసిడెన్షియల్ స్కూలు పెట్టాలి ముఖ్యంగా ఎస్ సి బి సి. ఎస్ టి లకు చెందిన విద్యార్థుల కొరకు పెట్టాలి, హిందీ కంపల్సరీగా నేర్పిస్తున్నాం, కాని హిందీ టీచర్సు ఎడిక్వేట్‌గా లేరు నేషనలు సర్వీసు స్కీమ్సుకు సంబంధించి 6 లక్షలు యిచ్చారు, దానిలో సైన్స్ ఆఫ్ డెడికేషను, నేషనలు స్పిరిట్ బాగా కల్టివేట్ చేయడానికి వుంది, పోతే ఎన్.సి.సి.కి సంబంధించి జాబ్ రిజర్వేషను ప్రామిస్ చేశారు, కాని అమలు చేయడం లేదు, అమలు చేయాలి, టీచర్సు ట్రాన్స్‌ఫరు విషయములో వున్న జి ఓ క్యాన్సిల్ చేయాలి. ఆఖరు విషయం, నాన్ టీచింగు స్టాఫ్ విషయంలో లార్జ్‌స్కేల్ డిస్క్రిమినేషను వుంది, ఒకే యినిస్టిట్యూషనులో పని చేసేప్పుడు సేమ్ క్వాలిఫికేషన్సు వున్నా డిఫరెంటు ట్రీట్‌మెంటు వుండటం వల్ల హార్ట్ బర్నింగ్‌గా వుంటుంది ఆ ఎనామలీని రెక్టిఫై చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె నరసయ్య (పాలకొండ) —అధ్యక్షా, గౌరవనీయ విద్యాశాఖమంత్రి గారు సమర్పించిన డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను పూజ్యులు వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత అన్ని రంగాలలో మనము చెప్పుకోదగిన అభ్యున్నతిని పొందగలిగామనేది నగ్న సత్యం విద్యా విషయములో కూడ మన ఆంధ్రప్రదేశ్ కే పరిమితం గాకుండా ప్రపంచానికి చాటడం జరిగింది. అటు ముఖ్యమంత్రిగారు యిటు విద్యాశాఖ మంత్రిగారు ప్రపంచ చరిత్ర పురుషులుగా పరిగణించబడ్డారు, నాగార్జున, కాకతీయ రెండు విశ్వవిద్యాలయాలు రావడమేగాకుండా శ్రీకాకుళం, నూజివీడు, కర్నూలు, అనంతపురం, కాకినాడలలో పి జి సెంటర్సును అమలు జరుపుతున్నారు ముఖ్యమంత్రిగారు, విద్యామంత్రిగారు శ్రద్ధ తీసుకోవలసిన విషయం, యు జి సి. వారి ఆమోదం లేదు వారు డిఫర్ అవుతున్నటు కనిపిస్తున్నది ఉత్తరాదిలో ప్రతి చోట పి జి సెంటరు వుంటే ఆంధ్ర ప్రదేశ్ గురించి ఊగిసలాటగా వున్నారంటే విచారకరము సవతి తల్లి ప్రేమలాగ కనబడుతున్నది ముఖ్యమంత్రిగారు, విద్యామంత్రిగారు వెంటనే కేంద్ర విద్యామంత్రిగారికి తెలియజేసి 5 పి జి సెంటర్సు అవసరాన్ని గురించి నొక్కి చెప్పి అంగీకరింపజేయవలసిన అవసరము వుంది ఆంధ్ర ప్రదేశ్ మొత్తంగా చూస్తే చాలా చక్కగా వుంది అయితే కోస్టల్ ఆంధ్రాతో విశాఖపట్నం శ్రీకాకుళమును పోల్చి చూసినప్పుడు అమెరికా దేశములో ఆఫ్రికా దేశస్థులాగా పరిగణించబడుతున్నారేమోననిపిస్తుంది తూర్పు గోదావరి జిల్లాతో ఆ రెండు జిల్లాలను పోల్చి చూసినప్పుడు విద్యలోనైతేనేమి, ఆర్థికంగా అయితేనేమి చాలా వెనుకబడి వున్నవి. అందుకని శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలకు పూర్తి అవకాశాలు కల్పించవలసిన అవసరం వుంది శ్రీకాకుళం, టెక్కలిలో తప్ప యీనాటివరకు ఎక్కడ కూడా డిగ్రీ కాలేజీలు శ్రీకాకుళం జిల్లాలో లేవు. ధాతృత్వముతో కొంత మంది యితర రాష్ట్రాలవారు వచ్చి ప్రైవేటు కాలేజీలను ఓపెన్ చేయడం జరిగింది, స్వంతంగా శ్రీకాకుళం జిల్లావారు ఓపెను చేసుకునే అవకాశం లేకపోయింది. పాలకొండ, యిచ్చాపురములలోనైనా డిగ్రీ కాలేజీలు

ఏర్పాటు చేయాలి పోతే 6 నుండి 11 సంవత్సరాల వయిసు గలవారికి అందరికి ప్రైమరి ఎడ్యుకేషను యివ్వాలి ఎలమెంటరీ స్కూల్స్‌కు కొరత వుండకూడదు వీకర్ సెక్షన్స్--ముఖ్యంగా ట్రయిబల్స్, షెడూల్డ్ కాస్ట్స మరి ఫిషర్‌మెన్ జీవనపరిస్థితులు బాగా లేవు 6 నుండి 11 సంవత్సరాల వయస్సు గల వారి పిల్లలను ఏదో పనికి నియోగిస్తారు వాడు ముందుకు రావాలంటే వారికి ఒకటవ తరగతి నుండియే రెండు రూపాయిలు లేక ఎంతో కొంత డబ్బును స్కాలర్‌షిపు రూపములో యిస్తే, వారిని స్కూల్‌కు పంపించడానికి వారి తల్లిదండ్రులకు ఉత్సాహంగా వుంటుంది.

12-10 p m శ్రీ ఆర్ శీతారామయ్య (కమలాపురం) —అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సును చాలా ఉత్సాహంగా బలపరుస్తున్నాను. మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత మన ఆంధ్రప్రదేశ్‌లో ఈ పద్దుకు ఇంత పెద్ద మొత్తాన్ని ఎప్పుడూ ప్రవేశపెట్టలేదు ఈనాడు ఇంత పెద్ద మొత్తాన్ని ప్రవేశపెట్టినందుకు విద్యాశాఖామాత్యులను, విద్యాశాఖాధికారులను అభినందిస్తున్నాను, కడప జిల్లా విద్యా విషయంలో చాలా వెనుకబడి ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కడపలో పి జి. కోర్సులు ప్రారంభించడానికి ప్రభుత్వం అంగీకరించినందుకు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి హృదయపూర్వక అభివందనములు తెలుపుతున్నాను మారుమూల గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలకు చాలాచోట్ల బిల్డింగ్సు లేవు, అక్కడ టీచర్సుకు సరైన వసతి లేనందువల్ల టీచర్స్ అక్కడ కాపురం ఉండి సక్రమంగా ఆ స్కూల్సును నడిపేదానికి అవకాశం లేకుండా ఉంటున్నది, అందుచేత అటువంటి మారుమూల గ్రామాలలో స్కూలు బిల్డింగ్స్, స్కూలు టీచర్సుకు కావలసిన వసతులు ఏర్పాటు చేయడం చాలా అవసరమనీ మనవిచేస్తున్నాను పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, పౌష్టికాహారం ఇచ్చుటకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకున్నది. దానిలో ప్రభుత్వం ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకొని వారు ఎక్కువగా చదువుకొనుటకు అవకాశాలు కలుగజేయాలని కోరుతున్నాను ఇప్పుడు కడపలో రామకృష్ణా జూనియర్ కాలేజీ ఉంది, దానిని అప్‌గ్రేడ్ చేసి డిగ్రీ కాలేజీగా చేయాలని ఆ కాలేజీని నడుపుతున్నవారు కోరుతున్నారు. బిల్డింగు కూడా సిద్ధంగా ఉంది. కావలసిన అరేంజిమెంట్సు చేసుకోవడానికి వారు సిద్ధంగా ఉన్నారు పోయిన సంవత్సరం కూడా వారు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. అక్కడ ఒక డిగ్రీ కాలేజి ఉంది, అడ్మిషన్సుకు చాలా ఎక్కువ అప్లికేషనులు రావడంవల్ల చాలా కష్టంగా ఉంది కాబట్టి దానిని అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నాను. ప్రొద్దుటూరులో ఒక సంగీత కళాశాల కావాలని పోయిన సంవత్సరం ఘట్టం శ్రీరామమూర్తిగారు అక్కడికి వచ్చినప్పుడు విన్నవించుకున్నాము. అవసరమైన డబ్బు కూడా కడతామని విన్నవించుకున్నాము అప్పుడు వారు అంగీకరించారు. ఇప్పుడు అది విద్యాశాఖ క్రిందకు వచ్చింది. ఇప్పుడు 50 వేల రు.లు చల్లా పుల్లన్న గుప్త అనేవారు దానం చేయడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ప్రొద్దుటూరులో సంగీత కళాశాల

శాలను నెలకొల్పాలని కోరుతున్నాను కమలాపురం తాలూకాలో ఈరువు రాయిపల్లి అనే గ్రామంలో ఒక జూనియర్ కాలేజీని ప్రారంభించి నాలుగు సంవత్సరాలు అయింది. అది చాలా చిన్న గ్రామము ఆ కాలేజీని ఒక ఉపాధ్యాయుడు నడుపుతున్నాడు మొన్న మార్చిలో గవర్నమెంటు 20 వేల రు.లు ఎయిడ్ యిచ్చింది. ఆ తాలూకాలో అది ఒక్కటేఉంది మరొక జూనియర్ కాలేజీలేదు కాబట్టి ఆ జూనియర్ కాలేజీకి ప్రభుత్వం ప్రోత్సాహం ఇచ్చి దానికి తగినంత ఎయిడ్ ఇప్పుడు ఇవ్వాలని కోరుతున్నాను ప్రొద్దుటూరులో అన్ ఎంప్లాయిడు పోస్ట్ గ్రాడ్యుయేట్సుకు ఒక జూనియర్ కాలేజి ఇస్తామని అంగీకరించారు ఈసందర్భములో ప్రత్యేకముగా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ విజయశిఖామణి (తిరుపతి) — అధ్యక్షా, విద్యాశాఖా మాత్యులు ప్రవేశపెట్టినా విద్యాపద్దుకు పూర్తి అసమ్మతిని తెలియ జేస్తున్నాను. వారి వద్దు మన హద్దులలో లేదు. 10-2-3-50 అధ్యక్షా ఈ 5 పండ్లు వాగుల్లోకి పోతున్నది. మిగిలినది సున్న దీని ప్లానర్సు, ఎకడమీషియన్సు, దీనిని తయారు చేసినవారి బ్రెయిన్ గుండు సున్న. 158.93 కోట్లతో ఈ బడ్జెటును ప్రతిపాదించారు. అందులో 90 శాతము శాలరీసుకుపోతే మిగిలిన 10శాతము డెవలప్‌మెంటల్ యాక్టివిటీసుకు. ఈ ప్లాను ఎలోకేషను ఏమిటి? దీని వ్యవహారము ఏమిటి అనేది మనము ఆలోచించాలి దీనిలో బ్యాక్‌వర్డు సెక్షనుకు 20 లక్షలు ఇచ్చారు. దీనికి మార్కులు అరసున్న. Is is said that education must be linked with rural progress అనేది మనసిద్ధాంతం. దీనికి 1 1/4 సున్న. Professor Riched Jolly. characterised four unfortunate feature of education in developing countries as follows — (1) Largely irrelevant curriculam, (2) Numerical expansion, (3) Highly low on the Job training, and (4) High cost and poor progress వారు ఈ పద్ధతిలో కాలిక్యులేట్ చేసారు. పిల్లలకు విద్యాభ్యాసము కలుగ జేయలేని ప్రభుత్వము, పిల్లలకు డిసిప్లెయిన్ నేర్పలేని ప్రభుత్వము, ఈవిద్యా సంస్థలు అన్న లేబరేటరీస్‌లో పిల్లల యొక్క మనసుల మీద ఎక్స్‌పరిమెంటు చేసె ప్రభుత్వము తమ పూర్తి నిస్సహాయతను, అసమర్థతను ఈవిద్యా విధానములో వ్యక్తపరిచినందుకు పదవులోను, అధికారములోను ఉండే హక్కును కూడా మోరల్‌గా కోల్పోయిందని చెప్పడానికి నేను సందేహించడం లేదు. ఇన్‌ఫేంటోప్ మీద తీసకొని వస్తున్నటువంటి ఈ ఎక్స్‌పరిమెంట్సు ఒక్క జనరేషనుకే కాకుండా మరొక జనరేషనుకు కూడా అది ఎఫెక్టు అవుతుందని మన ప్లానర్సు, ఎకడమీషియన్సు గుర్తించ లేదు ఈవిద్యా విధానము త్రిలాంగ్వేజీ ఫారములా అన్నది ఒక లాంగ్వేజీ ఫారములకు వచ్చి ఎక్కడకు పోయి ఆగుతుంది అనేది అర్థము కాకుండా ఉంది. యూనివర్సిటీసు కాని, విద్యా సంస్థలు కాని, విద్యాలయాలు కాని they are temples of higher learning and treasure homes of knowledge అన్నారు. విశ్వవిద్యాలయాలు కాని, విజ్ఞాన మందిరాలు కాని, నాలెడ్జిని

సంపాదించడానికి ఒక బ్యారేజి మాత్రమే అని గుర్తించుకోవాలి. నాలెడ్జి ఈజ్ సమ్‌థింగ్ డిఫరెన్సు శాస్త్రజ్ఞులు కాని, రాధాకృష్ణన్ లాంటి తత్వవేత్తలు కాని కవీంద్రునిలాంటి రవీంద్రుడు కాని ఎంతో మంది ఉన్నారు. శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారిలాంటి మంత్రులను మనము ప్రొడెక్టు చేయాలి అంటే కావలసినది యూనివర్శిటీ కాదు Knowledge is something different. It cannot be imparted with in the four walls.

శ్రీ ఎమ్. వి కృష్ణారావు — శ్రీ విజయశిఖామణిలాంటివారు కాని

శ్రీ విజయశిఖామణి :— విజ్ఞానము నాలుగు గోడలమధ్య దొరికేది కాదు. నాలుగు గోడల మధ్యనలిగి ఉపాధ్యాయుల కనుసన్నలలో విద్యార్థి నేర్చుకుంచే విద్యాభ్యాసము కానేకాదు అందులో దొరకేది విజ్ఞానముకాదు. పుస్తకాలలో ఉన్నిది అసలు విజ్ఞానము కాదు స్త్రీలు తల్లులు అవుతారుకాని అందరు తల్లులు ఉపాధ్యాయులు కాలేరు. ఇనెఫెంట్సు మౌల్డుచేసే ఆ తల్లులకు ఏ విధమయిన విద్యాభ్యాసను ఇస్తున్నాము. తల్లులయొక్క ప్రభావము పిల్లమీద ఉంటుంది అందుచేత ఒక ఉమెన్స్ యూనివర్శిటీని పెట్టి వారిని ప్రోత్సహించాలని మనవి చేస్తున్నాను. ఆ ఉమెన్సుకు మంచి ప్రోడక్టు ఇవ్వడము గురించి ఆలోచించాలి. మాన్ పవర్, బ్రెయిన్ పవర్ చాలా ముఖ్యమైనవి. మనకు మాన్ పవర్ ఉంది. కాని బ్రెయిన్ పవర్—ఇక్కడ కూడా లేదు. దానిని గురించి ఆలోచించండి. బ్రెయిన్ పవరును ఏ పద్ధతిలో మీరు అభివృద్ధి చేస్తారో ఆలోచించండి. బ్రెయిన్ సర్జరీచేసి అందులో పెడతారేమో నాకు అర్థం కాదు. మనం ఎందులో ల్యాక్ అయ్యామని ఆలోచించాలి. దేశం మొత్తంమీద ఉమెన్ ఎడ్యుకేషను 28 శాతం ఉంది. దీనిని ఇంప్రూవ్ చేయాలి. We are experimenting with education in the laboratory on infant's brain. Impression, expression Communication in infant are requires care to mould the brain, ఇన్‌ఫాంటు ఏజిలో చేయడం చాలా అవసరం. మనం రోజరీ కాన్‌వెంటు లేక మరొక కాన్వెంటు చుట్టూ సీట్లకోసం తిరగడం తప్ప ఏ విధమయిన మార్పులు తీసుకొనిరావాలి. ఏరకంగా మలచుకోవాలనే ప్రణాళిక లేదు కాబట్టిదానిని గురించి ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను యూనిఫారం ఎకడమిక్ కాలెండరు ఇయర్ లేదు కంపల్సరీ అటెన్‌డెన్సు లేదు కంపల్సరీ ఎగ్జామినేషను లేదు. వొకేషనల్ కోర్సెస్‌ను మనం ఇంట్రడ్యూస్ చేయలేదు. Central recruitment for teachers is required. యూనివర్శిటీ గ్రాంట్సు కమీషను చైర్మన్ శ్రీ సతీష్ చంద్రగారి అబ్జర్వేషన్సు చాలా ఉన్నాయి. దానిని గురించి కూడా ఏమీ లేదు Internal assessment must be introduced and semes ter system must be introduced అన్నారు. మన కాలేజీలలోను, యూనివర్శిటీలలోను సెమిస్టర్ సిస్టం మొదలి ఇంట్రడ్యూస్ అంతేగాకుండా a radical chang in higher education, and national directions are required. దానినిగురించి ఆలోచన లేదు సెపరేట్ డైరక్టరేట్ ఫర్ ఉమెన్ వుండాలని నేను మొదటినుండి చెబుతున్నాను. దానిని గురించి ఏమి చేస్తున్నారో

తెలియదు. Ignorance and state of illiteracy prevails everywhere ఈ డిపార్టుమెంటులో ఎక్కువ ఉందనినా అభిప్రాయం మనం ఏ పద్ధతిలో విద్యా విధానం మలచుకొంటున్నాము అంటే, ill-fed, ill-clad, ill-sheltered ill-furnished, and ill-roofed. These all the ills in our education. ఇవన్నీ ఎడ్యుకేషనులో ఉన్నటువంటిలోపాలు పైన కప్పు ఉండదు. 16వ శతాబ్దం మొగలుల కాలం నాటి బిల్డింగో, లేక ఆదివాసులు నివశించే గుహలోనో మనం ఉంటున్నాము తప్ప ఈ నాటికి దానిని గురించి మనం ఆలోచించడంలేదు

Teacher as a mature, well-oriented, creative personality will be useful for socially productive purpose in children మరి ఉపాధ్యాయుల జీతాలు పెంచుచున్నాము తప్ప ఉపాధ్యాయుల ఎడల గౌరవం భక్తిభావము విద్యార్థులలా పెంపొందిచడానికి ఏవిధమైన ప్రణాళిక, ఆలోచన, మంత్రిగారి హృదయంలో ఉందో నాకు అర్థం కాలేదు. Then, Sir, the sktills-oriented minor teaching system may be developed. It is now in Stansford Univeraity, U S A ఈ స్కీం గరించి ఏమన్నా ఆలోచిస్తారా ? అసలు మన వాళ్ళకు తెలియదేమో, తెలుసుకుంటే మంచిది (Question Banks to pool the brains in one place must be in all institutions) అనేది నా ఉద్దేశ్యం. క్వశ్చన్ బేంక్సు ఎన్ని యూనివర్సిటీలో కాలేజిన్‌లో పెడుతున్నాము ? ఇంతవరకు క్వశ్చన్ మోడల్సు ఎలా ఉంటాయి. దాని ఆన్సర్సు ఎలా ఉంటాయి అనే ఆలోచన కూడా లేదు. క్వశ్చన్ బ్యాంక్సు ప్రతి కాలేజిలోనూ ప్రతి చోటా పెట్టవలసిన అవసరం ఉంది రాయలసీమ ప్రాంతంలోని పి జి. సెంటరును ఇంతవరకు యూనివర్సిటి చేయలేదు 75_77లో వరంగలును కాకతీయ యూనివర్సిటిగా చేశారు. 78తో అయినా దానిని యూనివర్సిటీ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. యూనిఫారం ఫర్ ఆల్ స్టూడెంట్సు అనేది మంత్రిగారు ప్రొద్దుటూరులో సెప్టెంబరు 14, 1976 లో ఒక స్టేటుమెంటు ఇచ్చారు. అధ్యాపకులకు, విద్యార్థులకు యూనిఫారు ప్రొవైడ్ చేస్తాను అది ఉంటే డిసిప్లిన్ పెరుగుతుంది అన్నారు. దానగురించి ఏమి ఆలోచన చేసారు కేశవులుగారు అక్కడేవుండి టెక్స్‌టయిల్ డిపార్టుమెంటులో వున్న అన్ని టెక్స్‌టయిల్సుకు ఫిక్సు చేస్తామన్నారు. దాని గురించి ఇంతవరకు ఏమీ చర్య తీసుకోలేదు. 15 పాయింట్స్ ప్రోగ్రాం ఫర్ హైయ్యర్ ఎడ్యుకేషన్ గురించే యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ సతీష్‌చంద్ర అధ్యక్షతన కొన్ని ప్రణాళికలు మనకు ఇచ్చింది. దానిలో ముఖ్యమైంది.

1. General Development of the Universities
2. General Development of Colleges and
3. Special Programme and research.)

అని చెప్పారు. దీనిగురించి ఏవిధమై ప్రణాళిక ఆలోచన మంత్రిగారు చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. స్పోర్ట్సు గురించే ఆలోచించినప్పుడు రామనాధ్ కృష్ణన్‌ను మనం ప్రొడ్యూస్ చేయలేదు. విజయ్‌ని గాని ఆనంద్‌ను గాని మనం ప్రొడ్యూస్ చేయలేక పోతున్నాము. ఎందుకు మనం ప్రొడ్యూస్ చేయలేక

పోతున్నాము అని స్పోర్ట్సు మంత్రిగారు చూడాలి వారు పరుగెత్త లేరు. కనీసం పరుగెత్తే వారినైనా పరుగెత్తిస్తే మంచిదనీ నేను భావిస్తున్నాను ఎన్.సి.సి. మనం డెవలప్ చేస్తున్నాము. స్త్రీలకు వ్యాయామం ఇచ్చి వాళ్లు చక్కని ఫిజిక్ డెవలప్ చేసేట్లు చూడాలి. ఒక ప్రపంచ సుందరిని మనం ప్రొడ్యూస్ చేయలేక పోతున్నాం కుకనీసంఒకమిస్ ఆంధ్రనుకూడా ప్రొడ్యూస్ చేయలేకపోతున్నాం ఎందుకు మన ఈ దురదృష్టకర పరిస్థితి ఏర్పడిందనేది అలోచించాలి. నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో పరిస్థితును చాలా గందరగోళంగా ఉన్నాయి ఒకటిన్నర సంవత్సరాలుగా అక్కడ లెక్చరర్స్ లేరు ఫొటోగ్రఫి డిపార్టుమెంటును ఆర్కియాలజీ అతను డీల్ చేస్తూన్నాడు. దాని గురించి అలోచన చేయాలి కప్పంలో ఇంటర్ మీడియట్ కాలేజి ఉంది దానిని డిగ్రీ కాలేజి చేయవలసిన ఆవశ్యకత ఉంది దాని గురించి పరిశీలన చేయాలి. ఇంటర్ మీడియట్ కు గ్రేసు మార్కులు ఇచ్చి పాస్ చేసారు అలాగే ఎస్.ఎస్.సి కి కూడా ఆ పద్ధతినే ప్రవేశపెడితే మంచిదేమోనని నేను భావిస్తున్నాను, స్టేట్ అర్కైవ్స్ పురావస్తు శాఖ అని ఒకటి ఉంది. ఈ నాటికీ తమిళనాడులో మన రికార్డు చాలా ఉండిపోయాయి. దానిని తీసుకుని రావడానికి ఏ ప్రయత్నమూ చేయలేదనీ చెప్పటానికి సిగ్గుపడుతున్నాను. దానీ విషయమై ఇప్పటికైనా పూనుకుంటే మంచిది మ్యూజియము, విషయం పరిశీలించినప్పుడు ఇందులో ప్రతి ఎటండరు వాళ్ళ బంధువులు అందులో పూర్తిగా ఉద్యోగాలలో ఎజ్టార్బుఅయిపోయారు. ఒక గుమస్తా ఒక మినీ తాజ్‌మహల్‌ను కట్టుకున్నాడు. అతనికి ఇంత డబ్బు ఎలా వచ్చింది ? ఇందులో ఇల్లీగల్ ప్రమోషన్స్ ఉన్నాయి. ఎడ్యుకేషను క్వాలిఫికేషన్స్ లేని ప్రమోషన్సు ఉన్నాయి. వాటి గురించి పరిశీలన చేయాలి. విద్యావిధానం ఒక భాషా సూత్రాన్ని ఒక త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి చర్యను తీసుకోవాలి. రాయలసీమకు జరిగిన అన్యాయం గురించి పునరాలోచన అక్కడి పి. జి. సెంటరును యూనివర్సిటీగా మార్చాలని కోరుతున్నాను, విద్యావిధానం రూపొందించుకొనేప్పుడు అది ఒక జనరేషనుకు కాకుండా రాబోయే కొన్ని జనరేషన్సుకు ఉపయోగపడేలా చూసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది.

شری سلطان صلاح الدین اویسی ( یاقوت پورہ) :-

جناب اسپیکر صاحب :- آپ مجھے جو اسپیشل کنسیشن دیرہے ہیں میں آپ سے بھیک مانگنا نہیں چاہتا۔ میں مینارٹی سے آیا ہوں اور میں انکا نمائندہ ہوں مجھے کہنا یہ ہے کہ سب سے زیادہ پیسہ خرچ ہوتا ہے محکمہ تعلیم ہے کی ترقی کا دارومدار اس پر ہے، لیکن ہماری تعلیم کا یہ حشر ہورہا ہے کہ انتہائی

افسوس کے ساتھ کہنا پڑتا ھیکه زیر تعلیم کا معیار گرتا جا رہا ہے خصوصاً آندھرا پردیش کے اندر اردو زبان کے تعلق سے جو سلوک کیا جا رہا ہے انتہائی غیر دیانتدارانہ غیر منصفانہ ہے آپ ان چیزوں پر غور کریں تو معلوم ہوگا کہ دن بدن اردو کے جو نتائج خراب ہوتے جا رہے ہیں اردو مدارس ختم ہوتے جا رہے ہیں

یہ بھی بڑی حیرت اور افسوس کے ساتھ کہنا پڑتا ھیکه اردو کی ترقی کیلئے ایسے لوگ رکھے گئے ہیں جو اردو نہیں جانتے۔ جیسا کہ منسٹر صاحب، سکریٹری صاحب اردو ڈائرکٹرس اردو نہیں جانتے۔ اور دوسرے جو لوگ رکھے گئے ہیں۔ وہ بھی اردو نہیں جانتے ہیں حتیٰکہ حیدرآباد کو جو ڈی۔ای۔او کہا جاتا ہے وہ بھی اردو سے نا واقف ہے۔ آخر سوال یہ ھیکه سب کے سب آندھرا کے سلاٹ سے کیوں آئے ہیں۔ کیا حیدرآباد آندھرا والوں کا اسلائمنٹ اکسپیچ ہے تمام کے تمام آندھرا کے لوگ ہیں۔ اردو کی کیا ترقی ہورہی ہے۔ یہ کسطرح سے ہورہی آپکا کام یہ ھیکه اردو جاننے والوں کو بھی ترقی دیں۔ کئی مدارس میں اردو ٹیچرس کا انتظام نہیں ہے۔ امتحانات کے تعلق سے جو نتائج نکل رہے ہیں وہ آپکے سامنے ہیں میں یہاں ایک طالب علم سے یادداشت لا کر دیا نشانات کی رعایت کا اعلان کیا ہے میں سمجھتا ہوں کہ صرف ساتویں جماعت ہی کو نہیں بلکہ انٹرمیڈیٹ اور دوسرے امتحان کو بھی رعایتی نشانات دئے جائیں۔ یہ بات بھی میرے علم میں آئی ہے کہ سنہ ۱۹۷۰ء میں زیر تعلیم کی لڑکی امتحان میں ناکام ہوگئی تھی اور اس کو تیرہ نشانات دیکر کامیاب کردئیے ہیں۔ دوسرے لڑکوں کا کہنا ھیکه آپ ہمارے لئے کیوں نشانات نہیں بڑھاتے ہیں۔ یہ بات صحیح ہے یا غلط آپ جانتے ہیں اور اسٹوڈینٹس جانتے ہیں اس تعلق سے غور کریں۔ اور بہت سے لڑکے بھی تشدد کا شکار ہورہے ہیں۔ اس تعلق سے کیا ہونیوالا ہے ہم کو معلوم نہیں دوسری طرف اردو میڈیم ڈگری کالج قائم ہونا چاہئے تاکہ لڑکوں کو سہولت بنے

تیسری چیز عثمانیہ یونیورسٹی میں تیس برس سے آج تک کوئی وائس چانسلر مسلمان نہیں ہوا ہے۔ اب کے وائس چانسلر مسلمان کا تقرر کیا جائے تاکہ وہاں مسلمانوں کے ساتھ جو ناانصافیاں ہورہی ہیں۔ دور ہوسکیں۔ اردو اکیڈمی کے تعلق سے بجٹ اسپیچ میں کہا گیا کہ اردو اکیڈمی کیلئے دو دن روپئے دئیے گئے دوران اتر پردش میں اردو اکیڈمی کیلئے ۱۰ لاکھ دئیے ہیں۔ اور صرف یہاں دو لاکھ اس میں سے ڈیڑھ لاکھ خرچ ہویا ہے۔ اور صرف ۵۰ ہزار روپئے سے کیا ہوسکتا ہے۔ اس چیز کا جائزہ لیکر گرانٹ کو بڑھایا جائے۔ اس بات پر غور کریں کہ دن بدن اردو ختم ہوتے جارہی ہے جونیر کالج علی آباد کو طلباء نہیں ہونے کا بہانہ بنا کر ختم کیا گیا ہے۔

اسی طریقہ سے مصنفین کو دی جانے والی امداد کے تعلق سے یہ کیا کانگریس الیکشن فنڈ ہے جو کہ مولانا ابو یوسف صاحب کو امداد دی جا رہی ہے آخر یہ کس لئے ہے میری سمجھ میں نہیں آتا۔ یہ ایسے کو ئسے مصنف ہیں ایسے ہر جگہ اللہ قادری صاحب کو بھی امداد دی جا رہی ہے آخر وہ کونسی کتابیں لکھ رہے ہیں۔ میں پوچھنا چاہتا ہوں کہ آخر یہ محکمہ تعلیمات ہے یا کانگریس کا الیکشن فنڈ ہے کہ جس کو امداد دی جائے اس سے پہلے بھی کے۔ ایم۔ خان کو یہ کہکر امداد دی گئی۔ آخر یہ کس قدر تعلیم کا مذاق ہو رہا ہے جو نان سیٹر ک ہے اس کو یہ کہکر امداد دی گئی۔ میں چاہونگا کہ اسطرح کے جو دھندے چل رہے ہیں اس کو ختم کیا جائے اور اسکے تعلق سے کوئی اچھا لائحہ عمل ہونا چاہئے۔ طلباء کو ایسی تعلیم دی جائے کہ وہ اور روزگار فراہم کرسکے۔

ہوئے صرف یہ کہنا چاہتا ہوں کہ شہر حیدرآباد میں ایک فری پرائمری اسکول ہے اس میں بچوں کو شریک کیا جاتا ہے اور بچے فیس دے رہے ہیں لیکن وہاں پر جاکر دیکھیں تو سب کے سب خصوصاً مسلم بچوں کی جڑ کاٹ کر رکھ دیتے ہیں یہ دیکھکر معلوم ہوگا اور اس پر غور کیا جاکر اس طریقہ کو ختم کیا جائے۔ شکریہ

12-30 p. m. శ్రీ వి శ్రీకృష్ణ:-42అమెండుమెంటులో ఎడ్యుకేషన్ కాంకరెంటు సబ్జక్టు అయింది. ఇన్ ది ఏజ్ అఫ్ టెక్నాలజీ, ఎడ్యుకేషనల్ పోలసీలు ఐసలేటు చేసి ఆలోచించలేము ఏ ప్రభుత్వము మారినా మంత్రి మారినా ఈ ఎడ్యుకేషన్ విధానాలు మారుతూ మొత్తము మీద ఎక్స్‌పెరిమెంటు క్రింద చేస్తున్నారు. Even after 30 years of indipendence ఫండమెంటల్‌గా చేసికిగా ఛేంజెస్ మాత్రము ఎవరూ ఆలోచించడంలేదు, They are coating their own varieties of cosmetics on the very poliny of the Government, 10 plus 2 plus 3 plus become a very contiiversial issue again after the new Government. But, of course they went back, but still it is a controversial matter, because very often he is repeating heavy syllabus in a partcular period 
ఒక శాస్త్రీల్లో ఇంప్లిమెంటు చేశాక క్వశ్చన్‌గా మాత్రమే తీసుకున్న మాత్రమే తీసువచ్చి పెట్టినది. 3 ల్యాంగేజి ఫార్ములా నేషనల్ ఇంటి

గ్రేషనుకు అవసరం అన్నారు, ఇంటర్ డ్యూస్ చేశాము దానికి కాంట్రొవర్సీ వచ్చింది మళ్ళీ సెంటరు. స్టేట్లు గందరగోళములో పడ్డాయి. తమిళ్ నాడు సెంటరుకి మళ్ళీ కాంట్రవర్సీ వచ్చింది. జకీర్ హుసేన్ కమిటి బేసిక్ ఎడ్యూకేషన్ మీద మెంబర్సు స్టేట్‌లో ఇంప్లిమెంటు చేశారు. ఎక్సపిరిమెంటు ఫెయిల్యూరు అయింది మానేశారు. మళ్ళీ బేసిక్ ఎడ్యుకేషన్ మొదలెట్టుకొని పైనుంచి వస్తోంది. సిలబస్ విషయంలో రాష్ట్రాలలో కొన్ని సెమినార్సు జరిగాయి. మన హిస్టరి బుక్సుగాని, ఇతర సబ్జెక్టులమీద బుక్సు గాని ఈ రోజుల అప్‌టు డేట్‌గా సైంటిఫిక్‌గా రీసెర్చికి అనుగుణ్యంగా మనస్సుకు అనుగుణ్యంగా సిలబస్ తయారు చేయాలి అన్నారు. యస్ సి హెడ్ అధికారం కూర్చుని సిలబస్ వ్రాయడానికి ప్రయత్నము చేశాడు మన నేషనల్ హిస్టరీని ఓరియంట్ చేసి పేట్రియాటిక్ ఆబ్జెక్టివ్‌తో దాని బ్యాక్ గ్రౌండ్‌గా తయారుచేయాలని ఆ హెడ్‌ని మార్చారు పి. యమ్ గారు దానిని రివైజు చేయమని అంటున్నారు. ఏట్లా రివైజు చేస్తారో మళ్ళీ ఎబ్‌స్కాండిజములోకి పోతే తెలియదు అదికూడా పరిశీలించాలి.ఎకనామిక్సు ఇంతవరకు మార్క్సిజము సబ్జక్టు కాదు. మాట్లాడతాము రిసర్చ్ సర్ ప్లస్ వాల్యూ మాట్లాడతాము ఎక్స్‌ప్లాయిటేషను మాట్లాడతాము Bonus is from available surplus అంటాము But Marxism is not a subject for teaching in the Colleges కాబట్టి ఇవి అన్నీ కూడా దృష్టిలో పెట్టుకుని ఆలోచించమని కోరుతున్నాను. ఇవిఅన్నీ ఒక యూనిఫారముగా అన్నిటికి కావలసిన హిస్టరీ కాని ఎకనమిక్స్ కాని ఏదయినాసరే డాల్టన్, ఆడమ్స్మిత్‌తో ఆగకుండా అప్‌టు డేట్‌గా తీసుకోవాలని మనవి చేస్తూ దానికి ఎఫక్టివ్ పారముగా ఒక పాలసి ఉండాలి మన ఎడ్యుకేషను డిమాండు మీద రు 159 కోట్లు ఖర్చు పెడుతున్నాము రు 159కోట్లలో nothing is said about pre-primary education ఈ సోవియట్ యూనియన్ దానికన్నా ముందు డెవలప్ అయిన దేశాలను అధిగమించింది అంటే ఆ డెవలప్ మెంటుకు బేసిస్ నమిటంటే పిల్లలను ప్రిప్రైమరీ స్టేజు నుంచి తయారుచేసుకుపోయే కేడరును వారు కలుగచేస్తున్నారు. మన కొఠారీ కమీషనులో 30 పేజిలో క్లియరుగా ఇచ్చారు. ప్రివిపేటరన్ ఇండ్యూస్ చేసి ఊరికే ఫిలాంత్రొఫిక్ ప్రయివేట్ ఇనిస్టిట్యూషన్సుకే వదలి వేస్తోంది గాని గవర్నమెంటు ఏమి రెస్పాన్సిబిలిటి వహించడం లేదు It is the foundation on which the future sitizenry is built. దానిని మాత్రము నెగ్లెక్టు చేశారు. అది కేలస్ నెగ్లిజన్సు అదికూడా దృష్టి పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. తరువాత Primary education Bulk of expenditure under this item దానిని మంత్రి గారు ఉపన్యాసములోనే అంగీకరించారు టోటల్ బడ్జెటు స్కూలు ఎడ్యుకేషనుకు రు.160 కోట్లు అందులో ప్రైమరీ ఎడ్యుకేషను రు.60కోట్లు స్టేటుమెంటు ఏమి చెపుతోంది అంటే యూనివర్సల్ ఫ్రీఎడ్యుకేషను ఇవ్వడం అనేది కాన్స్టిట్యూషనల్ రెస్పాన్సిబిలిటిగా మేము ప్రైమరీ ఎడ్యుకేషనుమీద ఇంతఖర్చు పెట్టామని. But the results are disastrous and discouraging Enrolment particularly among the vulnerable sections of the population has not been very encouraging లిటరసీ మీద నిన్న ఫిగర్సు ఇచ్చారు. పెరసెంటేజి ఆఫ్

లిటెరసీ కంపెరెంటు ఆల్ ఇండియా ఏవరేజ్ ఎంత ఉందీ ఆ ఫిగర్సు చెప్పారు. ఈ డిప్లొరబుల్ సిట్యుయేషన్‌నుకొంచెము ఆలోచించమని కోరుతున్నాను ఈ పెరఫార మెన్సు విషయము పూరుగా ఉన్నప్పుడు అసలు ఎందుకని ఇదిఅన్నదిఆలోచించాలి particularly among the vulnerable section of the population దానికి ఏమయినా ఎనాలిసిస్ చేశారా? మనము కొన్ని ప్రయత్నములు చేశాము. అటెండెన్సు స్కాలరుషిప్పులు ఇంటర్‌డ్యూస్ చేశాము దాని మీద చాలా డబ్బు ఖర్చు పెట్టాము We have give up మిడ్‌డే మీల్స్ అన్నది న్యూట్రిషన్ వాల్యూ ప్రొవైడు చేయడమే కాకుండా suppose to ensure regularity of attendance of at least of the beneficiaries మంచి మిడ్‌డే మీల్సు పెట్టాక కూడా ఎందుకు రిజల్సు రాలేదు. దానిని ఎక్స్‌పెరమెంటు చేశాము ఇప్పుడు మళ్ళీ ఇంకో ఎక్స్‌పెరమెంటు పెడుతున్నాము Prescribing the periods of vacation for the primary schools depending upon seasonal agricultural operations అంటే అర్థము ఏమిటి? మీరు పొలములో పని చేసుకోండి. వెళ్ళి చారికి చేయడం క్రమతము చేయండి,'' పేడ ఎత్తేయండి లది కాని టైములో స్కూలికి రండి అని, మళ్ళీ తిరిగి కొత్త ఎక్స్‌పెరమెంటు చేయబోతున్నాము. It is going to be a costly experience with no positive results ఏదయినా దాంట్లో ఉంటే కొంత క్వాలిటేటివ్స్ ఉండ వచ్చును కాని అది మాత్రము కాదని ముఖ్యముగా దాని విషయము కూడా చెప్పదలుచుకున్నాను ఈ ఎక్స్‌పెరమెంటులు అన్నీ చేసిన దానిమీద నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషనుకి ఇన్‌సెన్‌టివ్స్ ఇస్తామని చెప్పారు. డబ్బులు ఇస్తామని చదివితే ఇల్లిటెరసి తగ్గుతుంది. ఇవి అన్నీకూడా ఎక్స్‌పెరమెంట్సు, ఎక్స్‌పెరమెంట్సుగా మాత్రమే ఉంటాయిగాని ఏరకంగాను రిజల్టుమాత్రము వచ్చేవి కాదు దీనిని బేసిక్‌గా ఆలోచించ వలసిన అవసరం ఉంది. ఎకనామికల్‌గా బాక్‌వర్డు వారి విషయంలో ఏమి ఆలోచించాలి అంటే care should be taken from the pre-primary stage వారిని ఆర్థికంగా బాగుచేయవలసిన అవసరం ఉంది. రెండవది నేను ముఖ్యముగా చెప్పేది ఏమిటంటే ఇంతవరకు ఎప్పుడయినా మనము ఈ ప్రోగ్రాముల యొక్క ఎఫెక్టు ఎట్లా ఉన్నదీ అన్నది ఆలోచించామా ఎనలైజు చేయాడానికి ఏమయినా ప్రయత్నము చేశారా? చిల్డ్రన్ యొక్క అటెండెన్సు విషయంలో కాని వారి ఎడ్యుకేషన్ ఎచీవ్‌మెంట్సు మీదగాని ఒక సైంటిఫిక్ స్టడి ఏమయినా ఇంపార్టు మీద చేశారా? ఇవి అన్నీ hit and miss methods. ఒక రాయి వెయ్యి తగులుతుందో తగలదో తగలకపోతేమళ్ళీ ఇంకొక రాయి వెయ్యి. వీటి గురించి బేసిక్‌గా ఎనలైజు ఎమయినా చేశారా? మనకు ఎస్.ఐ.ఆర్.టి. ఉంది. దీని ఏనాలసిస్‌లోకి పోయి ఎందుకు జరుగుతుందో ఆలోచించాలి. వాటి గురించి ఆలోచించమని ప్రధానముగా చెపుతున్నాను. దీనికి అసలు ఏ సోషియో ఎకనామిక్ గ్రూప్స్‌లో ఈ రకమైనా డ్రాపౌట్సు యొక్క ఇన్‌స్లాయన్సు ఎక్కువ ఉన్నదో దానిని ముందు ఐడెంటిఫై చేయాలి తరువాత

దీనికి సూటబుల్ మోటివేషనల్ ప్రోగ్రామ్స్ ఆలోచించి వాటికి నివారించే పద్ధతి ఆలోచించాలి. విద్యార్థులలో డ్రాపవుట్స్ లేకుండా నిలబెట్టడానికి ముఖ్యంగా ప్రయత్నము చేసేందుకు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది వీటికి ఒక ఎనాలసిస్ అవసరం స్టడీ ఏది ఇంతవరకు చేయలేదు. అది మాత్రము అవసరమని చెపుతున్నాను. ఉదాహరణకు ఒకటి చెపుతాను అనంతపూర్ లో రోడ్డు ప్రక్కన ఒక స్కూలు ఉంది. దానికి అప్లయిడ్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ ఇచ్చారు. ఒక ఎకరం స్థలం ఇచ్చారు గార్డెను ఉంది ఒక బావి ఉంది దానికి పంప్ సెట్ కూడా ఉంది. పౌల్ట్రీ ఫారమ్ కూడా ఉంది కోడి గుడ్లు కూడా ఇస్తున్నారు యూనిసెఫ్ లిబరల్ గా అసిస్టెన్స్ ఇస్తోంది అది 2-టీచరు స్కూలు సింగల్ టీచరు అయింది, ఎందుకో చెప్పండి ఇన్ని ఇన్ సెన్ టివ్స్ ఉన్నా ఎందుకు అయింది? ఇవి అన్నీ కొంచెము ఆలోచించవలసిన విషయాలు కనుక చెపుతున్నాను అక్కడే ఒక లేమేన్ స్కూలు పెట్టుకుంటె అర్ధరూపాయి రూపాయి ఫీజు ఇచ్చి అందరూ అక్కడికి పోతున్నారు ఇది అసలు ఎడ్యుకేషన్ సిస్టములోనే ప్రధాన లోపమని గమనించడానికి ఆ స్టడీ అవసరమని చెప్పడానికి మాత్రమే నేను ప్రధానముగా చెపుతున్నాను ఈ విద్యార్థులంతా కూడా ఎకనమికల్లీ డిప్రైవ్డ్ సెక్షన్స్ నుంచి వస్తున్నారు. ఎడ్యుకేషనల్లీ డిప్రైవ్డ్ సెక్షన్ నుంచి వస్తున్నారు, 60% of the students that 12-40.pm.
enter into the primary school are from those whose ancestors have not gone to the school even once అంటే ఫ్రెష్ గావచ్చేవారన్నమాట వీరంతా కూడా. వారు ఏ బాక్ గ్రౌండ్ లో నుండి వస్తున్నారో ఆలోచించాలి వారి ఎకనమికల్ బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? వారి కల్చరల్ బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? అదేమీ దృష్టికి తీసుకోకుండా ప్లాన్స్ వెయ్యడం చాలా తెలివి తక్కువ అవుతుందని చెపుతున్నాను, అట్లాగే, మొట్టమొదట వారికి డెవలప్ మెంటు ఆఫ్ ది లాంగ్వేజ్—వారికి సరియైన వకాబ్యులరీ—పరిభాష నేర్పడానికి ప్రయత్నించాలి ఆ మాటలలో తర్ఫీదు యివ్వకపోతే చాలా చిక్కు వస్తుంది అందువలన, దీనిని ఎనలైజు చేయాలని చెబుతున్నాను. అలాగే యీ వెర్బల్ మిస్టిఫికేషన్ చాలా అధ్వాన్నంగా, అయోమయంగా తయారైంది. ఫస్టు క్లాసు స్టూడెంటుకు ఏమిచెబుతున్నారో, ఏభాషలో

చెబుతున్నారో చూడండి—

చేత వెన్న ముద్ద
చెంగల్వపూదండ
బంగారు మొలత్రాడు పట్టుదట్టి
సందెతాయెత్తులు సరిమువ్వగజ్జెలు
చిన్నికృష్ణా నిన్ను చేరికొలుతు

ఇది చెబుతున్నది ఒకటవ క్లాసు కుర్రవాడికి, ట్రైబల్ ఏరియాలో వున్న వారికి, బాక్ వర్డు ఏరియాలో వున్న వారికి యిది చెప్పి బట్టిపట్టండి అని అంటే, అతనికి

నోరు తిరుగుతుందా, బుర్ర పెరుగుతుందా? అని అడుగుతున్నాను. ఎడ్యుకేషనల్ ఫీల్డులో ఏం జరుగుతున్నదో ఏమి జరగాలో ఏమైనా రిసెర్చి వుందా? అని అడుగుతున్నాను ట్రైబల్ ఏరియాస్‌లో వుండే వారికి రైలింజన్, సిగ్నల్ మొదలయినవి చెబితే వాడికి తెలుస్తుందా? వాడికి అసలు అవేమిటో తెలియదు వాడు చూసి వుండడు అందుకని, వారు ఏ ఏ వృత్తులనుంచి వస్తున్నారో, వారి బాక్‌గ్రౌండ్ ఏమిటో దృష్టిలోకి తీసుకుని వాటికి సంబంధించిన పదాలు వుపయోగిస్తే వారికి తెలుస్తుంది అంతేగాని, వారికి అర్థంగాని, నోరుతిరగని, ఉచ్చరించలేని పదాలను వుపయోగించడం వలన ప్రయోజనం లేదనీ చెబుతున్నాను, ఈ సందర్భంలో బ్రిటిష్ ఎమినెంటు ఎడ్యుకేనిస్టు ప్లౌడన్ చెప్పినది కోట్ చేయదలుచుకున్నాను. తన రిపోర్టులో ప్రైమరీ స్కూలు ఎడ్యుకేషన్ గురించి ఆయన యీ విధముగా చెప్పారు Children are brought up in a home background where the forms of speech are restricted are at considerable dis-advantage when they first go to school and may need to have considerable compensatory opportunities for talking if they are to develop verbal skills and from concepts The paychologies trauma of placing a child without adequate powers of communication in a new social situation can be serious. దీనిని మనం కొంచెం అర్థం చేసుకుంటే, దీనిని గురించి ఏమి చెయ్యాలో, ఏమి చర్యలు తీసుకోవాలో అర్థం అవుతుందని చెబుతున్నారు. దీనిని స్టడీ చెయ్యాలని నేను చెబుతున్నాను.

పోతే, ఇంక మనం తయారు చేసే టెక్స్టుబుక్స్ వున్నాయి యీ పిల్లలకు స్టేట్ అంతా ఒకే రకంగా వుండాలి అంటున్నారు, యూనిఫారమ్ సిలబస్, టెక్స్టు బుక్స్ అని. సరే, మంచిదే, ఫ్రిక్వెంట్ ట్రాన్స్‌ఫర్స్ వుంటుంటాయి, మైగ్రేషను ఆఫ్ పేరెంట్స్ అది కూడ వుంటుంది యీ మొదలయినవి దృష్టిలో పెట్టుకుని యూనిఫార్మిటి వుండాలి అన్నారు సరే, అయితే, యీ పర్సెంటేజ్ ఎంత వుంటుంది. ఇదిగాక, ట్రైబల్ ఏరియాస్, ఫిషర్‌మన్ వీరికి యీ జనరల్ కండిషన్స్‌కు మధ్య ఎంత గావ్ వున్నదో దానిని గురించి ఏమయినా ఆలోచించారా దానిని సరిచేయడానికి ఏమయినా ప్రయత్నించారా? అని నేను అడుగుతున్నాను. అందుకని—Graded list of vocabulary items in standardised and language lessons tuned to these children's varied socio-economic backgrounds are to be brought out. అది చేయకుండా, దీని గురించి మనము చేయగలిగేది ఏమీవుండదు. వారిని పైకితీసుకురావాలి అని పైపై కబుర్లు చెప్పడం వలన ప్రయోజనమేమీ వుండదని నేను మనవిచేస్తున్నాను ఈ విధమయిన అప్రోచ్‌తో మనం యీ టార్గెట్స్ ఎచీవ్ చేయలేమని నేను తెలియజేస్తున్నాను

ఇంక, సెవెంత్, టెన్తు క్లాసులకు పబ్లిక్ ఎగ్జామినేషన్ పెడుతున్నారు. మిగితాచోట్ల యీ విధంగా ఎగ్జామినేషన్స్ లేవు, అక్కడ డిటెన్షన్స్ పెట్టాము. దాని పర్పస్ ఏమిటి? సెవెంత్ నుంచి ఎయిత్‌కి పోయేటప్పటికి ఏజ్ గ్రూప్ సిమిలరు, లేక నైన్త్, టెన్త్ అది దాటిన తరువాత కూడ ఏజ్ గ్రూఫ్ సిమిలరు

But what about heterogenous group in the level of the students? Group is the same but reading age is different Age group is the same అందుకని, దీనిని దృష్టిలోకి తీసుకుని, దీని కొరకు అవసరమయితే ఏదయినా ఒక క్రొత్త పద్ధతి ఆలోచించాలి? 1 30 అని 1 40 అనే పద్ధతిగా ఆలోచించడమే కాదు, డిటెన్షనే కాదు, వారిని సెక్షన్సుగా డివైడ్ చేసి, బాక్ వర్డుగా వుండే వారికి స్పెషల్ కోచింగ్ యివ్వడానికిగాను ఆ యా సెక్షన్సులో టీచరు యీ బాక్ వర్డు, బిలో యావరేజ్ న వున్న స్టూడెంట్సుపై ఎక్కువ ఎటెన్షను చేయడానికి వీలుగా పీరిని తక్కువగా పెట్టి, తద్వారా టీచర్సు వీరి స్టాండర్డ్సు పెంచడానికి కృషి చేసేవిధంగా ఒక కొత్తపద్ధతి అవలంబించి చేయాలని నేను మనవిచేస్తున్నాను. దీనికి సంబంధించి కూడా ఒక అభిప్రాయం వారు చెప్పారు. పేజ్-4 పర్సెంటేజ్ The child's prime need is for a situation in which he is led to use language to make experience meaningful, experience expressed being experience possessed Only by articulating can he improve his articulation and, as he does so, gain insight and the motivation that make further learning increasingly possible. Though language he makes the present comprehensible, the past available, the future conceivable. There is a limit to the amount of verbal mystification that he can endure if his willingness learn is not to suffer The real danger is that we may so condition him that he learns to accept his incomprehension దీనితోబాటుగా యీ స్టూడెంట్సు, యీ కేటగిరీస్, వారిలో ఆయా లెవెల్సులో వున్న తేడా—దీనిపై కూడా బ్రిటిష్ ఎమినెంట్ ఎడ్యుకేషనిస్టు చెప్పిన మాట కోట్ చేస్తాను. Surveying the primary education facilities in England, Plowden recommended that 'positive discrimination' should favour schools in neighbourhood where children are most severely handicapped by some conditions The programme should be phased to make schools in the most deprived areas as good as the best of the country. For this it may be necessary that their greater claim on resources should be maintained. దీనిని చేయాలంటే, యీ 60 పర్సెంటు—వీరు రెగ్యులరుగా స్కూలుకు వెళ్ళి విద్యాభ్యాసం చేయాలంటే, వారు నిజంగా తద్వారా అభివృద్ధిలోని రావాలంటే దీనిగురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆ రకంగా వారికి ప్రత్యేక అవకాశం కల్పించే ప్రయత్నము చేయాలని నేను మనవిచేస్తున్నాను.

తరువాత, ఎగ్జామినేషన్ సిస్టమ్ గురించి చెప్పాలి. నాన్—డిటెన్షన్ గురించి చెప్పారు ఇందులో, దటీజ్ గుడ్, కంటిన్యూయస్‌గా ఎఫెక్టివ్ ఇంటర్నల్ యివాల్యుయేషను ఆఫ్ ది స్టూడెంట్ అది మనం ఇంట్రొడ్యూస్ చేయాలా, అక్కర్లేదా? వారిని సెవెంత్ వరకు తీసుకొచ్చి అక్కడ తప్పించి పారేస్తామంటే అదేమి పద్ధతి? At every stage in every class detention, evaluation of the students and his achievement should be done. దీనికి కావలసిన చర్యలు తీసుకోవాలి. సైంటిఫిక్‌గా ఇవాల్యుయేట్ చేసిన కరికులం మనం పెట్టుకోవాలి. వీటికి సంబందించి మనం సైమల్ టేనియస్‌గా

గవర్నమెంటు స్టెప్స్ తీసుకుంటే, ఆ లెవల్‌లో ప్రతి ఒక్కరిని మనం స్టాండర్డుకు తీసుకు రావడానికి వీలవుతుంది. లేకపోతే, వడపోత పద్ధతి తప్ప మరేమీ వుండదు.

సెకెండరీ ఎడ్యుకేషన్ నిమిత్తం 44 కోట్లు మనం ఇవాన వెచ్చిస్తున్నాం, వారందరినీ గుమాస్తాలుగా, గవర్నమెంటు సర్వీసు వైపు చూస్తున్నారని మనం వారిని నిందించి లాభం లేదు. మన సిస్టమ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అల్లా ఓరియెంట్ అయివున్నది. వాళ్ళలో ఎవరికి ఎందులో మెరిట్ వుంది? ఎందులో యాప్టిట్యూడ్ వుంది? వారికి ఏది వుపయోగకరంగా వుంటుంది, వారి ఆలోచనలు ఏవిధంగా వున్నాయి? యివన్నీ దృష్టిలోకి తీసునుని, డైవర్సిఫై చేసి టెక్నీషియన్సుగాను, అగ్రికల్చరిస్టుసుగాను, ఫోర్‌మన్‌గాను, యిలా అనేక రంగాలకు సంబంధించి, ఆయా ఫీల్డ్సుకు వారిని తీసుకువచ్చి, ఆ విధంగా వడబోసి, డైవర్సిఫై చేసి వారికీ, దేశానికి వుపయోగపడే పద్ధతిలో ఆలోచిస్తున్నారా? అందుకు ప్రయత్నిస్తున్నారా? అదేమైనా స్టడీ చేస్తున్నారా? అదేమీ లేకుండా జనరలైజ్ చేసి, ఒక పెద్ద మెషిన్ పెట్టి గుమాస్తాలు కావడానికే వారందరినీ ప్రొడ్యూస్ చేస్తున్నాం, ముఖ్యంగా సోవియెట్ యూనియన్‌లో 150 డైవర్స్ కోర్సెస్ వారు సెకెండరీ స్టేజ్‌లో పెట్టారు. తద్వారా ఆ చానెల్స్ నుంచి ఎబ్‌జార్బ్ చేసి, నేషనల్ ఎకానమీకి వుపయోగపడే విధంగా మిడిల్ కేడర్స్‌గా తయారు చేస్తున్న ఎక్స్‌పీరియెన్స్ మనముందువున్నది, దానిని మనం అడిగి చేయాలి, అర్థం చేసుకోవాలి, అట్లాగే యిక్కడ కూడా జనరలైజ్ చేడయడం కాకుండా, డైవర్స్ కోర్సెస్ పెట్టి, వారందరినీ జనరల్ స్ట్రీమ్‌లో టెక్నీషియన్స్‌గా, స్పెషలిస్టుసుగా, మిడిల్ క్‌డర్‌గా తయారుచేసి వారందరినీ మన నేషనల్ ఎకానమీలో ఎబ్‌జార్బు అయ్యేట్లుగా చూడాలి. అనేక రంగాలలోకి

12-50 p m వారిని తీసుకోవాలి అట్లాగే, అగ్రికల్చరు యూనివర్శిటీ వుంది Its there a single high school where students are taught agriculture as a subject? వాళ్ళను తీసుకువచ్చి అగ్రోయిండస్ట్రీస్‌లో పెడతారు. మిజరబుల్‌గా ఫెయిల్ అవుతున్నాము. ఏగ్రోన్‌డైజ్‌డ్ యిండస్ట్రీస్‌లో, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్‌లో పిషరుమెన్ ఉన్నారు, ఇంకొకరు ఉన్నారు. అలాంటివన్నీ చేయడానికి మనం ఆలోచిస్తున్నామా? డాక్టర్సు, ప్రపోర్షన్ టు పాప్యులేషన్ చూస్తే మన ఇండియాలో 6 టైమ్స్ ఎక్కువ. నర్సెస్ 140 టైమ్స్ ప్రొపోర్షన్ తక్కువ. ఆ మిడిల్ కాడరు అన్ని ఫీల్డ్సులో సప్లయి చేయగలిగితే అనేక పద్ధతులలో అట్లాంటివి ఉపయోగపడతాయి. ఇట్లాంటి డైవర్సిఫికేషన్ కావాలని అది ఆలోచించమని చెపుతున్నాను. టర్మినల్ కాడరుగా వొకేషనల్ స్కీమ్స్ పెట్టమని నా ముఖ్యమైనా అభిప్రాయం. మనరాష్ట్రంలో ట్రెడిషనల్‌గా ఉండేటటువంటి కొన్ని క్రాఫ్ట్స్ వున్నాయి. మచిలీపట్టణంలో కాస్ట్యూమ్ జ్యూవెలరి. కలంకారీ ప్రింటింగ్, డైయింగ్ ఉన్నాయి. కొండపల్లిలో టాయిస్ వున్నాయి. కృష్ణాజిల్లాలో ఎక్కడైనా స్కూల్స్‌లో ఆ సబ్జక్టుసు నేర్పుతున్నారా? ధర్మవరంలో సిల్క్ వీవింగ్ వున్నది. లోకల్ స్కూల్స్‌లో ఆ ట్రెయినింగు

ఉన్నదా? నిర్మల్‌లో పెయింట్సు వున్నాయి. చాల పాప్యులర్. ఆ స్కూల్స్‌లో దానిని సబ్జక్టుగా టీచ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నదా? ధర్మవరములో సిల్క్ వీవింగ్ జనరల్ యిండస్ట్రీ అయితే వుడ్ వర్క్సు నేర్పుతూ ఉంటాము. కరీంనగరులో సిల్వరు ఫిగరు వున్నది. ట్రెడిషనల్ ఆర్టు ఆ స్కూల్‌లో నేర్పుతున్నామా? నర్సాపూరులో లేస్ వర్క్ వున్నది. కార్పెట్ వీవింగు వున్నది. ట్రెడిషనల్‌గా వున్నటువంటి ఆర్ట్సు ఉన్నచోట ఆ స్కూల్స్‌లో ఆ సబ్జక్ట్సు టీచ్ చేసి అక్కడి వారిని తయారు చేసినట్లయితే ఆర్టును కీప్ అప్ చేయవచ్చు. ఆ రకంగా కొన్ని ప్రొఫెషన్స్ కల్పించడానికి అవకాశం వున్నది. ఆ రకంగా ఏమైనా చేస్తున్నామా? లేదు. వర్కింగు ఎక్స్‌పీరియన్స్ కావాలని సెమినార్సు పెట్టాము. కొఠారి కమిషన్ చెప్పినది. In service programme was it ever conducted for Craft Teachers? అది కొంచెం ఆలోచించి చేయాలి. ఇప్పటివరకు చేయకపోతే దానిని యింటెన్సిఫై చేసి క్రాఫ్ట్ టీచర్సును తయారు చేయడానికి ప్రయత్నం చేయాలి ఇంక సూపరువిజన్ వున్నది. అది చాలదారుణమైన విషయం.డి ఇ.ఓ లు ఉన్నారు వారికింద డిప్యూటియినస్పెక్టర్సు ఉన్నారు. ఎక్కడైనా స్కూల్స్‌లో టీచరు శెలవుపెట్టకుండా యాబ్సెంట్ అయితే డి. ఇ. ఒ డిసిప్లినరి యాక్షన్ తీసుకొనే పని లేదు. డిసిప్లినరి యాక్షన్ తీసుకోడానికి డి.డి.ఒ గారికి రిఫర్ చేయాలి ఈయన సర్టిఫికేట్ కాన్సిల్ చేయవచ్చు. అది చేయకుండా యిట్లాంటిది చేయడం సివియర్ పనిష్‌మెంటు డిప్యూటి యినస్పెక్టరు 60,80 స్కూల్స్ యినస్పెక్షన్ చేయాలి ఒకసారి కంప్లీట్‌గా థరో యినస్పెక్షన్ చేయాలి. సూపర్‌వైజు విజిట్సు మూడు చేయాలి. డిటెయిల్డ్ ఇన్స్‌పెక్షన్ ఒకసారి చేయాలి ఎకడమిక్ యియర్‌లో 60, 80 స్కూలుసు యిట్లా చేయడం సాధ్యమా? అనేది ఆలోచించాలి. డి ఇ ఒ. క్రింద డిప్యూటి యినస్పెక్టర్సుతో పాటు యితర స్టాఫ్‌ను, టీమ్ ఆఫ్ యినస్పెక్టర్సును పెట్టి సరిగా యినస్పెక్షన్ చేసే ప్రయత్నం చేయడం అవసరం అని చెప్పదలుచుకొన్నారు ఎగ్జామినేషను ఎవాల్యుయేషన్, కాపీయింగు యివన్నీ జరుగుతున్నాయి. కొన్ని చోట్ల టీచర్సే కాపీయింగ్‌కు కావలసిన మెటీరియల్ అందించడం క్లాసులోనే డిక్టేట్ చేయడం జరుగుతోంది. వారిమీద యాక్షన్ తీసుకోకపోతే పొరపాటున వ్రాయగలిగిన వాడు కూడా దీనిలోకి వచ్చి తప్పాడు. లేకపోతే పాస్ అయ్యేవాడు. ఈ రకమైన మాల్ ప్రాక్టీసెస్ జరుగుతూ ఉన్నప్పుడు వాటి మీద సివియర్ పనిషుమెంట్ యివ్వకపోతే చాల నష్టం జరుగుతుంది. స్టూడెంట్స్ యింటరెస్టు మీద ఎఫెక్టు అవుతుంది, అట్లా ఎఫెక్టు కాకుండా చూడమని మనవి చేస్తున్నాను. కాలేజి ఎడ్యుకేషనుకు సంబధించి కాంపస్ అట్మాస్ఫియర్ రెగ్యులరు చేయాల్సిన అవసరం వున్నది. యూనివర్శిటీలో నాకు వచ్చిన యిన్ఫరమేషన్ బట్టి ఒక ఎగ్జాంపుల్ చెపుతాను. ఉస్మానియా వైస్‌ఛాన్సలరు కమిషనర్‌గా ఎప్పాయింట్ అయ్యారు. ఆగష్టు ఒకటి నుంచి రిలీవ్ అవుతారని చెప్పారు. ఇంతవరకు కాలేదు ఇంకో నెల ఎక్స్‌టెండ్ చేయమని అడిగినట్లు వున్నది. 21 వ తేదీ డిల్లీ నుంచి తిరిగి వచ్చిన తరువాత 22వ తేదీ ఎప్పాయింట్‌మెంట్స్ కొరకు యింటర్వ్యూకు పిలిచారు. రీడర్సు,

లెక్చరర్స్, ప్రొఫెసర్స్ పోస్టులకు సిండికేట్‌లో ప్రాస్‌పెక్టివ్ అధికారం తీసుకుని వెంటనే నోటిఫై చేసే అధికారం తీసుకొని యింటరువ్యూస్ పిలిచారు. ఏమి అంత కొంప మునిగిపోయింది రిలీవ్ అయి వెళ్ళిపోయే ఆయన యింతహడావిడిగా ఆయన ప్లేసులో యింకొకరు వస్తూ ఉండేటప్పుడు ప్రాస్‌పెక్టివ్‌గా సిండికేట్ అధికారంతీసుకొని చేయాల్సిన అవసరం ఏమి వచ్చింది? ఇలాంటివన్ని యూనివర్శిటీ కాంపస్‌లో జరిగితే బాల బాడ్ రిజల్ట్సు వస్తాయని మనవిచేస్తున్నాను. యూనివర్శిటి గ్రాంట్స్ కమిషను వున్నది. నాగార్జున యూనివర్శిటికి కావలసిన యిన్‌ఫరుమేషన్ పంపించాము త్వరగా గ్రాంట్సు యిచ్చేటట్లుగా ప్రయత్నం చేయాలి టెక్నాలజికల్ యూనివర్శిటి 1972 లో ఏర్పాటు చేసుకొన్నాము. సబ్జక్టువైజుగా ఉండకూడదు అని యూనివర్శిటి అన్నప్పుడు దానికి యాక్టులో ఎమెండుమెంట్ తీసుకురావాలంటే ఎమెండుమెంట్ తీసుకువచ్చాము. ఎమెండుమెంట్ తీసుకువచ్చినా యిప్పటికి గ్రాంట్ రాకపోవడం వల్ల సఫరు అవుతున్నది దానికి గ్రాంట్స్ వచ్చే పనిచేయాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్. ఒక్కొక్క జిల్లాలో పాలిటెక్నిక్స్ పెట్టడానికి అవకాశం కలిగించమని మనవి చేస్తున్నాను ఇంజనీరింగ్‌లో డైవర్శిఫైడు కోర్సెస్ పెట్టాలని కొంత ఎటెంప్టు జరిగింది షుగర్ టెక్నాలజి, మైనింగ్, సిమెంట్, టెక్స్టయిల్ వీటన్నిటితో నాగార్జునసాగర్ దగ్గర డైవర్శిఫైడు కోర్సెస్‌తో కాలేజి పెట్టాలని అనుకొన్నాం. దానికి కొంత డబ్బు కేటాయిస్తాము అన్నారు, 60, 70 లక్షలు కేటాయించి డైవర్శిఫైడు కోర్సెస్ పెట్టినట్లయితే ఆయిల్ టెక్నాలజి, టెక్స్టయిల్ టెక్నాలజి, సిమెంట్ టెక్నాలజి, మైనింగ్ టెక్నాలజి, షుగరు టెక్నాలజి, పేపరు టెక్నాలజి పెరగడానికి అవకాశాలు ఉంటాయి. కనుక డైవర్శిఫైడు కోర్సెస్ పెట్టమని చెపుతున్నాను. ఇప్పుడు ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్స్ పెడుతున్నారు మెరిట్‌ను ఆలోచిస్తున్నాము. మెడికల్ కోర్సెస్‌కు కావలసిన సబ్జక్ట్సులో హయ్యస్టు మార్క్స్ 80—85 పర్సెంట్ వచ్చినప్పటికి, స్లిప్ పాట్ టెస్టు పెట్టి, యింటరువ్యూస్ పెట్టి వెనక్కు పంపిస్తే, అన్ని సంవత్సరాలు ఎగ్జామినేషన్స్‌లో జరిగినది అరగంట యింటరువ్యూలో, స్లిప్‌షాట్ టెస్టులో మెరిట్ తేలిపోతున్నది. ఎందుకు యిది పెడుతున్నారు? ఇది జబ్బు అయి చివరకు మామూలు గ్రాడ్యుయేట్ క్లాసెస్‌కు, పోస్టు గ్రాడ్యుయేట్ క్లాసెస్‌కు ఎంట్రెన్స్ పెట్టే స్థితి వస్తున్నది అది ఎక్స్టెండు అయి లా కోర్సెస్‌కు, బి.ఇడి. కోర్సెస్‌కు వస్తున్నది. అది మానివేయాలని చెపుతున్నాను. టెక్స్టుబుక్సు సప్లయి విషయంలో క్యూలో నిలబడవలసి వస్తున్నది. పబ్లికు ఎక్కౌంట్స్ కమిటిలో రికమెండు చేశాము. కాలేజిలో, స్కూల్సులో ఆ స్టూడెంట్సుయొక్క ఎన్‌రోల్‌మెంటు ఆ హెడుమాస్టరుకు, ఆ ప్రిన్సిపాలుకు తెలుసు కాబట్టి, స్టూడెంట్సు దగ్గరనుంచి స్పెషల్ ఫీస్ వసూలు చేసిగాని,లేక ఆ కాలేజి ఫండ్సు నుంచి గాని గవర్నమెంటుకు వ్రాసి పుస్తకాలు తెప్పించి ఆయా కాలేజి, స్కూల్స్ ద్వారా స్టూడెంట్సుకు సప్లయి చేస్తే ఈ అలజడి లేకుండా పోతుంది. అట్లా చేయాలని మనవి చేస్తున్నాను లైబ్రరి సైన్సెస్‌ను ప్రొవిన్షియలైజ్ చేయాలి. స్పోర్ట్సు కొరకు జిల్లాలకు డబ్బు యిస్తున్నాము. యిటిలైజేషన్ సర్టిఫికెట్, ఎక్నాలెడ్జిమెంటు కూడ రాకుండా

కొన్ని వేలు, లక్షల రూపాయలు యిచ్చినటువంటివి ఉన్నాయి కలెక్టర్సు వాటికి రెస్పాన్సిబుల్. వాటికి ఎక్నాలెడ్జిమెంట్సు రాకుండా ఉన్నాయి ఆ డబ్బును సక్రమంగా వినియోగపెట్టాలి. మ్యూజిక్ డాన్స్ కాలేజెస్. వాటికి యు జి.సి స్కేల్స్ యిస్తున్నారు ఇప్పుడు వాటిని హైస్కూల్సుకు అప్పజెప్పుతున్నారు. అవి గవర్నమెంటు ఆఫ్ యిండియా చేత రికగ్నైజు చేయబడినవి యు జి స్కేల్సు యిస్తున్నారు ఇది ఎందుకు జరుగుతున్నదో ఆలోచించాలి గవర్నమెంటు కోటి 24 లక్షల రూపాయలు ఎన్ సి సి కి యిస్తున్నది అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ లేదు టైమింగ్స్ మార్చవద్దు అని స్టేటుగవర్నమెంటు 1969 లో యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చినది. అయినా 1975 లో చెప్పకుండా టైమింగ్స్ మార్చారు మన టైమింగ్సు వేరు, వారి టైమింగ్స్ వేరు. అక్కడ ఉన్న డైరక్టరును ట్రెయినింగ్‌కు డైరక్టరుగా పెట్టి మన గవర్నమెంటునుంచి జాయింటు డైరక్టరును పెట్టి అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ మనకు లేకపోతే చాల నష్టం జరుగుతుంది ఆ ఆడిటు ఎ జి ఆడిటు క్రిందికి రాదు 27 వేల రూపాయలు రికరింగ్‌గా హాస్టల్‌కు యిస్తున్నాము. మొదట ఏదో కొనుక్కోవాలని సప్లయి చేశాము. కాని రికరింగ్ ఎక్స్‌పెండిచరు 27 వేల రూపాయలు హాస్టలుకు యిస్తున్నాము ఎట్లా ఖర్చు అవుతున్నది, ఏమి అవుతున్నది, మనకు ఆడిటు లేనటువంటి పరిస్థితి వస్తున్నది అందుచేత అది ఒకటి చేయాలి. ఎడ్వైజరి కమిటితో సంబంధం లేకుండా డిస్‌బాండ్‌మెంట్ చేశారు పెట్టాలనే ప్రపోజల్సు కూడా వారికి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. ఎడ్వైజరీ కమిటి పర్మిషను లేకుండా చేస్తున్నప్పుడు మన డిపార్టుమెంటు కంట్రోలు లేకపోతే ఒక డైరక్టరు వచ్చినంత మాత్రాంచేత చేయడానికిలేదు. ముందుగా వారిని మన ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోలులోకి తేవాలని చెబుతున్నామ. ఒక ఎస్టాబ్లిషుమెంటు ఆఫీసరు అక్కడ తొమ్మిది సంవత్సరాలుగా కదలకుండా ఉంటున్నాను ఆ విధంగా ఉంచకూడదు. వీటన్నింటిని పరిశీలించి ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— అధ్యక్షా, విద్యాశాఖ పద్దులపై రెండు రోజులుగా జరిగిన చర్చలలో 21 మంది గౌరవ సభ్యులు పాల్గొని అనేకమైన నిర్మాణాత్మకమైన సూచనలు చేసినందుకు-కొద్దిగా విమర్శలు కూడా ఉన్నప్పటికి- వారికి నాధన్యవాదాలు సభ్యులు విద్యయొక్క ఆవశ్యకత గురించి ప్రాముఖ్యత గురించి చెప్పారు. దేశంలో విజ్ఞానం, వికాసం ప్రతిభ పెరగాలంటేవిద్య అవసరం. వాటిని మనం సంపాదించుకో గలిగితే దేశపురోభివృద్ది సాధ్యమవుతుంది మన సాధన సంపత్తిని వినియోగించుకోవడానికి దేశ సంపదను పెంచుకోడానికి అవకాశం కలుగుతుంది ప్రభుత్వం కూడా విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ఎన్నో రకాల కృషి చేస్తున్న సంగతి తమకు తెలుసు విద్యా విధానం గురించి కూడా సభ్యులు చెప్పారు ఈ విషయమై అనేక కమిషన్లను ఇది వరకు వేయడం, వారు అనేకమైన సూచనలుచేయడం, చివరకు కోఠారి కమీషను వారి రికమెండేషన్లను ప్రభుత్వం ఆమోదించడం. 10 ప్లస్ 2 ప్లస్ 3 విధానమున మనం అనుసరించడం, ఆంధ్రప్రదేశ్‌లో 1969 నుంచే దేశంలో ప్రప్రధమంగా దీనిని అమలు చేయడం, 1-00 p m.

ఈ ఖ్యాతి ఆంధ్రప్రదేశ్‌కు దక్కడం సభ్యులకు తెలిసినది ఈ విధానం చాలా విజయవంతంగా సాగుతోంది చాలా సాఫీగా సాగుతోంది మంచి ఫలితాలు కూడా మనం చూసాము విద్యా పరిపాలనకు సంభంధించి మనం ఒక బిల్లును తయారు చేసుకోడం జరిగింది ఆ బిల్లుపై సెలక్టుకమిటీవారు ఇచ్చిన రిపోర్టు సభ వారిముందు ఉంచడం జరిగింది అవకాశం ఉంటే ఈ సమావేశంలోనే బిల్లును పాస్ చేయాలని అనుకుంటున్నాము.

శ్రీ సి వి కె. రావు :— అవకాశం ఉంటే—అంటున్నారు. అది కూడా అనుమానమా ?

శ్రీ యం వి. కృష్ణారావు :— సభ్యులకు ఓపిక ఉండాలి కదా. సెషన్ ఉంటే పెడతాము విద్యా విషయమై ప్రభుత్వం వహించే శ్రద్ధ గురించి వేరుగా చెప్పనవసరంలేదు ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పుడు మన రివెన్యూ రు 38 కోట్లు ఉండేది. అందులో 7 కోట్లు ఎడ్యుకేషనుకు ఖర్చు చేసేవారు వెంగళరావుగారు ముఖ్యమంత్రి పదవి స్వీకరించిన తరువాత రాష్ట్ర రివెన్యూ 480 కోట్లకు పెరిగితే విద్యా పద్దుకు 80 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇప్పుడు రు, 708 కోట్లు మొత్తం రివెన్యూలో 147 కోట్లు విద్యకు ఇవ్వడం జరిగింది. గత మూడు నాలుగు సంవత్సరాలలో 67 కోట్లు విద్య క్రింద పెరగడం జరిగింది. 21 సంవత్సరాలలో ఎడ్యుకేషను బడ్జెటు 21 రెట్లు పెరిగింది. ఐనప్పటికి గౌరవ సభ్యులు జయపాల్ రెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణ కాదు, అవిద్యపూర్ణ అన్నారు, పిల్లలకు కావలసిన సదుపాయాలు లేవని కావలసిన వసతులు లేవని వారు చెప్పడం జరిగింది. మన పాఠశాలలకు బ్రహ్మాండమైన భవనాలు కాకపోయినా, సెమి పర్మనెంటు భవనాలు కట్టాలన్నా దాదాపు 182 కోట్లు రూపాయలు అవుతుందని ఎక్విప్‌మెంటుకు, ఫర్నిచరుకు 12 కోట్లు కావాలని, మొత్తం 194 కోట్లు, అంటే దాదాపు 200 కోట్లు కావలసి ఉంటుందని అంచనా. మన 160 కోట్ల బడ్జెటులో 90 శాతం జీతాలకు ఎలవన్సులకు సరిపోతుంది 10 శాతం మాత్రమే విద్యాపైన ఖర్చు చేస్తున్నాం. మొత్తం బడ్జెటులో ఐదవ వంతు ఎడ్యుకేషను మీద ఖర్చు చేస్తున్నప్పటికి విద్యార్థులకు తగిన సదుపాయాలు కలుగచేయలేని పరిస్థితిలో విన్నాము వారికి ఎక్కువ సౌకర్యాలు కలుగచేయాలంటే, ఎక్కువమందిని విద్యావంతులుగా చేయాలంటే ఇంకా ఎక్కువ డబ్బు ఖర్చు చేయాలి. ప్రభుత్వం శక్తికి మించి విద్యాశాఖకు కేటాయింపులు చేస్తున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. శ్రీకృష్ణగారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషనుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇతర దేశాలలో అటువంటి ప్రాధాన్యత ఇస్తున్నారని అది ఫౌండేషన్ అని చెప్పారు అది నిజమే. మనం పెట్టగలిగితే మంచిదే ఉన్న ప్రాథమిక పాఠశాలలనే సరిగా నడుపలేని స్థితిలో మనం ఉన్నాము. ప్రీ-ప్రైమరీ ఎడ్యుకేషనుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనేది మన ఉద్దేశమైనప్పటికి దానిని పూర్తిగా అమలు చేయలేకపోతున్నాము. కొద్దిగా అక్కడక్కడ చేయడం జరుగుతోంది. ప్రభుత్వం పూర్తిగా దోహదం చేయలేకపోతున్నదనేది వాస్తవం. చేయవలసి ఉందని మనవిచేస్తున్నాను. చాలామంది సభ్యులు ప్రాథమిక విద్యపై

మాట్లాడారు గత సంవత్సరం యూనివర్శిటీ విద్యపైన కాలేజి విద్యపైన మాట్లాడారు రెండు యూనివర్శిటీలు వచ్చాయి కనుక ఈ సంవత్సరం ప్రాథమిక విద్యపై మాట్లాడారేమో అనుకుంటాను ప్రాథమికవిద్య ఏ పరిస్థితిలో ఉన్నదో వివరిస్తూ దీనికి కారణమేమిటని జయపాల రెడ్డిగారు ప్రశ్నించారు. ఐదవ ప్రణాళికలో 90 శాతం ఎన్రోల్ మెంటు చేయాలని టార్గెట్ పెట్టాము. మగపిల్లలను నూటికి నూరుపాళ్ళు ఆడపిల్లలను నూటికి 80 మందిని చేర్చాలని, సగటున 90 శాతం ఉండాలని టార్గెట్ గా పెట్టుకోవడం జరిగింది. దానికి కావలసిన డబ్బు రు. 50 కోట్లు కావాలని భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వారు రు. 16 కోట్లు మాత్రమే ఇస్తామని అన్నారు. చివరకు వచ్చింది 11 కోట్ల 26 లక్షలు మాత్రమే. టార్గెట్ చేరాలంటే 2500 మంది టీచర్లను అదనంగా వేయాలనుకుంటే 610 మందిని మాత్రమే అదనంగా అప్పాయింట్ చేయగలిగాము. ప్లాన్ ఎలకేషన్స్ తగ్గిపోవడం కారణంగా దానిని విస్తరింపచేయడానికి అవకాశంలేక 73.3 శాతంమాత్రమే ఎన్రోల్ మెంటు రావడం జరిగింది. ఈ సంవత్సరం ఒక శాతమైనా పెంచాలని, అంటే 74.3 శాతమైనా చేయాలని టార్గెటు పెట్టుకుని ప్రయత్నాలు చేస్తున్నాము. నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణా ఏరియాలో ఈ శాతం చాలా తక్కువగా ఉందని చెప్పారు. దీనికి కారణం ఏమిటని ప్రశ్నించడం జరిగింది. ఇందుకు చరిత్రాత్మకమైన కారణాలున్నాయి. 1956-57 లో ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పుడు ఆంధ్ర ప్రాంతంలో 70 శాతం ఉంటే తెలంగాణా ప్రాంతంలో 30 శాతం మాత్రమే ఉంది. 1975-76 వచ్చేసరికి ఆంధ్ర ఏరియాలో 82 శాతం, తెలంగాణా ఏరియాలో 54 శాతం వచ్చింది. తెలంగాణాలో 6-7 శాతం పెంచుకోడానికి అవకాశం కలిగింది. అయితే ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. దానికి కారణాలు ఏమిటి? దీనికి ఏమి ప్రధానమైన కార్యక్రమాలు తీసుకోవాలి అనే ఉద్దేశంతో మేము డి.ఎస్. యి ని చైర్మన్ గా పెట్టి ఒక ఎక్స్పర్ట్సు కమిటీని వేయడం జరిగింది. రెండు నెలలలోనే రిపోర్టు ఇస్తారు. దీంట్లో డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి బలవంతరెడ్డిగారు, ప్రొఫెసర్ పరమేశ్వరం, ప్రొఫెసర్ ఈశ్వరరెడ్డి ఇటువంటి పెద్దవాళ్ళను కూడా వేశాము. వాళ్ళు సైంటిఫిక్ గా దీనిని స్టడీ చేసి రిపోర్టు రెండు నెలలలో ఇస్తారు. అప్పుడు ఎట్లా ఏ విధంగా చదువు బాగా తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాలలో ఏ విధంగా చేయాలి అనేది కూడా మేము చూస్తాము. పోతే ఎన్రోల్ మెంటు డ్రైవు చేయాలి. ఎన్రోల్ మెంటు తక్కువ అవుతోంది. ఆర్థిక ఇబ్బందులవల్ల ఎక్కువమంది పిల్లలు రావడంలేదని మన అందరికీ తెలిసిన విషయమే. ఎట్లా దానిని చేయాలి అనే ఉద్దేశంతో కొన్ని కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా స్కూలుదగ్గర ఉంటే పిల్లలు ఎక్కువమంది వస్తారు. గత సంవత్సరం మేము 990 స్కూల్స్ ని ఎక్స్ టెండు చేస్తే ఎన్రోల్ మెంటు పెరిగింది. అందుచేత ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఎక్కడెక్కడ స్కూల్స్ అవసరమో అక్కడక్కడ సెంటర్స్ పెట్టాలని. అయితే దీంట్లో చిన్న వివాదము ఉంది. ఆల్ ఇండియా సర్వే ప్రకారం 7000 సెంటర్స్ కావాలని వారి రిపోర్టులో ఇచ్చారు. అంటే చిన్న చిన్న శివార్లు అన్నీ కూడా కలిపారు. కాని మా డి.ఓ.ఎస్. రిపోర్టు ప్రకారం 2,440 పాఠశాలలు ఉండవచ్చును అని 1-10 p. m.

వారు రిపోర్టు ఇచ్చారు 990 పెట్టడం జరిగింది మిగిలిన 1650 ఈ సంవత్సరం పెడుతున్నాము అట్లాగే ఇంకా 1040 దీంట్లో 550 ఎడ్జస్టుమెంటు చేస్తున్నాం పోతే 690 సెంటర్స్ ఉంటాయి అవి వచ్చే సంవత్సరం 1978-79 లోపల ఎక్కడైతే స్కూల్స్ సెంటర్స్ లేకుండా ఉంటాయో అక్కడ పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది పోతే వారు చెప్పినటువంటి సెంటర్సులో ఇంకా కూడా అవసర మున్నట్లయితే ఇంకా పెట్టడం జరుగుతుంది పోతే 1 40 రేషియోని నిలబెట్టాలి అని కోరడం జరిగింది మేము 1 40 రేషియోని నిలబెడుతునే ఉన్నాము కాని ఒత్తిడి వచ్చినప్పుడు కొంచెము ఎక్కువమంది విద్యార్థులు ఉంటే ఉండవచ్చునుగాని మొత్తముమీద ఆ రేషియో నిలబెడదామని ప్రయత్నం చేస్తున్నాము ఈ సంవత్సరము హరిజనులకు 400 ట్రయిబలు ఏరియాలో 100 జనరల్ 110 మొత్తం 610 టీచర్సుని కూడా శాంక్షన్ చేయడం కూడా జరిగింది ఆ సెంటర్సు ఇమీడియట్‌గా ఓపెన్ చేయడం జరుగుతుంది అయితే ఎన్‌రోల్‌మెంటు డ్రైవు కోసము మిడ్ డే మీల్స్ కూడా పెట్టాము 6 లక్షల 45 వేల దాకా మిడ్ డే మీల్సుకి మేము ఇస్తున్నాము ఇది కాకుండా ప్రత్యేకంగా గిరిజన పిల్లలకు 70 వేల మందికి ఈ సంవత్సరం మిడ్ డే మీల్సు ఏర్పాటు జరుగుతోంది అట్లాగే 7 వ తరగతినుండి 10 వ తరగతి వరకు వీకరు సెక్షన్సు పిల్లలకు స్పెషలుగా కోచింగు ఇస్తున్నాము స్కూలు అవర్సు తరువాత దానికి 21/2 అవుతుంది అయినప్పటికీ కూడా స్కూలు అవర్సు తరువాత టీచర్సుకి రెమ్యునరేషను ఇచ్చి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అదేవిధంగా ఇన్‌సెంటివ్స్ కూడా-గ్రాంట్సు 30 వేల మందికి ఇస్తున్నాము. ఎలెండెన్సు స్కాలరుషిప్సు 23 వేలమందికి ఇస్తున్నాము కేష్ ఏవార్డ్సు స్కాలరుషిప్సు ఒక లక్ష మూడువేల మందికి వాళ్ళని ఎంకరేజీ చేయడానికి పాఠశాలలకు వచ్చేట్లు చేయడానికి కూడా వారికి ఇన్‌సెంటివ్స్ ఇవ్వడం జరుగుతోంది. అలాగే కొంతమంది పిల్లలు రాలేకపోవచ్చును. అందుకని వారు డ్రాపు అవుటు అవుతున్నారు. అటువంటివారికి గత సంవత్సరం నైటు స్కూల్స్ కూడా పెట్టడం జరిగింది. 4,605 పిల్లలు దీంట్లో చదువుకుంటున్నారు. కాఫీహోటల్సు సెర్వర్సుగా పనిచేసేవారు ఇతర వృత్తులలో ఉండే పిల్లలకు చదువుకోడానికి వీలుగా ఉంటుందని నైటు స్కూల్సు పెట్టినాము అయితే దాదాపు మనకు 194 కోట్లు డబ్బు కావాలి పబ్లిక్ కూడా చాల సహాయం స్తున్నారు భవనాలకు గాని ఫర్నిచరుకి గాని చివరికి కొన్నిచోట్ల జీతాలు కట్టడానికి కూడా వాళ్లు ముందుకు వచ్చి స్కూల్సు ఓపెన్ చేసే పరిస్థితిలో ఉన్నారు ఈ విధంగా ప్రజలు సహకారం ఇస్తున్నారు కాబట్టె మనం కూడా 150, 160 కోట్లు ఖర్చు పెడుతున్నాము. వాళ్ళు కూడా సహాయం ఇస్తున్నారు కాబట్టి మనం ముందుకు వెళ్లుతున్నాము. అయితే ఈ సంవత్సరం ఒక కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకోవడం జరిగింది ఫైనాన్సు మినిష్టరుగారు, పంచాయతీరాజ్ మినిష్టరుగారు నేను మాట్లాడి జిల్లాపరిషత్తులకు సమితులకు ఇవ్వవలసిన ఎరియర్సు దాదాపు రు 3కోట్లు ఆయా మేనేజిమెంట్సులో ఉన్నటువంటి పాఠశాలలు భవనాలు కట్టుకోడానికి మనం ఇస్తే బాగుంటుందని నిర్ణయం తీసుకున్నాము. దీంట్లో ఈ సంవత్సరం

కోటి రూపాయలు బాలికల పాఠశాలలకు గాని ఇతర పాఠశాలలకు గాని ఆయా మేనేజిమెంట్లు కట్టుకునే దానికి నిర్ణయం తీసుకోవడం కూడా జరిగి ది అట్లాగే మన జైపాల రెడ్డిగారు చెప్పారు—

Sri S Jaipal Reddy ,—I do not want to interrupt I want some clarification We pleaded that more priority should be given to primary education than to higher education We do not mean to say that our budget can be enhanced

Secondly, we pleaded for a crash programme for primary education and for literacy. This can be one by introducing what is called double shirt system With the same infrastructure, we can go in for bigger enrolment Last year the Minister said that we had 100 night primary schools In fact we can multiply the number of night primary schools so many times as to enhance our enrolment percentage to get the strength I pointed out that the enrolment per centage that was to be reached by the endend of the 4th plan is about the same that we are likely to reach at the of the 5th plan This is not end progress This is stagnation What has the Minister to say in regard to this ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు — వారు చెప్పిన క్రాష్ ప్రోగ్రాము క్రింద ఇవి అన్నీ కూడ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ బాగా బలపరచడానికే ఎక్కువ మందికి చదువుకునే అవకాశం కలిగించటానికి తీసుకున్న చర్యలే తమకు చెప్పాను. పోతే జైపాల రెడ్డిగారు వర్కు ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాము గురించి చెప్పారు. ఇది వరకు కొన్ని పాఠశాలలలో మేము పెట్టాము. దానికి ఒక కమిటీని వేశాము. ఎడ్యుకేషన్ సెక్రటరీ శాస్త్రిగారు ఛైర్మన్‌గా ఉన్నారు సి. ఆర్. దాస్, ఎన్. సి. అర్ టి నుంచి చౌదరి, సంట్రల్ వడ్యుకేషన్‌కి సంబంధించిన మెహతా, డి ఎస్ సి గారు, ఎన్ యి ఆర్.టి డైరెక్టరుతో ఒక కమిటి వేశాము ఆ కమిటి రిపోర్టుకూడా ఇచ్చారు. ఈ సంవత్సరం నుండి ఈ వర్కు ఎక్స్‌పీరియన్స్‌డ్ కోర్సు పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇది మొత్తము వెయ్యి సెకండరీ స్కూల్‌తో యు పి. స్కూల్స్‌లో అన్నిటిలో కూడా ఇది ఫేజడ్ ప్రోగ్రాముగా పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది అందుచేత కుర్రవాడికి, మన దేశానికి మన అవసరాలకు ఉపయోగ పడేటట్లుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే ఈ వర్కు ఎక్స్‌పీరియన్స్‌డ్ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. అట్లాగే ఇంటర్‌మీడియట్‌లో కూడా డైవర్సిఫైడు కోర్సు పెట్టడం జరిగింది. ఇది ఎక్సపెరిమెంటల్‌గా తీసుకున్నాము. బాగానే జరుగుతున్నట్లు కనబడుతోంది. ప్రైదెనా తరువాత ఇతర కాలేజన్‌కి కూడ ఎక్సెటెండు చేయడానికి ప్రయత్నం జరుగుతుంది ఎకడమిక్ ప్రోగ్రాము స్టాండర్డ్స్ పెంచాలని చాలమంది సభ్యుల సూచించారు. దీంట్లో ఓరియంటేషన్ స్కీము ఒకటి తీసుకోవడం జరిగింది. ఎన్. యి. ఆర్ టి వారు గత సంవత్సరం డిస్ట్రిక్టు లెవెల్‌లో అన్ని జిల్లాలలో కూడ కార్యక్రమాలు జరిపారు. ఈ సంవత్సరం బ్లాకు లెవెల్

లో స్కూలు లెవెల్ లో కూడా ఈ ఓరియంటేషన్ కోర్సు పెట్టడం ఉపాధ్యాయులకు కూడా చదువు చెప్పేదాని మీద ఆసక్తి కలిగించడానికి కొంచెము పిల్లల యొక్క స్టాండర్డు పెంచేదానికి కృషి చేయడానికి వీలుగా తయారు చేయాలి అని ప్రయత్నం జరుగుతోంది. అట్లాగే స్టాండర్డ్సు పెంచడం స్పెషల్ కోచింగు వీకర్ సెక్షన్ పిల్లలకు ఇవ్వడం అట్లాగే హెడ్ మాస్టర్స్‌కి టీచర్స్‌కి ఎచివ్‌మెంటు కొరకు టార్గెట్స్ ఫిక్స్ చేయడం కూడా పెట్టాము. అట్లాగే సెవన్త్ క్లాస్ ఎగ్జామినేషన్స్ గురించి ఓవాసిగారు మాట్లాడారు. 7 వ క్లాసు పరీక్షలు కూడా క్రమబద్ధముగా చేయడానికి ఒక కమిటీ కూడా డి.ఎస్.సి అధ్యక్షతన వేయడం జరిగింది వారి రిపోర్టు కూడా వచ్చింది దానిని చూసి 7 వ క్లాసు పరీక్షలుగాని జాంట్లో చేయవలసిన కొన్ని కార్యక్రమాలు మార్పులు కూడా చేయడం జరుగుతుంది కాని గత సంవత్సరం వర్కింగు డేస్ వర్కింగు అవర్స్ కూడా పెంచాము పెంచడం వల్ల కూడా మనకు స్టాండర్డ్స్ పెరిగాయి కాని తరువాత కొంతమంది గౌరవసభ్యులు టీచర్స్ ఎసోసియేషన్ వారు దీనిని తగ్గించమని కోరడం దీనిని ఈ సంవత్సరం నుంచి అమలు జరపకుండా చేయడం జరిగింది తరువాత రెసిడెన్సియల్ స్కూల్స్ గురించి చాల మంది సభ్యులు చెప్పారు చాల బాగా పనిచేస్తున్నాయి అని అన్నారు ప్రతి జిల్లాకు ఒకటి పెట్టాలని అట్లాగే బాలికలకు షెడ్యూల్డ్ క్లాసు వాళ్ళకు షెడ్యూల్డ్ ట్రయిబ్స్ వాళ్లకు పెట్టాలని చెప్పారు షెడ్యూల్ ట్రయిబ్స్‌కి కిన్నెరసానిలో పెట్టడం జరిగింది

శ్రీ సి.వి.కె. రావు - రెసిడెన్షియల్ స్కూల్స్‌కి దేవుడు ఏమైనా వరమిచ్చాడా

శ్రీ ఎం.వి. కృష్ణారావు — దేవుడు కాదు ప్రజలే వరము ఇచ్చారు ప్రతి స్కూలు కూడా రెసిడెన్షియల్ స్కూల్‌గా తయారు అయితే గాని దేశం అంతటా ఇది ఉపయోగ పడుతుందని మా ఉద్దేశం. అయితే ఇది ప్రారంభించాము ఆ స్టేజికి మనం రావాలి వస్తేనే అప్పుడు పౌరులలో క్రమశిక్షణ వస్తుంది గౌరవ సభ్యులు కూడా క్రమశిక్షణ కావాలని చెప్పారు అవి అన్నీ కావాలి అంటే అటువంటి స్కూల్స్ డెవలప్ కావాలి. అందుచేత బాలికలకు షెడ్యూల్డ్ కాస్టువారికి పెట్టాలని ఆలోచనలో ఉంది. పోతే ఉర్దును గురించి మాట్లాడారుదీనికి ఇదివరకే చర్యలు తీసుకోవడం జరిగినది తెలుగు భాషతో పాటు ఉర్దు భాషకూడా వాడవచ్చును అని ఎక్కడైతే 10 శాతం ఉర్దు మాట్లాడే వారు ఉన్నారో అక్కడ పెట్టమని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. కాని ఉర్దు సెకండ్ లాంగ్వేజిగా పెట్టమని శ్రీమతి ఫాతిమ్ ఉన్నీసాబేగమ్ కోరారు కాని అది సెకండు లాంగ్వేజిగా పెట్టే పరిస్థితి లేదు కాని వారికి కావలసిన సదుపాయాలు చేయడం
1-20 p.m. జరిగింది

గరల్స్ ఎడ్యుకేషన్ గురించి శ్రీమతి ఈశ్వరీబాయిగారు మాట్లాడారు. ఇంటర్ మీడియట్ వరకు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఫీ కన్సెషన్ యివ్వడము జరుగుతున్నది. నల్గొండలో గరల్స్ కాలేజీ శాంక్షన్ అయినది గరల్స్ ఎడ్యుకేషన్‌ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యముతోనే ప్రయత్నము జరుగుతోంది. ఆడిట్ చేయడంపైన సలహా యిచ్చారు, దీనికి ఎక్కువ స్టాఫ్ కావలసివుంటుంది

ట్విన్ సిటీస్ మినహా 1975-76 వరకు ఆడిట్ పూర్తి చేయడం జరిగింది జగన్మోహనరెడ్డిగారి కమిటీకి రిఫర్ చేశాము. ఏ విధంగా మార్పు చేయాలనే దానిపైన సలహాలు వచ్చినతరువాత చేస్తాము అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించినంత వరకు చాల మార్పులు తీసుకువచ్చాము. గౌరవ సభ్యులకు తెలుసు. డైరెక్టరేట్‌ని బైఫర్‌కేట్ చేశాము. డి.ఇ.ఓ.లకు గెజిటెడ్ పి. ఏ లను యిస్తున్నాము. ఇఫెక్టివ్ సూపర్‌విజన్‌కి అవకాశము కల్పించడానికి ఇట్లా యివ్వడము జరిగింది. డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్సుని పెంచుతున్నాము అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీవారు ఇచ్చిన రిపోర్టు ఆధారముగా చర్యలు తీసుకోనడము జరుగుతుంది. కేటగరైజేషన్ ఆఫ్ స్కూల్స్ 435 స్కూల్స్‌లో జీరో పెర్సంటేజి వచ్చిందని శ్రీ నారాయణరెడ్డిగారు చెప్పారు లో పెర్సంటేజి వచ్చిన స్కూల్స్‌కి స్పెషల్ విజిట్స్ పెట్టి వారికి గైడెన్స్ యివ్వడానికి ప్రయత్నము చేస్తాము. ఎ బి సి. అని కేటగరీస్ పెట్టి వారికి గైడెన్స్ యివ్వడానికి ప్రయత్నం చేస్తాము ప్రైవేటు మానేజిమెంటు గురించి రెండు రకాలు చెప్పారు మనకు వున్న సంస్థలన్నింటిని ప్రైవేటు వారికి యిస్తే బాగుంటుందన్నారు కొందరు గవర్నమెంటు తీసుకుంటే బాగుంటుందని శ్రీ ఓంకారుగారు అన్నారు ఎడ్యుకేషన్ బిల్లు రాబోతున్నది. అప్పుడు రెండు సవరణలు చేయడానికి నిర్ణయము చేశాము. ప్రైవేటు స్కూల్స్, 2 పంచాయతీ రాజ్ స్కూల్స్ గవర్నమెంటు, సోషల్ వెల్‌ఫేర్ స్కూల్స్, అన్నీ పంచాయతీ రాజ్‌కి పోతాయి స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు పెట్టాలని ఓంకార్‌గారు అన్నారు అది సాధ్యము కాదు స్కూల్ బోర్డు వలె స్టాండింగు కమిటీలు పని చేస్తున్నాయి, అందరికి ఈ స్టాండింగు కమిటీలో రిప్రెజెంటేషను ఇవ్వడానికి నిర్ణయము చేయడం జరిగింది ఎడ్యుకేషను బిల్లు యిక్కడ వచ్చినపుడు గౌరవ సభ్యులు సూచనలు చేయవచ్చు. ఇంటర్మీడియట్ బోర్డును తీసివేయాలన్నారు గవర్నమెంటులో కలపాలని కొందరు అన్నారు ఈ బోర్డును 1971 లో ఏర్పాటు చేశాము 10+2+3 పేటరన్ వచ్చిన సందర్భముగా దీనిని ఏర్పాటు చేయడము జరిగింది యూనివర్శిటీలు జూనియర్ కాలేజీలను తీసుకొనే పరిస్థితి లేదు గవర్నమెంటు మేనేజ్ చేయాలంటే సాధ్యమయ్యే విషయము కాదు అందువల్ల ఇండిపెండెంట్ బాడీ వుండడము మంచిదని దీనిని ఏర్పాటు చేయడం జరిగింది ఈ బోర్డు బాగానే పని చేస్తున్నది కావలసిన కోర్సెస్ ఆఫ్ స్టడీ కాని, టెక్స్ట్‌బుక్స్ తయారు చేయడంగాని, అకడెమిక్ గైడెన్స్ అంతా ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరము అకడెమిక్ ఇనస్పెక్షన్, సబ్జెక్టు స్పెషలైజేషన్ అన్నీ పెట్టాలని చెప్పారు. ఈ సంవత్సరం డిగ్రీ కాలేజీలలో స్పెషలైజ్డ్ సబ్జెక్ట్సు వున్న వారికి అకడెమిక్ గైడెన్స్ యివ్వడానికి ఏర్పాటు చేస్తున్నారు. వొకేషనల్ డైవర్సిఫైడ్ కోర్సులు పెట్టి ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నాము. మాల్ ప్రాక్టిసెస్ సందర్భములో స్కేల్ ఆఫ్ పనిష్‌మెంటు తగ్గించాలని చెప్పారు. బోర్డులో దాన్ని గురించి రీకన్సిడర్ చేస్తామని చెబుతున్నాను డిగ్రీ కళాశాలలో వున్న జె. యల్స్‌కి యు.జి.సి స్కేల్స్ యివ్వాలన్నారు. వీరు యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ స్కేల్స్ క్రిందకు రారు. పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్ చదువుకొనడానికి మన రాష్ట్రములోనే అవకాశాలు కలుగచేస్తే బాగుంటుందని వెంకటరత్నంగారు

అన్నారు నాగార్జునసాగర్, కాకతీయ యూనివర్శిటీలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు అవకాశాలు యివ్వాలని పెట్టాము 14 ఎఫిలియేటెడ్ కాలేజెస్‌లో పి.జి. కోర్సులు వున్నాయి కొత్తగూడెం మొదలైన కాలేజీలలోను. ఉస్మానియా యూనివర్శిటీలోను, నూజివీడు, శ్రీకాకుళం ఆంధ్ర యూనివర్శిటీ క్రింద, కాకినాడలోను పెట్టాలనే ప్రపోజల్ వుంది కడప, కర్నూలు వేంకటేశ్వర యూనివర్శిటీ క్రింద ఇవ్వాలని యు జి సి వారికి పంపించాము. వారి అప్రూవల్ రాగానే అక్కడ స్టార్టు చేస్తాము. ప్రతి జిల్లా కేంద్రములోను పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు పెట్టాలని ఫేజ్డ్ ప్రోగ్రామ్‌గా తీసుకోనడం జరుగుతోంది. విజయశిఖామణిగారు చేసిన సూచనలు దృష్టిలో పెట్టుకుంటాము. వరంగల్‌లోని కాకతీయ కాలేజీని ప్రభుత్వము తీసుకోవాలని ఓంకారుగారు అన్నారు. డిగ్రీ కాలేజీలు వున్నాయి సైన్సు కోర్సు ఒక్కటే వుంది. ప్రక్కన వున్న కాలేజీ వారు అడిగారు. ఎటువంటి యిబ్బంది లేకుండా కాలేజీ విద్య వచ్చే విధముగా ప్రయత్నం చేస్తాము. లిటరసీ గురించి చాలమంది మాట్లాడారు, చాలా తక్కువలో వున్నామన్నారు స్టేట్ ఏవరేజి 25 శాతము వుంది నేషనల్ ఏవరేజి 30 శాతము వుంది. నేషనల్ ఏవరేజ్‌కి తీసుకురావడానికి మాస్ మూవ్‌మెంట్ క్రింద కృషి చేయాలి వయోజన విద్యా వ్యాప్తికి ప్రయత్నము చేస్తున్నాము ప్రతి జిల్లాలో అడల్ట్ ఎడ్యుకేషన్ సెంటర్సు పెట్టారు, మిషనరీలు, యూనివర్శిటీవారు పని చేస్తున్నారు వీటన్నింటిని కోఆర్డినేట్ చేయడానికి ఒక నాన్ అఫిషియల్ ఆర్గనైజేషన్‌ని ఏర్పాటు చేయాలనే ప్రయత్నము జరుగుతున్నది. నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ కడప, ఖమ్మం జిల్లాల్లో పెట్టడం జరిగింది. డైరెక్టరు కేడరులో ఒక స్పెషల్ ఆఫీసరుని వేయడంజరిగింది. అడల్టు ఎడ్యుకేషన్‌కి చాల ప్రోత్సాహం యిస్తున్నాము. 3 సంవత్సరాలలో నేషనల్ ఏవరేజిని అందుకోవాలని మాస్ మూవ్‌మెంట్‌గా ప్రయత్నము జరుగుతోంది తెలుగు అకాడెమీ గురించి శ్రీ జయపాల్‌రెడ్డిగారు చెప్పారు. రెండు రిపోర్టులు వచ్చాయి రెండు విషయాలలో తేడా వచ్చింది బోర్డు కూర్చొని సర్దుబాటు చేయడము జరిగింది దానిని దీనికి వున్న తేడా ఏమీ లేదు ఏ విధంగా చేయాలనే విషయములో యన్. యస్. యస్.ని ప్రోత్సాహించాలని, ఎక్కువ కేటాయింపు చేయాలని శ్రీ ప్రభాకరరావుగారు చెప్పారు. పరిశీలన చేస్తాము, యన్. సి. సి. గురించి చెప్పారు అది మన స్టేటు కంట్రోల్‌లో వుండాలన్నారు. అది గవర్నమెంటు ఆఫ్ ఇండియా కంట్రోల్‌లో వుంది. ఆఫీసర్సుని వారే నియమిస్తారు. అది నేషనల్ పాలసీ. అన్ని రాష్ట్రాలలో

వున్న పద్ధతే యిక్కడ కూడా వుంది దీన్ని గురించి గవర్నమెంటు ఆఫ్ ఇండియాని అడుగుదాము

శ్రీ వి శ్రీకృష్ణ - ఒక స్టేటులో స్టేటుకంట్రోల్ క్రింద వుంటే మన రాష్ట్రములో కూడా తీసుకుంటారా ?

శ్రీ యమ్ వి కృష్ణారావు - మన స్టేటు కంట్రోల్ క్రిందకు యివ్వాలని అడుగుతున్నాము "గత సంవత్సరం పాఠశాలలు ఓపెన్ చేశాము జిల్లా పరిషత్తు పెర్మిషన్ యివ్వలేదని" కె. వి కిషన్‌రావుగారు అన్నారు అటువంటి వాటికి పెర్మిషన్ యిస్తాము అన్‌ఎకనామిక్ పాఠశాలలను అడ్జస్టుమెంట్ చేయాలని నిర్ణయము తీసుకున్నాము ప్రైవేటు పాఠశాలలన్నింటికి గ్రాంటు ఇన్ ఎయిడ్ లేదు. 3 సంవత్సరాలలో ఎయిడెడ్ కాలేజెస్, ఎయిడెడ్ స్కూల్సుని అడ్మిట్ చేయాలనే నిర్ణయము తీసుకున్నాము. గౌరవ సభ్యులు తను కట్ మోషన్ను విత్ డ్రా చేసుకుని ఈ డిమాండును ఏకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతున్నాను.

Sri S. Jaipal Reddy —Our Minister was good to refer to my comment on Telugu Akademi He agreed that there was a Committee headed by Dr Krishna Rao who will look into the affairs of the Telugu Akademi That committee criticised the manner and method in which appointments and promotions were made I would like the Minister to answer as to what real steps Government is taking to meet the criticism made in that Committee Report

Secondly,, Sir, I am pleased for dispensing with the amendment which were made to the Universities Act during the Emergency by which we dishensed with the democratic process to the academic bodies of the Universities Will the Government bring forward the amendment in this session ?

Sri A Sreeramulu — The hon. Minister has left out the basic question . eradication of illiteracy What is the crash programmee Mr Srikrishna suggested introduction of new curriculum in local crafts and trades He will have to tell us, how the Government proposes to fulfil these two things

శ్రీ వి శ్రీకృష్ణ — నేను రెండు విషయాలు అడగదలుచుకున్నాను 1-30 p.m.
ఉస్మానియా యూనివర్శిటి వైస్ చాన్సలర్ కమిషనరుగా వెళ్ళిన తరువాత ఆధరైజేషన్ తీసుకుని ఎప్పాయింట్‌మెంట్స్ చేయడం మంచిది కాదు ఇప్పటికైనా ఆపు చేసి కొత్త వైస్ ఛాన్సలరును ఎప్పాయింట్ చేసి ఆయన ద్వారా చేయించడం అవసరం దానిపై గవర్నమెంటు చర్య తీసుకుంటుందా ?

రెండవ విషయం ప్రైవేటు కాలేజీలలో ప్రిన్సిపాల్సను ఎప్పాయింట్ చేయాలంటే పది సంవత్సరాల సర్వీసు, అయిదు సంవత్సరాలు హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుగా పని చేయాలి. అయినా వారికి రిటైరుమెంట్ సమయంలో రావలసిన బెనిఫిట్స ఇవ్వరు. అది కూడా పరిశీలిస్తారా ?

శ్రీ సి వి కె రావు:— కోటి విద్యలు కూటి కొరకే అన్నారు. కనీసం ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ పెడితే వృత్తి విద్య ద్వారా అయినా జీవించటానికి అవకాశం వుంటుంది. అలా ప్రతి జిల్లాకు కనీసం ఒకటైనా పాలిటెక్నిక్స్ ఏర్పాటు చేస్తారా? రెండవది, స్పోర్ట్స్‌కు సంబంధించి రాజా నరసింహారావు టెన్నిస్ అథారిటీగా గవర్నమెంటు డబ్బు సంవత్సరానికి పదివేలు కాజేస్తున్నారు. పదివేలు తీసుకుని అమెరికా వెళ్ళటానికి, టెన్నిసులో ప్రావీణ్యత వుంటే ఇవ్వడం మంచిదే. ఈయన టెన్నిసు ఆటలో ప్రావీణ్యుడా, కాకపోతే ఇవ్వడం ఆపుతారా?

శ్రీమతి జె ఈశ్వరీబాయి — రెసిడెన్షియల్ స్కూల్స్ బాయిస్‌కు వున్నాయి ఎస్ సి లకు ఇస్తామని చెప్పారు. గరల్స్‌కు కూడా పెడతారా? సెంట్రల్ స్కాలర్‌షిప్స్ మెరిట్ పైన 500 రూపాయల లోపు ఆదాయం వున్నవారి పిల్లలకు ఇస్తున్నారు. ఆ లిమిట్‌ను వేయి రూపాయలకు పెంచుతారా? గరల్స్ స్కూల్స్‌లో మేల్ టీచర్స్‌ను ఎప్పాయింట్ చేస్తున్నారు. అలా ఎప్పాయింట్ చేసిన స్కూల్స్ ఎల్లారెడ్డిలో వున్నాయి. ఇంకా చాలా చోట్ల వున్నాయి. గరల్స్ స్కూల్స్‌లో లేడీ టీచర్సును ఎప్పాయింట్ చేస్తారా? స్కూలు భవనాలు లేనిచోట కొత్త భవనాలు కడతారా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — సి వి కె రావుగారు రాజా నరసింహారావుగారి మీద ఒక ఎలిగేషన్ చేశారు. వారు ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ అసోసియేషనుకు ప్రసిడెంటు. టెన్నిస్ టోర్నమెంట్సుకు మేనేజరుగా వెడుతున్నారు తప్ప తన స్వంత కెపాసిటీతో డబ్బు డ్రా చేయలేదు- He is the President of the Andhra Pradesh Lawn Tennis Association He is the Treasurer of the Andhra Pradesh Sports Council also. It is a baseless allegation and a wild allegation

Sri C V K. Rao .—On a point of order, Sir This wonderful gentleman, my colleague is defending him. Has the Sports Concil sanctioned Rs 10,000? He is the conspirator and is pressurising the Government that Rs 10,000 be given to him so that he may see his son in England. There is enough proof on that It is the Minister who has to reply What business has the Member to reply to me

Sri Ch Devananda Rao·—I will deal with it, in my reply.

శ్రీ యం. ఓంకార్ — వరంగల్లులో కాకతీయ సైన్సు డిగ్రీ కాలేజీల మూసివేయడం దారుణమైన విషయం. మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా ఇదినడుస్తున్నది. కాలేజికి పది ఎకరాలు భూమి, పది లక్షల రూపాయలు వున్నాయి. గవర్నమెంటు మెడికల్ కాలేజి టేకోవర్ చేసిన తరువాత కాలేజిని ఇతర సైన్సు కాలేజీలు వున్నాయనే వాదంతో దీనిని మూసివేయడం ధారుణమైన విషయం. మిగిలిన చోట్ల సైన్సు కోర్సుకు తగిన సదుపాయాలు లేవు. ఈ కాలేజిలో తగినంత స్ట్రెన్త్ వుంది. కనుక దానిని ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు క్రింద తీసుకుని నడిపించండి.

శ్రీ విజయ శిఖామణి:— నేను చాలా పాయింట్స్ రెయిజ్ చేశాను, ఒక్క దానికి సమాధానం చెప్పలేదు ఇంటర్మీడియట్ కు మార్కులు కలిపినట్లుగా ఎస్ ఎస్. ఎల్ సి కూడా వేస్తారా అని అడిగాను. డైరెక్టరు ఆఫ్ వుమెన్ వెల్ ఫేరును సెపరేట్ చేస్తారా అని అడిగాను మహిళలకు ప్రత్యేకంగా యూనివర్శిటి పెడతారా అని అడిగాను రాయలసీమలో పి జి సి ని 76-77లో అప్ గ్రేడ్ చేయలేదు 77-78లో నైనా అప్ గ్రేడ్ చేస్తారా అని అడిగాను కుప్పంలో వున్న జూనియర్ కాలేజిని డిగ్రి కాలేజి చేస్తారా అని అడిగాను. వీటికి సమాధానం రాలేదు మంత్రిగారు సమాధానం చెబుతారా?

Sri Syed Hassan.—For the intermediate examination, 5 marks have been agreed to by the Government as grace marks. Is the same facility being made a vailable for those who appeared compartmentally ?

శ్రీ యం. వి. కృష్ణారావు :— పోతే జయపాల్ రెడ్డిగారు తెలుగు ఎకాడమీ గురించి అన్నారు, సూచనల గురించేగాని వేరే గాదు, రిపోర్ట్సు రెండు దాదాపు ఐడెంటికల్ గా వున్నవి. శ్రీకృష్ణగారు ఉస్మానియా యూనివర్శిటి వి. సి. టర్మ్ గురించి చెప్పారు, ఎపాయింటుమెంట్సు చేస్తున్నారన్నారు, తెలుసుకుంటాను, ప్రైవేటు కాలేజీల గురించి చెప్పారు, అది పరిశీలన చేస్తాము, సి. వి కె రావు గారు కోటి విద్యలు కూటి కొరకే అన్నారు, అందరికి ఉపాధి కల్పించాలనే వుద్దేశముతో జరిగింది, ఈశ్వరీబాయిగారు గరల్స్ కొరకు రెసిడెన్సియల్ స్కూల్స్ పెట్టాలన్నారు, పరిశీలన చేస్తాము, గరల్స్ స్కూల్స్‌లో మగవారు వస్తున్నారన్నారు, ఆడవారు లేకపోతే మగవారిని వేస్తున్నాము, ఆడవారిని వేసినా వెళ్ళడంలేదు, ఆడవారు వెళ్ళడానికి గౌరవ సభ్యులు సహకరిస్తే బాగుంటుంది, వారికి తెలుసు యిబ్బంది ఏమిటో. వేసిన చోటకు వెళ్ళి ఆడవారు జాయిన్ అవుతే బాగుంటుంది, పాఠశాలల భవనాల గురించి చెప్పారు, యీ సంవత్సరము కోటి రూపాయలు పాఠశాల భవనాల కొరకు జిల్లా పరిషత్తులకు సమితులకు యివ్వడం జరిగింది, ఓంకారుగారు కాకతీయ కాలేజి గురించి చెప్పారు, స్ట్రెంథ్ చాలా తక్కువ. కాలేజి రన్ చేసే స్ట్రెంథ్ లేదు. ప్రక్కనవున్న కాలేజీలలో చదువుకో డానికి అవకాశం ఉంది. 1.40. p. m.

శ్రీ యం. ఓంకార్ :—స్ట్రెంథ్ వుంటే ఓపెన్ చేస్తారా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :— ఈ సంవత్సరం కంటే గత సంవత్సరము స్ట్రెంథ్ వుంది. విజయశిఖామణిగారు వుమెను ఎడ్యుకేషనుకు డైరెక్టరు వుండాలన్నారు, మా డిపార్టుమెంటులో చాలామంది ఆడవారు వున్నారు, ఎడిషనల్ స్కూల్ ఎడ్యుకేషను డైరెక్టరు, లేడి వున్నారు, వుమెన్ ఎడ్యుకేషను చైర్మన్ ఈశ్వరీబాయిగారు, వీరంతా వుమెను ఎడ్యుకేషను గురించి శ్రద్ధ తీసుకుంటున్నారు. వుమెను యూనివర్శిటీ పెట్టాలన్నారు, సాధ్యంకాదు, చదువుకో డానికి పూర్తి అవకాశాలు వున్నవి, అందుచేత ఆ సమస్య లేదు, పోతే అనంత పురము పి. జి సెంటరును యూనివర్శిటీ క్రింద చేయాలన్నారు. వచ్చే సంవత్స

మార్గాం. కుప్పంలో కాలేజీ పెట్టమన్నారు, ఏ కాలేజీ ? ప్రైవేటు కాలేజీయా, ఎలా వుంది ఏమిటి అనేది అన్ని తెలుసుకున్న తరువాత పరిశీలన చేస్తాం. హాసన్‌గారు 5 మార్కులు కంపార్టుమెంటల్ వారికి యివ్వమన్నారు, అది ప్రస్తుతం ఆలోచనలో లేదు

శ్రీ సి. వి. కె. రావు :—పాలిటెక్నిక్.........

శ్రీ కె. వెంగళరావు :—కాకినాడలో మగవారికి ఒకటి వుంది, ఆడవారికి ఒకటి వుంది.

శ్రీ సి. వి. కె. రావు :—మీ తెలంగాణాలో పెట్టుకోండి.

(ఓటింగు)

Mr. Deputy Speaker :—Now. I will put the cut motions to vote The question is .-

To reduce the allotment of Rs. 158,92,16,500 for Educaiton by Rs 100/—

For the failure of Government to eliminate illiteracy even 30 years after independence, the refusal to grant moderation in examination at various levels, and failure to supply textbooks in time and also for not giving the benefits to non-teaching staff with reasonable retrospective effect.

The reduce the allotment of Rs. 158,92,16,500 for Education by Rs. 100/—

భద్రాచలం రేంజి, డిప్యూటీ ఇన్‌స్పెక్టరు సుబ్రమణ్యం, మరియు భద్రాచలం శ్రీరామదాసు దర్శన అప్పరు ప్రైమరీ స్కూలు హెడ్ మాస్టరు, బలరామస్వామి వారిపై రాబడిన అధికార దుర్వినియోగాలను ఇంతవరకు విచారించలేని ప్రభుత్వ పాలసీకి నిరసనగా—

To reduce the allotment of Rs. 158,92,16,500, for Education by Rs. 100/—

సకాలంలో పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు సప్లయి చేయనందులకు, ప్రతి బ్లాకు కేంద్రంలోను బుక్ బ్యాంకును ప్రారంభించనందులకు—

The cut motions were negatived

Mr Deputy Speaker:—The question is :

That the Government be granted a sum not exceeding Rs. 158,92,16,500 under Demand No. XX-Education

The motion was adopted, and demand granted.

Mr. Deputy Speaker:—The House now stands adjourned till 8-30 a.m. tomorrow,

(The House then adjourned till half past eight of the clock on Thursday, the 21st July, 1977)